శనివారం
గత వారం రోజుల్లో ప్రపంచ విశేషాల్లో

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

31-12-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 331, పేజీలు : 10+4 వెల : 8.00


జార్ఖండ్ సిఎం సోరెన్‌కు ఏడోసారి ఇడి సమన్లు

సినీనటి జయప్రద అరెస్టుకు ప్రత్యేక టీమ్

5లో

# ముదిరిన సీట్ల రగడ

● వైఎస్సార్సీలో అభ్యర్థుల మార్పుపై కొనసాగుతున్న కసరత్తు ● మంత్రి విశ్వరూప్ మినహా మిగిలిన మంత్రులకు మళ్లీ ఛాన్స్ ● రోజా, తానేటి వనిత హ్యాపీ ● తన మేనకోడలికి సీటు ఇవ్వాలని పట్టుబడుతున్న ఆంతరంగిక అధికారి ● మార్పు చేసిన నియోజకవర్గాలపై పార్టీ యంత్రాంగమంతా ఫోకస్ పెట్టాలన్న సిఎం జగన్ ● తాను సూచించిన అభ్యర్థులకే సీట్లు ఇవ్వాలన్న మాజీమంత్రి బాలినేని



**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో అసెంబ్లీ ఎన్నికల సమరానికి రెడీ అవుతున్న అధికార కాంగ్రెస్ పార్టీ పలు ప్రయోగాలు చేస్తోంది. తొలివిడత జాబితాలో 11 మంది అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. నిన్న రెండవ విడుత జాబితాను సిద్ధం చేసింది. ఈ క్రమంలో అయిదుగురు సిట్టింగ్‌లకు నో చెప్పింది. మంత్రి వేణుకు స్థానచలనం కల్పించింది. అ ందుకు ఆయన నుంచి పెద్ద వ్యతిరేకత రాలేదు, అయితే జగ్గంపేట ఎంఎల్‌ఏ జ్యోతుల చంటిబాబు తనకు సీటు లేదన్న వార్త రావడంతో పవన్ కల్యాణ్‌ను కలిసి తనకు కాకినాడ ఎంపీ సీటు ఇస్తే జనసేనలోకి వస్తానని తెలిపినట్లు సమాచారం. మరి కొంత మంది సీటు దక్కని వైకాంగ్రెస్ ఎంఎల్‌ఏలు టిడిపితో మంతనాల్లో పడ్డారు. పరిణామాల నడుమ కుడా సిఎం జగన్ వై నాట్ 175 టార్గెట్‌గా పక్కా వ్యూహంతో ముందుకు వెళ్తున్నారు. ముందుగా వైఎస్సార్సీ ఇన్‌చార్జ్‌లమార్పుపై దృష్టి పెట్టిన సిఎం జగన్ జిల్లాల వారిగా కసరత్తు పూర్తి చేస్తున్నారు. ఎన్నికలకు ఇంకాస్తా సమయం ఉన్నప్పటికీ ఇదే దూకుడుతో ముందుకెళ్లాలని వ్యూహాలను రచిస్తున్నారు. ఇప్పటికే 11 మంది ఇన్‌చార్జ్‌లను మార్చిన పార్టీ అధినేత ఏపీలో అసెంబ్లీ ఎన్నికల సమరానికి రెడీ అవుతున్న అధికార వైఎస్సార్సీ వై నాట్ 175 టార్గెట్‌గా పక్కా వ్యూహంతో ముందుకెళ్తోంది. ముందుగా వైఎస్సార్సీ ఇన్‌చార్జ్‌ల మార్పుపై ఫోకస్ పెట్టిన వైఎస్సార్సీ అధినేత సిఎం జగన్. జిల్లాల వారీగా కసరత్తు కంప్లీట్ చేస్తున్నారు. ఎన్నికలకు ఇంకాస్తా టైమ్ ఉన్నప్పటికీ ఇదే దూకుడుతో ముందుకెళ్లాలని వ్యూహాలను రచిస్తున్నారు. ఇప్పటికే 11 మంది ఇన్‌చార్జ్‌లను మార్చిన పార్టీ అధినేత మరో 50, 60 స్థానాల్లోనూ మార్చాలని భావిస్తోంది. అందుకు తగ్గట్టుగానే కసరత్తులు చేస్తున్నారు. అయితే మలి విడత జాబితా ఇవాళో, రేపో ప్రకటించే అవకాశం ఉందని అంతా భావించారు. కానీ సిఎం జగన్ కొత్త సంవత్సరంలో ఈ మార్పులు చేపట్టే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. జనవరి 2వ తేదీన మలివిడత జాబితాను ప్రకటించాలని భావిస్తున్నట్లు సమాచారం. రీజినల్ కోఆర్డినేటర్లు, ఎమ్మెల్యేలతో మరో ≫2



శనివారం అయోధ్యలో అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును జెండా ఊపి ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ

## దేశంలో ఇంటింటా 22న 'రామజ్యోతి'

ఆరోజు కోసం ప్రపంచం ఎదురుచూస్తోంది..


అయోధ్యలో 'మహర్షి వాల్మీకి' అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ

రెండు 'అమృత్ భారత్' రైళ్లకు పిఎం పచ్చజెండా

15 కి.మీ. మేర సాగిన ప్రధాని మెగా రోడ్‌షో

**అయోధ్య, డిసెంబరు 30:** అయోధ్యలో శ్రీరాముడి ప్రాణపతిష్ఠ జరిగే జనవరి 22 చరిత్రలో విశిష్ఠమైన రోజుగా నిలుస్తుందని ప్రధాని మోడీ అన్నారు. ఆ రోజు ప్రతి ఇంటా దీపాలు వెలిగించాలని దేశ ప్రజలను కోరారు. ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్యలో మరికొద్దిరోజుల్లో రామమందిర ప్రారంభోత్సవం అట్టహాసంగా జరగనుంది. ఆ మహత్కార్యం కోసం యావత్ ప్రపంచం ఎదురు చూస్తోందని ప్రధాన మంత్రి అన్నారు. శనివారం అయోధ్య పర్యటనలో ఉన్న ప్రధాని ఈ ఆధ్యాత్మిక నగరంలో నూతనంగా నిర్మించిన వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. 'అయోధ్య విమానాశ్రయానికి త్రికాలదర్శి అయిన మహర్షి వాల్మీకి పేరు పెట్టడం జన్మధన్యంగా భావిస్తున్నా. రోజుకు 10 లక్షల మందికి సేవలు అందించేలా ఈ ఎయిర్ పోర్టును నిర్మించాం. రద్దీ మేరకు రహదారులు విస్తరిస్తాం. అయోధ్యధామ్‌లో ఎక్కడ చూసినా ≫2

## రేపటికి ప్రపంచ జనాభా 800 కోట్లు



అమెరికా జనాభాగణన బ్యూరో వెల్లడి

**వాషింగ్టన్, డిసెంబరు 30:** ప్రపంచ జనాభా ఈ ఏడాది 7.5 కోట్ల వరకూ పెరిగింది. వచ్చే జనవరి ఒకటినాటికి జనాభా 800 కోట్లకు చేరుతుందని యుఎస్ సెన్సస్‌బ్యూరో ప్రకటించింది. ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా జనాభా వృద్ధిరేటు ఒకటిశాతం లోపేనని అదే అమెరికాలో 0.53శాతం అని తెలిపింది. 2024ప్రారంభంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సెకనుకు 4.3మంది జన్మిస్తున్నారు. ప్రతి సెకనుకు ఇద్దరు మరణిస్తున్నట్లు సెన్సస్‌బ్యూరో అంచనావేసింది. అదే అమెరికాలోప్రతి తొమ్మిది సెకన్లకు ఒకరు జన్మిస్తుంటే, ప్రతి 9.5 సెకన్లకు ఒకరు మరణిస్తున్నట్లు అధ్యయనంలో తేలింది. అమెరికా చరిత్రలో 2020 దశాబ్దం అత్యంత ≫2



గమనిక

ఆదివారం అనుబంధం బదులుగా నేటి సంచికతో 2024 'వార్త' క్యాలెండర్ ఉచితంగా అందుకోండి.
-సర్క్యులేషన్ మేనేజర్

## గృహ నిర్మాణాల్లో భారీ అవినీతి



సిబిఐ విచారణ చేపట్టండి

ప్రధాని మోడీకి పవన్ లేఖ

'పేదలకు సొంతిల్లు' పేరుతో వేలాది ఎకరాల సేకరణ

ఖర్చుచేసిన రూ. కోట్లాది నిధులు పక్కదారి

**అమరావతి, డిసెంబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో వైఎస్సార్సీ ప్రభుత్వ హయాంలో గృహ నిర్మాణాల్లో అత్యంత భారీ అవినీతి జరిగిందని దీనిపై దృష్టి సారించి, వెంటనే సిబిఐతో విచారణ చేయించాలని కోరుతూ జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ప్రధాని మోడీకి లేఖ రాశారు. లేఖలోని ప్రధానాంశాలు ఇలా ఉన్నాయి... పేదలకు సొంతిల్లు పేరుతో కేవలం స్థలాలను సేకరించటం కోసం వైఎస్సార్సీ ప్రభుత్వం రూ.35,141 కోట్ల నిధులను వెచ్చించిందన్నారు.. ఇందుకు సంబంధించిన ఖర్చు చేసిన నిధుల్లో గోల్‌మాల్ జరిగిందని పేర్కొన్నారు. భారీగా నిధులు పక్కదారి పట్టాయని తెలిపారు.. పేదలకు సంబంధించి ఇళ్లప్రాజెక్టు వ్యయం రూ.1,75,421 కోట్లు అయితే, ప్రభుత్వం మాత్రం రూ.91,503 కోట్లుగా చెబుతోందని పేర్కొన్నారు. ఈ అంశంలో అనేక సందేహాలున్నాయని తెలిపారు. ఇళ్ల విషయంలో ప్రభుత్వం పేదలను మోసం చేయటమే కాకుండా ప్రజాధనాన్ని పూర్తిగా దోపిడీ చేసినట్టుగా కన్పిస్తోందని లేఖలో పేర్కొన్నారు.

ఎపిలో వైఎస్సార్సీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదలందరికీ ఇళ్లు పథకం పేరుతో 30లక్షల గృహాలు నిర్మిస్తామని చెప్పిందని, 29,51,858 మంది మహిళల పేరుతో స్థలాలను ఇవ్వాలని నిర్ణయించిందని, అయితే వాస్తవంలో 21,87,985 మందికే పట్టాలకు లబ్ధిదారులను గుర్తించారని తెలిపారు. మొదట చెప్పినట్టుగా 30లక్షల గృహాలను నిర్మించకుండా కేవలం 17,005 జగనన్న లేఅవుట్లలో కేవలం 12,09,022 ఇళ్లస్థలాలు మాత్రమే ఇచ్చిందని పేర్కొన్నారు.

ఈ మొత్తంపథకంలో ప్రజలుఎన్నుకున్న ప్రభుత్వం ప్రజాధనాన్ని భారీగా పక్కదారి పట్టించిందని వెల్లడించారు.. పథకం పేరుతో వైఎస్సార్సీ నాయకులు భారీగా లాభపడ్డారని పవన్ పేర్కొన్నారు.. వైఎస్సార్సీ ప్రభుత్వం తీసుకొచ్చిన పేదలందరికీ ఇళ్లు పథకంలో కేంద్ర ప్రభుత్వ ≫2

## పేదల జీవితాల్లో వెలుగులు తెస్తా

వైఎస్సార్సీ మునిగిన నావ

రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి బ్రాండ్‌ను దెబ్బతీశారు: మాజీ సిఎం చంద్రబాబు



కురబ కులస్తుల సంప్రదాయ వేషధారణలో చంద్రబాబు

**కుప్పం, డిసెంబరు 30 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజల కోసమే తాను పోరాటం చేస్తున్నానని ప్రతిపక్ష నేత, మాజీ సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. శనివారం కుప్పం, మల్లానూరు బహిరంగసభల్లో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. తాను గతంలో ఇందిరా గాంధీ, కోట్ల విజయభాస్కరరెడ్డి, మర్రి చెన్నారెడ్డి, వైఎస్ రాజశేఖర్‌రెడ్డిలతో పోరాడానని నేడు ఓ సైకోతో పోరాడాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు. వైఎస్సార్సీది పోయే ప్రభుత్వమని ఇది అందరికీ అర్థమైందన్నారు. ప్రజలు కూడా ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా, ఈ కుంపటి వదిలించుకోవాలా అని ఎదురుచూస్తున్నారన్నారు. వైఎస్సార్సీపై ప్రజల్లో వ్యతిరేకత, కోపం ఉందన్నారు. సిఎం జగన్ పాలనలో రాష్ట్రం నష్టపోయిందన్నారు. రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి బ్రాండ్ దెబ్బతీశారని విమర్శించారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఇంటి నుంచి ఒకరు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి చూపించి తన నిజాయితీ నిరూపించుకుంటానన్నారు.

ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించానని, ప్రజల భవిష్యత్తుకు తాను గ్యారెంటీ అన్నారు. తాను పిల్లలు, యువత కోసం కష్టపడుతున్నానన్నారు. గతంలో తాను ఐటి రంగాన్ని ప్రమోట్ చేశానన్నారు. తద్వారా తెలుగువారి తలసరి ఆదాయం పెరిగిందన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేస్తానని హామీఇచ్చారు. యువత లక్షల రూపాయలు సంపాదించేలా ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వం పది రూపాయలు ఇచ్చి వంద రూపాయలు లాక్కొంటోందన్నారు. తాను పది రూపాయలతో వంద రూపాయలు సంపాదించేలా చేస్తానన్నారు. ప్రజలు కూడా దోపిడీ పాలన కావాలా, మంచి పాలన కావాలా అని ఆలోచించుకోవాలన్నారు. రాష్ట్రంలో సంపద సృష్టించి తద్వారా వచ్చే ఆదాయాన్ని పేదలకు పంచుతానన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తానన్నారు.

సిఎం జగన్‌వి ఊసరవెల్లి రాజకీయాలు అని చంద్రబాబు విమర్శించారు. తన బాబాయ్ వివేకానంద హత్యను తొలుత గుండెపోటుఅన్నారరని ఆపై గొడ్డలి పోటు అని తేలిందన్నారు. వివేకాహత్యను నారాసుర రక్తచరిత్ర అని తనపై వేశారన్నారు. ఎంపి అవినాష్‌రెడ్డి తండ్రిని అరెస్ట్ చేయకుండా చూశారన్నారు. ఏకంగా సిబిఐ అధికారి రాంసింగ్ పైనే కేసు వేశారన్నారు. సైకోను మించిన వ్యక్తి జగన్ అని విమర్శించారు. తల్లి,చెల్లిని పట్టించుకోని వ్యక్తి ప్రజలను ఏం పట్టించుకుంటారని వ్యాఖ్యలు చేశారు. సిఎం జగన్ పాలనలో రౌడీ రాజ్యం, మతిస్థిమితం లేని పాలన సాగు ≫2

## గ్రామ, వార్డు వలంటీర్లకు అదనంగా రూ.750

**విజయవాడ,డిసెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ,వార్డు సచివాలయాల వలంటీర్లుకు ప్రతినెలా ఇస్తున్న గౌరవ వేతనానికితోడుగా అదనంగా మరో రూ.750లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇంటింటికి రేషన్ పంపిణీ కార్యక్రమంలో వలంటీర్లు క్రియాశీలకంగా పాల్గొంటున్నందుకు ఈ ప్రోత్సాహకాన్ని అందజేయనున్నట్లు తెలిపింది. ప్రతి నెలా రూ.750 మొత్తాన్ని పౌరసరఫరాల శాఖ ద్వారా నేరుగా వలంటీర్లుకు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. పౌరసరఫరాల శాఖ కమిషనర్ అరుణ్‌కుమార్‌రెడ్డి ఈ అంశంపై ఇచ్చిన ఆదేశాల మేరకు గ్రామ,వార్డు సచివాలయాల శాఖ కమీషనర్ టీఎస్ చేతన్ స్పందించారు. కచ్చితంగా ప్రతినెలా పౌరసరఫరాల శాఖ ≫2

## 240 అధ్యాపక పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**విజయవాడ,డిసెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో నిరుద్యోగులకు ప్రభుత్వం మంచి కబురు చెప్పింది. ఏపీపీఎస్సీ ద్వారా ప్రభుత్వ కళాశాలల్లో 240 అధ్యాపక నోటిఫికేషన్లు భర్తీకి ఉత్తర్వులు జారీ చేసింది. జనవరి 24 నుంచి ఫిబ్రవరి13 వరకు ఈ పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఇందుకు సంబంధించిన అర్హత, వయస్సు, జీతం తదితర పూర్తి వివరాలను జనవరి 24లోపుగా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

## అభివృద్ధి అంటే భవనాలు కాదు..



శనివారం నంద్యాలలో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి అనీల్ యాదవ్

పేదను చదివించి కలెక్టర్‌ను చేయడమే అభివృద్ధి: మంత్రి అంజద్ బాషా

నంద్యాల సామాజిక సాధికార బస్సుయాత్రకు పోటెత్తిన జనం

**నంద్యాల, డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** అభివృద్ధి అంటే ఇంద్రభవనాలు అమరావతి కట్టడము కాదు పేదవాడి కుమారుడిని ఐఎయస్ చదివించి అందులో కలెక్టరుగా చూర్చోబెట్టడమని అ పని మా ముఖ్యమంత్రి చేస్తున్నాడని నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిశోరురెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం సామాజిక సాధికారిక బస్సు యాత్ర కార్యక్రము నంద్యాలలో నిర్వహించారు. వైఎస్సార్సీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రకు నంద్యాలో జనం పోట్టెతారు. ఇసుక వేస్తే నేలకు మీద పడనంతా జనం రావడంతో గాంధీ సెంటరు మొత్తం జనసంద్రం అయింది. జనం ప్రభంజనం మద్య శిల్పా రవిచంద్రకిశోరురెడ్డి మాట్లా డుతూ అభివృద్ధి జరగలేదని తెలుగు దేశం నాయకులు నిత్యం అసత్యాలు చెబుతుంటారు. అభివృద్ధి అంటే అమరావతి కట్టడము కలెక్టరు అఫీసులు నిర్మించడము కాదు పేదవాడిని చదివించి అతనిని కలెక్టరు చేయించి అందులో కూర్చోబెట్టడమే అబివృద్ధి అన్నారు. జగనన్న నేటి వరకు మాట తప్పలేదు. మడమతిప్పు లేదు. అయన నిత్యము పేదల పక్షపాతాన్నారు. పెత్తదారులకు పేదల కోసం పాటు పడుతున్న వ్యక్తి మద్య పోటీ జరుగుతున్నదని చెప్పారు.

జగనన్న పేదరిక మనస్సు కలిగిన వ్యక్తి అన్నారు. చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్‌ది పెత్తందారి మనసత్వమని అన్నారు. గత నాల్గు సంవత్సరాల క్రితము నవరత్నాలు అంటే పప్పులు బెల్లాలు పంచుతున్నాని అన్న వారి నోటి నుండి నేడు అన్ని మేము ఇస్తామని మాట మార్చారని చెప్పారు. 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి ఏమి ఇవ్వ లేక పోయావు ఇప్పుడు ఏమి ఇస్తావని అన్నారు. వైఎస్సార్సీ పాలనలో బిసి మైనార్టి, ఎస్సి, యస్‌టిలకు న్యాయం జరుగలేదని అంటున్నారు నంద్యాలల్లోనే 32మంది సర్పంచులో 13మంది ఎస్టీ, ఎస్సి,బిసిలు, 13మంది యంపిటిలు ఉన్నా రని చెప్పారు. అంత ఎందుకు ≫2

## 19 రోజులుగా అంగన్‌వాడీల ఆందోళన

పలుచోట్ల మంత్రుల ఇళ్ల ముట్టడికి యత్నం

**విజయవాడ, డిసెంబరు30, ప్రభాతవార్తప్రతినిధి:** కనీసవేతనంతో సహా తమ సమస్యలన్నింటిని తక్షణం పరిష్కరించాలంటూ అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు రోజు రోజుకు సమ్మెను ఉధృతం చేస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల వ్యాప్తంగా వివిధ రూపాల్లో కార్యకర్తలు నిరసనలు తీవ్రం చేసారు. శనివారం రాష్ట్రంలోనిపలువురు మంత్రుల ఇళ్లను ముట్టడించేందుకు యత్నించారు. అయితే ముందస్తు సమాచారం అందుకున్న పోలీసులు మంత్రుల ఇళ్ల వద్ద గట్టిబందోబస్తును ఏర్పాటు చేసారు. గుంటూరులో శ్యామలనగర్‌లో మంత్రి విడదల రజని ఇంటిని అంగన్ ≫2



శనివారం అమృత్‌భారత్ రైలు ప్రారంభించిన అనంతరం ప్రయాణికులతో మాట్లాడుతున్న ప్రధాని

# ప్రపంచ జనాభా 800 కోట్లు

≫ నిరానంగా నాలుగుశాతంలోపే జనాభావృద్ధి నమోదువేసిన దశాబ్దంగా నిలిచిపోనున్నదని బ్రూకింగ్స్ ఇన్‌స్టిట్యూట్ వెల్లడించింది. ఏడాది కాలంగా ప్రపంచ వ్యాప్తంగా ఒకటిశాతం జనాభా వృద్ధిచెందిందని తెలిపారు. అమెరికాలో కొత్తగా 1.7 మిలియన్ల మంది జన్మించారని, కొత్తసంవత్సరం నాటికి 335.8 మిలియన్ల జనాభా మారుతుం దని యుఎస్‌సెన్సస్ బ్యూరో వెల్లడించింది. 2020 నుంచి 2030 వరకూ పదేళ్లకాలం నాలుగుశాతం మాత్రమే జనాభావృద్ధిరేటు ఉంటుందని తెలిపింది. 1930లో ఏర్పడిన భారీ మాంద్యం తర్వాత వృద్ధిరేటు కూడా 7.3శాతంగానే నమోదయింది.

2024 ప్రారంభంలో అమెరికా ప్రతి తొమ్మిది సెకన్లకు ఒకరి జననం, ప్రతి 9.5సెకన్లకు ఒకరి మరణం సంభవిస్తుందని బ్యూరో అంచనావేసింది. అయితే జనాభా తగ్గుదలకు వలసలు అరికట్టవచ్చని సూచించింది. ప్రతి 28.3 సెకన్లకు ఒకరు వలస వస్తున్నట్లు అంచనావేసింది. జననమరణాలు, అంతర్జాతీయంగా వలసలు కారణంగా అమెరికా జనాభా ప్రతి 24.2 సెకన్లకు ఒకరుచొప్పున పెరిగే అవకాశం ఉందని సెన్సస్‌బ్యూరో తెలిపింది. 2050 నాటికి ప్రపంచంలో మొత్తం జనాభా 970 కోట్లకు చేరుతుందని ఐక్యరాజ్యసమితికూడా ఇప్పటికే అంచనావేసిన సంగతి తెలిసిందే.

# గృహ నిర్మాణాల్లో భారీ అవినీతి

≫ గృహ పథకాలను కలిపేసిందని పేర్కొన్నారు.. పిఎంఎవై (అర్బన్, రూరల్),జేజేఎం, ఎంజీఎన్ఆర్ ఈజీపీ, ఎస్బీఎం తదితర కేంద్ర పథకాల నిధులను ఇష్టానుసారం కలిపేసి ఆ నిధులను వైకాపా పథకానికి వాడుకున్నారని పేర్కొన్నారు.

**ఇళ్లనిర్మాణంపై పొంతన లేని ప్రకటనలు**

పేదలందరికీ ఇళ్లు పథకం నిర్వహణలో వైకాపా ప్రభుత్వం తేదీల వారీగా, ఇలా ప్రకటించిందని లేఖలో వెల్లడించారు..2001మే నెలలో30లక్షల ఇళ్ల స్థలాలను పేదలకు అందిస్తామని చెప్పిందని, అదేఏడాది జూన్‌లో 30.76 లక్షల ఇళ్ల స్థలాలను అందించేందుకు 68,381 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించిందని తెలిపారు.. 28.30 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నట్టు చెప్పారని పేర్కొన్నారు (నీతి అయోగ్‌కి ఇచ్చిన నివేదికలో సమాచారం ప్రకారం).మళ్లీ అక్టోబర్‌లో 31లక్షల ఇళ్ల స్థలాలు, ఒక్కో స్థలం ఖరీదు రూ.5 నుంచి రూ.10 లక్షలు అని తెలిపిందని పవన్ ప్రస్తావించారు.. మార్చిలో 30.76 లక్షల ఇళ్ల స్థలాలు అంటూ దీనికోసం 71,811 ఎకరాల భూసేకరణ, మార్కెట్ విలువ ప్రకారం రూ.25వేలకోట్లతో సేకరించిందని తెలిపారు. మళ్లీ మే నెలలో 30లక్షల ఇళ్లస్థలాల పంపిణీ అని ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. నవంబర్‌లో 30.20లక్షల ఇళ్ల స్థలాల పంపిణీ అని గృహనిర్మాణ శాఖ మంత్రి ప్రకటన కూడ చేశారని తెలిపారు.. 2022 డిసెంబర్ 30న 21.26 లక్షల లబ్దిదారుల కోసం చేస్తామన్న ఖర్చు రూ.53.296 కోట్లు, ఇళ్ల స్థలాల పట్టాలు మొత్తం 30.76 లక్షలు, దీనికోసం పెట్టిన మొత్తం ఖర్చు రూ.75,670.05కోట్లు అనితెలిపారు.ఈ పథకంపై రాష్ట్ర ప్రభుత్వం 2023 అక్టోబర్‌లో 5లక్షల ఇళ్లకు గృహప్రవేశం అంటూ ఇచ్చిన పత్రికా ప్రకటనలోదీని కోసం రూ.56,102 కోట్లు భూసేకరణ కోసంఖర్చు చేసిందని పవన్‌పేర్కొన్నారు..

# 22న 'రామజ్యోతి'

≫ రామనామం వినిపించాలి. ఇక్కడకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అన్ని వసతులతో టౌన్‌షిప్‌లు నిర్మిస్తున్నాం' అని తెలిపారు. అనంతరం వచ్చే నెల జరగబోయే రామమందిర ప్రారంభోత్సవంపై ప్రధాని మాట్లాడుతూ '2024 జనవరి 22వ తేదీన అయోధ్యలో జరిగే ప్రాణప్రతిష్ఠ కోసం ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురు చూస్తోంది. హిందూస్తాన్ చరిత్రలో జనవరి 22 విశిష్టమైన రోజుగా నిలుస్తుంది. ఆ రాత్రి దేశంలోని ప్రతి ఇంట రామ జ్యోతి వెలిగించాలి. ఒకప్పుడు రామ్‌లల్లా టెంట్ (షామియానా)లో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పుడు ఆయనకు పక్కా ఇంటిని అత్యంత సుందరంగా నిర్మించాం. ఆయనతోపాటు దేశంలో 4 కోట్ల మందికి మేం పక్కా గృహాలు కట్టించాం' అని మోదీ తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రధాని కీలక సూచన చేశారు. 'జనవరి 22న ప్రాణ ప్రతిష్ఠకార్యక్రమాన్ని ప్రత్యక్షంగా తిలకించాలని కోరుకుంటారు. కానీ అది అందరికీ సాధ్యపడదని మీకు తెలుసు. అందుకే, రద్దీ దృష్ట్యా జనవరి 22న భక్తులు అయోధ్యకు రావొద్దు. ఆ మరుసటి రోజు అంటే జనవరి 23 నుంచి జీవితాంతం శ్రీరాముడిని దర్శించుకోవచ్చు' అని మోదీ సూచించారు. భక్తులు ఇబ్బంది పడకూడదనే ఈ సూచన చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఉదయం అయోధ్య చేరుకున్న ప్రధాని మోదీ తొలుత 15 కిలోమీటర్ల మేర మెగా రోడ్‌షోలో పాల్గొన్నారు. అనంతరం అయోధ్యకు చేరుకున్న ప్రధాని తొలుత 15 కి.మీ మేర మెగారోడ్ షోలో పాల్గొన్నారు. అనంతరం ఆధునిక హంగులతో అభివృద్ధి చేసిన అయోధ్య ధామ్ రైల్వే స్టేషన్‌ను ప్రారంభించారు. రెండు అమృత్ భారత్ రైళ్లను పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అక్కడి నుంచి నేరుగా విమానా శ్రయం చేరుకున్న ప్రధాని వాల్మీకి ఎయిర్ పోర్టును ప్రారంభించారు. దీంతోపాటు రూ.15,700కోట్ల విలువైన పలు అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేశారు.

**అయోధ్య విమానాశ్రయ విశేషాలు..**

అయోధ్యలోని 'మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయం' పనులను రికార్డు సమయంలో కేవలం 20 నెలల్లోనే పూర్తిచేసినట్లు విమానాశ్రయ ప్రాధికార సంస్థ ఛైర్మన్ సంజీవ్ కుమార్ వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో రామాలయం ప్రారంభోత్సవం వేళ స్థానికంగా నిర్మించిన అంతర్జాతీయ విమానాశ్రయం సకల హంగులతో ముస్తాబైంది. మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయం' పేరు పెట్టిన దీన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేడు ప్రారంభించారు. ఎయిర్‌పోర్ట్‌లోని సౌకర్యాలను పరిశీలించారు. అయోధ్య ఏడాది పొడవునా తీర్థయాత్ర పర్యాటకాన్ని, వ్యాపారాలను ఈ విమానాశ్రయం సులభతరం చేస్తుందన్నారు. భవిష్యత్తులో దీన్ని మరింత విస్తరిస్తామని తెలిపారు.

**అమృత్ భారత్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని**

ఉత్తరప్రదేశ్‌లోని ఆధ్యాత్మిక నగరి అయోధ్యలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన పర్యటనలో అయోధ్యలో ఆధునిక హంగులు రామమందిర చిత్రాలతో పునరుద్ధరించిన అయోధ్య రైల్వేస్టేషన్‌ను ప్రధాని ప్రారంభించారు. ఆయన వెంట యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తదితరులు ఉన్నారు. రైల్వే స్టేషన్ విశేషాలను మంత్రి అశ్విన్ ప్రధానికి వివరించారు. అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ నాన్ ఎసి రైలు పుష్-పుల్‌రైలును ప్రారంభించిన ప్రధానికి రైలు విశేషాలను వివరించారు. అంతేకాకుండా అయోధ్యనుంచే ఆరు అమృత్‌భారత్ రైళ్లనుప్రారంభిస్తున్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈసందర్భంగాప్రధానికి వివరించారు. ఈ రైలుకు ముందు వెనుక ఇంజిన్లు ఉంటాయి దీని వలన తక్కువ సమయంలోనే రైలు వేగాన్ని అందుకోవడంతోపాటు,ప్రయాణ సమయం ఆదా అవుతుంది. ఇందులో 22 కోచ్‌లు ఉంటాయి.12 సెకండ్ క్లాస్ త్రీటైర్ స్లీపర్ కాగా .. 8 జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు, రెండు గార్డు కంపార్ట్‌మెంట్స్ ఉంటాయి. ఈ 2 కంపార్ట్‌మెంట్లలో కొంత భాగాన్ని మహిళలకు దివ్యాంగులకు ప్రత్యేకంగా కేటాయిస్తారు. ఈ రైళ్లు గరిష్ఠంగా 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. ఉదయం అయోధ్యకు చేరుకున్న ప్రధానికి రాష్ట్ర గవర్నర్ ఆనందిబెన్ పటేల్, సిఎం యోగి ఆదిత్యనాథ్ స్వాగతం పలికారు. అనంతరం 15కిలోమీటర్ల మేర జరిగిన రోడ్‌షోలో పాల్గొన్నారు.ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. వివిధ ప్రాంతాలకు చెందిన 1400 మంది కళాకారులు ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.

# అంగన్‌వాడీల ఆందోళన

≫ వాడీ కార్యకర్త్తలు ముట్టడించారు. వెలుపలరోడ్డుపై రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేసారు.వారి ఆందోళనకు స్పందించిన మంత్రి రజని వారితో మాట్లాడారు. ప్రభుత్వం అంగన్ వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తుందని, వారికి మేలైన సదుపాయాలు కల్పిస్తుందన్నారు. సమ్మెను విరమించి,సంక్రాంతి వరకు ఆగాలన్నారు, అంగన్‌వాడీ కార్యకర్తలు తమ సమస్యలపై మంత్రి విడుదల రజనికి వినతిపత్రం అందించారు.

# రూ.750

≫ గ్రామ వాలంటీర్లుకు రూ.750 ఇవ్వాలసి ఉత్తర్వులు జారీ చేసారు.ఈ ఉత్తర్వుల అమలు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జిల్లా గ్రామ, వార్డు సచివా లయాల శాఖ ఇన్‌చార్జీలు,మున్సిపల్ కమీషనర్లు, డీఎల్వోలు, ఎంపీడీవోలకు ఆదేశాలు జారీ చేసారు.



శనివారం నంద్యాలలో జరిగిన సాధికార బస్సు యాత్ర సభకు హాజరైన అశేషజనం

# అభివృద్ధి అంటే భవనాలు కాదు..

≫ నంద్యాల ప్రదమపౌరులు ముస్లిం మైనార్టీ కాదా అంటు ప్రశ్నించారు. చంద్రబాబునాయుడుకు ఎన్నికల సమయంలోనే మైనార్టీలో, ఎస్సీలు కనిపించేది అనంతరం వారు గాలికి పోతారని చెప్పారు. మాకు జగన్ గెలిచిన వెంటనే ముస్లిం లకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడున్నారు. అభివృద్ధి అంటే మెడికల్ కాలేజీ ఉర్దూకాలేజీ. బాలికల జూనియర్ కాలేజీలో టిటిడి దేవాలయం ఇలా చెప్పుకుంటు పోతే ఎన్నో ఉన్నాయని చెప్పారు. ఇక మేము స్థానికేతరులం అంటున్నారు. మమ్ములను నంద్యాల విడిచిపొమ్మని అంటున్నారు. మమ్ములను నంద్యాల విడిచిపెందానికి దమ్ము ఎవరికి లేదని అంత మగాడు ఇంకా పట్టి లేదని ఆవేశంగా అన్నారు. శిల్పా కుటుంబము పరుల సొమ్ము ఒక్క పైసా ఆశించదని చెప్పారు. ఇప్పటి వరకు శిల్పా కుటుంబానికి ఒక్క మచ్చ కూడా రాలేదని చెప్పారు. 2024లో కూడా శిల్పా కుటుంబము ప్రజల ఆశీ స్సులతో నాల్గవ సారి గెలుస్తుందని అన్నారు. అనంతరం మాజీ మంత్రి అనీల్‌యాదవ్ మాట్లాడుతూ ఎవరైనా పార్టిపెడితే ముఖ్యమంత్రి కావడానికి పెడతారు కాని ఒక వ్యక్తి చంద్రబాబు కోసం పార్టి ఏర్పాటు చేస్తున్నాడటా.అలాగే ఒక పప్పు రెడ్ బుక్కులో పేర్లు వ్రాసుకుంటున్నాడటా. అతే బచ్చా నాల్గు పేర్లకు అంత బుక్కు ఎందుకు నీవు పేర్లు వ్రాసుకుంటూపో లేదో కాని మేము తిరిగి అధికారంలోకి వస్తున్నాము అపుడు ఉంటుంది బచ్చా సీల్ వేస్తాం అంతే? సుమారు 10మందికి ఆయన సీల్ వేస్తామని ఉద్రేగ పూరితంగా ప్రసంగించారు. మాకు జగనన్న కనుసైగ చేస్తే చాలు ఎవరు ఉండరని రెచ్చి పోయి ప్రసంగించారు. అనంతరం అంజద్ భాష మాట్లాడుతూ ఒక్క జగన్ వల్లనే సామాజిక సాధికారత జరుగుతుంది తప్ప ఎవరివల్లా కాదన్నారు. మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ శిల్పా కుటుంబము సహాయం చేస్తుంది కాని పైసా ఆశించదని అన్నారు. కొంత మంది శిల్పాను నంద్యాల విడిచిపొమ్మని అంటున్నారు. ఇంత వరకు శిల్పా కుటుంబానికి టచ్ చేసే వ్యక్తులు పుట్ట లేదన్నారు. మేము అన్ని చూశాం దేనికి భయపడేది లేదన్నారు.

ఈకార్యక్రమములో ఉపముఖ్యమంత్రి నారాయణ, పాణ్యం ఎంఎల్ఎ రాంభూపాల్‌రెడ్డి, ఛైర్మన్ మాబున్నీసా, వైస్ గంటిశెట్టి శ్రీదరు పాంషావలి, కౌన్సిలర్లు అశేష జనం పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలకు సంఘీభావం పలికిన చంద్రబాబు

**కుప్పం,డిసెంబరు 30 ప్రభాతవార్త :** అంగన్ వాడీలు చేస్తున్న న్యాయబద్ధమైన పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రతిపక్ష నేత, మాజీ సిఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.తమ సమస్యల పరిష్కారం కోసం ఇరవై రోజులుగా అంగన్‌వాడీ కార్యకర్తలు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి హయాంలో రెండుసార్లు అంగన్‌వాడీ కార్యకర్తలకు వేతనం పెంచామన్నారు. నేడు అంగన్వాడీ కార్యకర్తలపై రాష్ట్రప్రభుత్వం ప్రదర్శిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ ప్రభుత్వం అంగన్‌వాడీల డిమాండ్లు పరిష్కరించకుంటే టిడిపి అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీలకు న్యాయం చేస్తామన్నారు.అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను తమ మేనిఫెస్టోలో పెట్టి పరిష్కరిస్తామన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఐక్యంగా ఉంటే ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదన్నారు.

షోకాజ్ నోటీసులు అందించి ఉద్యోగాల నుంచి తొలగిస్తే తాము అధికారంలోకి వచ్చాక మళ్ళీ నియమిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో పోరాడే హక్కు అందరికీ ఉందన్నారు. ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి కానీ ప్రభుత్వం మీకు అండగా ఉండి మీ న్యాయమైన డిమాండ్లు పరిష్క రించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉండాలన్నారు. తాను 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన అనుభవం ఉందని ఏనాడు తాను ఆందోళనలు చేసేవారిని బెదిరించలేదన్నారు.

# వెలుగులు తెస్తా

≫ తోందన్నారు. సిఎం జగన్ నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని వైఎస్సార్సీ మునిగేనావ అని ఇక కోలుకునే పరిస్థితి లేదన్నారు. తాను తన జీవితంలో ఎక్కడా తప్పులు చేయలేదని, రాజకీ యాన్ని వ్యాపారం చేయలేదని పేర్కొన్నారు. సిఎం జగన్ నిద్రలేస్తే అబద్ధాలు చెబుతారని, ఆ పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలది కూడా అదే పని అని పేర్కొన్నారు. వైఎస్సార్సీ పాలనలో సామాన్యులకు భద్రత కరువైందని నాలుగున్నర ఏళ్లుగా ప్రజల్ని ఏడ్పించారన్నారు. ప్రభుత్వ స్కూళ్ల భవనాలకు రంగులు వేయడం విద్యావిప్లవం కాదని చంద్ర బాబుపేర్కొన్నారు. సిఎం జగన్ బటన్ నొక్కుడులో చిదంబర రహస్యం ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. బటన్ నొక్కితే సాక్షి పత్రికకు అడ్వర్‌టైజ్‌మెంట్లు వెళ్తాయని వ్యాఖ్యానించారు. జాబ్ కేలండర్ ఏమైందని ప్రశ్నించారు. సంక్షేమ హాస్టళ్లలో బెడ్లు లేని దుస్థితి నెలకొందన్నారు. ఇలాంటి దద్దమ్మ ప్రభుత్వాన్ని తన జీవితంలో ఎన్నడూ చూడలేదన్నారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, పరిశీల కుడు గాజుల ఖాదర్‌బాషా, కన్వీనర్ ఆర్.చంద్ర శేఖర్, రాష్ట్రనేతలు డా॥బిఆర్ సురేష్‌బాబు, గోపీనాథ్, నేతలు రాజ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, సాంబశివం, డా॥ వెంకటేష్, సత్యేంద్రశేఖర్, శాంతారాం, కన్నన్, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరిన సీట్ల రగడ

≫ సారి చర్చించి ఫైనల్‌గా జాబితా రూపోందించాలని సిఎం జగన్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగా శనివారం పులువురు రీజినల్ కో ఆర్డినేటర్లు, ఎమ్మెల్యేలను తాడేపల్లి రావాలని జగన్ నుంచి పిలుపుఅందింది. పలు స్థానాల్లో ఇంచార్జీల మార్పులపై సిఎం జగన్ మరోసారి అభిప్రాయాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఆయా రీజినల్ కో ఆర్డినేటర్లు, ఎమ్మెల్యేలతో సిఎం జగన్ విడివిడిగా సమావేశం అయి. సమాచారాన్ని సేకరించనున్నారు. ఆ తర్వాత తుది నిర్ణయానికి రానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పలు నియోజకవర్గాల ఇన్‌చార్జిలను ఖరారు చేసిన సిఎం జగన్. అప్పటి నుంచి ఇతర స్థానాలపైనా కసరత్తు చేస్తున్నారు. కొంతమందిని వేరే చోటకు పంపి. మరికొందరికి సీటు ఇవ్వకుండా కొత్తవారికి ఛాన్స్ ఇస్తున్నా తాజాగా సుమారు 50,60 స్థానాలకు సంబంధించి సీఎం జగన్ క్లారిటీకి వచ్చినట్లు వైఎస్సార్సీ శ్రేణుల్లో చర్చ జరుగుతుండటంతో పలువురు అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. మొదటి విడతలో 11 స్థానాల్లో అభ్యర్థులను మార్చిన జగన్ ఒకట్రెండు జిల్లాలు మినహా మిగిలిన అన్ని జిల్లాలకు సంబంధించిన మార్పులు చేర్పులపై కసరత్తు కంప్లీట్ చేశారంటూ వార్తలొచ్చాయి. అందులోనూ 35 స్థానాలపై క్లారిటీ రావడంతో ఏ క్షణమైనా రెండో జాబితా విడుదల చేసే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. అయితే మరోసారి కోఆర్డినేటర్లతో చర్చించి ఫైనల్ నిర్ణయం తీసుకోవాలని పార్టీ అధినేత సిఎం జగన్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే స్థానాల మార్పులు చేర్పులపై నేతల అభిప్రాయాలు తీసుకుని ఇన్‌చార్జ్‌లను ఖరారు చేయనున్నారు. అభిప్రాయాల సేకరణ అనంతరం ఏ క్షణమైనా వైఎస్సార్సీ ఇన్‌చార్జుల రెండో లిస్ట్ విడుదలయ్యే అవకాశం ఉందని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. నిన్న విడుదలవుతుందనుకున్న రెండో లిస్టు విడుదల సోమవారానికి వాయిదా వేసారంటున్నారు. ఏదీ ఏమైన్పటికి తాజా పరిణామాలో మంత్రి రోజాతో పాటు ఇతర మంత్రుల్లో దాదాపు 85శాతం మందికి వారి సిట్టింగ్ సీటులోనే స్థానం దక్కుతుందంటున్నారు.బందరు పార్లమెంటు బరిలో మొదట పెనమలూరు ఎంఎల్ఏ కొలుసు పార్ధసారధి లేదా జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను నిలపాలనుకున్న సిఎం జగన్ ఆ సీటు సిట్టింగ్ ఎంపీ వల్లభనేని శౌరికే ఇచ్చే అవకాశం ఉందంటున్నారు. నందిగామ శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్మోహనరావుకు సీటు మారుతుందనే ప్రచారం జరిగినా అది నిజం కాదంటున్నారు.ఆయన తమ్ముడి అరుణ్‌కుమార్ విజయవాడ ఎంపీ టిక్కెట్టు ఇస్తున్నందున జగన్ ఆపుతారనే ప్రచారం జరిగింది. ముఖ్యమంత్రి అంగరక్షక సిబ్బందిపై అధికారిగా ఉన్న కంచికచర్ల ప్రాంతానికి చెందిన వ్యక్తి క్రియాశీలక రాజకీయాల్లో జోక్యం చేసుకుంటున్నారనే విమర్శలు అధికంగా ఉన్నాయి.మంత్రి నాగార్జున,ఆదిమూలపు సురేష్‌తో సహ పలువురు ఎస్సీ నియోజకవర్గాల ఎంఎల్ఏలు నేరుగా సీఎం జగన్ దగ్గర అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం.ఆ అధికారి నందిగామ నియోజకవర్గ సామాజిక సమీకరణలతో ఆలోచించకుండా అక్కడ బలీయంగా ఉన్న తన మరదలు/మేనకోడలు కీర్తిసౌజన్యకు ఎంఎల్ఏ సీటు ఇవ్వాలనే ప్రతిపాదన తెచ్చారనే కథనం ప్రచారంలో ఉంది. మైలవరం ఎంఎల్ఏ టిక్కెట్టు వసంత కృష్ణప్రసాద్‌కే కేటాయించారు. ముఖ్యమంత్రి అంతరంగిక వ్యవహారాల ఇన్‌చార్జి, ఎంఎల్సీ తలశిల సీతారామ్ ఎంఎల్ఏ సీటు వద్దని చెప్పినట్లు సమాచారం.వచ్చే ఎన్నికల్లో మంత్రి విశ్వరూప్‌కు ఈ సారి సీటు దక్కకున్నా,ఆయన కుమారుడిని రంగంలో దింపుతున్నారు.మచిలీపట్టణంలో టిడిపి అభ్యర్దిని బట్టి పేర్నినాని గాని,ఆయన కుమారుడు కిట్టుగాని పోటీ చేసే అవకాశం ఉంది.ఇక ప్రకాశం జిల్లాలో దాదాపు అన్ని నియోజకవర్గాల్లో తన అనుకూల అభ్యర్థులకు సీట్లు ఇవ్వాలని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి సీఎం జగన్ దగ్గర చెప్పినట్లు సమాచారం.

## వారం - వర్జ్యం

తేది : 31-12-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
చవితి ఉ.11.56, మఖ పూర్తి,
వ.రా.7.09-8.56,
దు.సా.4.15-4.59, పూర్వాషాఢ కార్తె
శుభసమయం ఉ.7.00-7.45
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** సంతకాల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. విలక్షణమైన శైలిని కనబరుస్తారు.

**వృషభం :** ఆదాయ, వ్యయాలు, కొనుగోలు అమ్మకాలు క్రమపద్ధతిలో ఉంటాయి. దైవదర్శనం చేసుకుంటారు.

**మిథునం :** ఎగుమతి, దిగుమతి వ్యాపారాలకు సంబంధించి లాభాలను అందుకోగలు గుతారు.

**కర్కాటకం :** ముఖ్యమైన కార్యక్రమాలకు గాను తేదీలు ఖరారు చేసుకుంటారు.

**సింహం :** ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ మిత్ర వర్గం వలన లాభపడతారు. శుభవార్తాశ్రవణం.

**కన్య :** లౌక్యంగా పనులను చక్కబెట్టుకోగలుగుతారు. సౌమ్యంగా వ్యవహరిస్తారు.

**తుల :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా అనుకూల ఫలితాలను అందుకుంటారు. వాహనయోగం.

**వృశ్చికం :** ఎదుటివారి మనోభావాలను చక్కగా అర్థం చేసుకోగలుగుతారు. ధనలాభం.

**ధనుస్సు :** చాలా విషయాలలో ప్రత్యేకతను సంతరించుకుంటారు. హడావుడిగా కాలాన్ని గడుపుతారు.

**మకరం :** ఆర్థిక వ్యవహారాలు అనుకూలిస్తాయి. మాటమీద నిలబడే వ్యక్తిగా కొనియాడబడతారు.

**కుంభం :** అనూహ్యమైన సంఘటనలు చోటు చేసుకుంటాయి. లాభించేవిగా ఉంటాయి.

**మీనం :** మీలోని మిత భాషిత్వం, ప్రియభాషిత్వం ఉపకరిస్తాయి. స్త్రీల సహాయ సహకారాలు లభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:30/12/23

DAY - SINGAM SERIES Dr No:219
1st Prize Rs.100000/- 677250
2nd Prize Rs.7000/- 19675
3rd Prize Rs.3500/-
00616 05041 16668 19161 42176
53008 84542 90578 93048 98651
4th Prize Rs.200/-
2231 2262 2366 2596 3844 3998 4136
4572 5419 8888
5th Prize Rs.100/-
1287 1743 2130 2810 3654 4120 4913
5021 9135 9310
6th Prize Rs.50/-
0106 1544 2852 4710 6316 7504 9113
0151 1546 3014 4810 6342 7704 9195
0200 1659 3291 4825 6365 7983 9265
0254 1896 3351 4904 6560 8034 9286
0266 1986 3365 4924 6681 8056 9295
0365 2184 3432 5103 6761 8061 9439
0380 2191 3501 5195 6835 8327 9473
0457 2205 3523 5349 6850 8419 9745
0470 2474 3548 5480 6865 8459 9842
0587 2486 3584 5563 6889 8659 9856
0603 2634 3864 5933 7006 8932
0607 2743 3932 5944 7205 9037
1182 2746 4147 5993 7286 9067
1357 2821 4289 6069 7380 9079
1485 2823 4382 6208 7404 9108

DAY - KUIL SERIES Dr No:219
1st Prize Rs.100000/- 583923
2nd Prize Rs.7000/- 26581
3rd Prize Rs.3500/-
12683 16627 28319 45966 47228
55709 58080 70422 80987 82035
4th Prize Rs.200/-
0878 1046 1167 4049 6807 7081 8079
8467 8561 9816
5th Prize Rs.100/-
0402 1101 1437 1750 2761 4237 4679
4868 4912 9699
6th Prize Rs.50/-
0248 1618 3267 4704 6315 7630 9140
0350 1763 3366 4891 6410 7688 9295
0418 1826 3617 5023 6412 7695 9300
0500 1871 3666 5184 6906 7912 9471
0642 1983 3670 5236 7014 7950 9683
0701 2096 3803 5240 7030 8002 9821
0723 2219 3933 5559 7076 8250 9846
0919 2409 3942 5649 7085 8409 9862
1132 2509 3969 5791 7107 8580 9873
1159 2792 4153 5797 7259 8588 9875
1176 2903 4230 5961 7405 8646
1288 2926 4272 6176 7433 8697
1337 3006 4384 6202 7450 8947
1381 3104 4545 6204 7550 9013
1557 3145 4653 6230 7552 9104

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:30/12/23

DAY - ROSA SERIES Dr No:219
1st Prize Rs.100000/- 946164
2nd Prize Rs.7000/- 56825
3rd Prize Rs.3500/-
00884 10716 12073 13990 14461
16938 36331 53271 55146 75807
4th Prize Rs.200/-
0242 1386 3475 4604 5040 6001 7246
8772 8990 9053
5th Prize Rs.100/-
0315 1330 2131 3031 3109 4032 5226
6772 7721 8593
6th Prize Rs.50/-
0118 1106 3118 4321 5412 6388 8485
0187 1145 3353 4333 5478 6462 8693
0380 1151 3440 4463 5549 6675 8837
0401 1227 3485 4530 5592 6713 8853
0477 1471 3636 4590 5671 6850 9021
0568 1604 3890 4636 5701 6853 9024
0586 1616 3895 4838 5848 7041 9038
0667 1714 3931 4895 5860 7225 9178
0685 2050 3944 5002 5869 7326 9369
0739 2129 4004 5003 5885 7370 9863
0770 2248 4066 5048 6049 7430
0904 2410 4079 5059 6197 7972
0947 2480 4101 5101 6206 8100
1010 2646 4249 5110 6316 8197
1100 2752 4291 5183 6360 8436

DAY - DEAR SERIES Dr No:219
1st Prize Rs.100000/- 227542
2nd Prize Rs.7000/- 99994
3rd Prize Rs.3500/-
01991 17425 20874 32510 63221
64296 73660 82125 85605 97365
4th Prize Rs.200/-
0525 1950 3345 3727 3819 4038 5024
6682 7012 7888
5th Prize Rs.100/-
0458 1106 1864 2472 4666 6695 6794
8722 9047 9266
6th Prize Rs.50/-
0042 1232 2492 3735 5412 6744 8676
0143 1386 2654 3748 5480 6785 8715
0195 1513 2664 3953 5488 7125 9027
0302 1536 2743 3988 5685 7239 9101
0351 1566 2751 4086 5758 7456 9344
0382 1594 2910 4138 5783 7930 9417
0415 1841 2989 4185 5906 7950 9420
0564 1914 2998 4709 6010 7961 9511
0594 1921 3208 4742 6122 8102 9848
0802 1938 3231 4808 6178 8124 9849
0867 2086 3378 4817 6183 8365
0876 2163 3434 4889 6206 8417
0897 2236 3439 5023 6366 8595
1015 2255 3477 5050 6540 8638
1150 2305 3623 5101 6625 8667

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:30/12/23

DAY - THANGAM SERIES Dr No:219
1st Prize Rs.100000/- 632637
2nd Prize Rs.7000/- 16564
3rd Prize Rs.3500/-
02426 09301 11800 46159 57386
66583 68013 70367 77830 78652
4th Prize Rs.200/-
0293 3141 3532 4021 5505 6752 6898
6992 9106 9969
5th Prize Rs.100/-
0873 1246 1348 2435 4447 4450 4474
6099 7634 7785
6th Prize Rs.50/-
0012 1356 3390 4391 6098 7463 9502
0041 1547 3412 4394 6263 7767 9512
0153 1596 3519 4411 6341 7867 9537
0233 1909 3588 4437 6345 8061 9632
0245 2007 3751 4502 6362 8132 9670
0255 2208 3855 4863 6370 8147 9680
0573 2276 3869 5024 6504 8255 9784
0649 2328 3882 5074 6585 8554 9788
0700 2393 3897 5234 6642 8641 9938
0876 2422 3974 5675 6643 8799 9971
0973 2493 4077 5741 6669 8802
1046 2745 4084 5763 6848 8836
1072 2872 4129 5905 7049 8945
1118 2905 4357 5924 7293 9240
1229 3128 4387 5957 7382 9455

DAY - VAIRAM SERIES Dr No:78
1st Prize Rs.50000/- 417750
2nd Prize Rs.7000/- 90335
3rd Prize Rs.3500/-
03576 17522 25446 26183 33368
34260 49907 57541 65563 92210
4th Prize Rs.200/-
1628 1657 2219 3139 4425 5094 8200
9062 9461 9811
5th Prize Rs.100/-
1050 1983 2288 3854 4218 4880 6160
8647 9956 9973
6th Prize Rs.50/-
0020 1156 2964 4311 5520 6968 8609
0150 1168 2978 4408 5579 7255 8682
0159 1184 3015 4436 5705 7447 8700
0163 1256 3069 4448 5835 7516 8753
0244 1348 3291 4534 6034 7692 8979
0716 1369 3409 4542 6060 7727 9269
0839 1575 3479 4615 6091 7820 9610
0858 1587 3580 4777 6103 7976 9623
0878 1871 3800 5038 6114 8044 9727
0924 1931 4036 5153 6128 8122 9867
0964 2510 4091 5172 6182 8127
0995 2672 4125 5307 6634 8270
1007 2699 4153 5438 6880 8378
1042 2782 4186 5491 6923 8385
1048 2788 4284 5502 6947 8607

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:30/12/23

DAY - NALLANERAM SERIES Dr No:219
1st Prize Rs.50000/- 715428
2nd Prize Rs.7000/- 62794
3rd Prize Rs.3500/-
34600 34959 37213 42073 48709
62179 67001 78337 82454 98346
4th Prize Rs.200/-
1285 1687 2168 2205 2531 2909 6779
7227 7932 8233
5th Prize Rs.100/-
1489 1519 1808 2618 4037 4096 4574
5913 6646 9522
6th Prize Rs.50/-
0027 1736 2991 4711 6264 7648 9346
0065 1783 3086 4798 6329 7788 9373
0117 1883 3238 4841 6411 7794 9542
0284 1946 3390 4881 6531 7861 9611
0413 2054 3471 4893 6550 7868 9763
0636 2098 3684 5102 6552 8150 9804
0674 2135 3691 5231 6559 8152 9813
0819 2403 3785 5272 6574 8244 9931
0896 2437 3893 5624 6631 8314 9935
0901 2617 4013 5735 6647 9018 9991
0905 2655 4203 5830 6751 9024
1088 2735 4344 5995 6847 9077
1106 2807 4437 6098 7004 9107
1298 2831 4452 6223 7127 9311
1671 2896 4528 6228 7390 9318

DAY - MANI SERIES Dr No:78
1st Prize Rs.50000/- 863849
2nd Prize Rs.7000/- 57994
3rd Prize Rs.3500/-
00679 00908 02791 17243 19994
31734 59063 64088 76087 92827
4th Prize Rs.200/-
0231 0279 0614 1332 2339 3069 3751
6055 7091 9131
5th Prize Rs.100/-
0241 2050 2379 3779 5411 5485 6213
6261 6672 7804
6th Prize Rs.50/-
0132 1997 3759 5420 7111 8036 8979
0201 2117 3816 5619 7159 8124 9236
0321 2336 3859 5673 7198 8159 9292
0372 2465 3939 5706 7201 8244 9370
0447 2554 4252 5749 7230 8302 9499
0573 2603 4289 5827 7244 8324 9574
0694 2606 4298 5943 7253 8392 9702
0893 2720 4394 6057 7259 8398 9887
0931 2864 4430 6072 7287 8696 9911
1211 2940 4464 6103 7455 8726 9955
1405 3028 4495 6118 7541 8745
1544 3056 4537 6308 7865 8751
1729 3254 4643 6329 7915 8802
1868 3305 4756 6634 7931 8929
1974 3600 5058 6769 7944 8949

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:30/12/23

DAY - KUMARAN SERIES Dr No:219
1st Prize Rs.50000/- 823822
2nd Prize Rs.7000/- 53436
3rd Prize Rs.3500/-
04991 16986 19003 32462 51760
74938 79608 84112 85178 87905
4th Prize Rs.200/-
0788 2892 3340 4710 6015 6442 6583
6990 7180 9436
5th Prize Rs.100/-
2248 3559 3809 4574 4952 5660 7229
7992 9212 9215
6th Prize Rs.50/-
0083 1850 3171 5062 7100 8285 8852
0106 1896 3219 5591 7114 8463 8899
0243 1919 3252 5629 7178 8529 9011
0269 2168 3296 5671 7198 8542 9104
0407 2201 3500 5730 7241 8554 9182
0521 2244 3596 5810 7273 8560 9513
1111 2256 3598 5915 7441 8601 9702
1161 2432 3732 6020 7443 8606 9718
1196 2809 3800 6213 7510 8648 9777
1365 2848 4095 6271 7547 8678 9886
1368 2921 4266 6392 7563 8679
1390 2955 4495 6420 7606 8734
1644 2962 4560 6690 7720 8814
1743 2964 4679 6857 7945 8824
1831 3107 4709 7091 8175 8842

DAY - VISHNU SERIES Dr No:219
1st Prize Rs.50000/- 132644
2nd Prize Rs.7000/- 54574
3rd Prize Rs.3500/-
05863 11861 12939 15661 21621
26261 30093 43654 57736 80916
4th Prize Rs.200/-
0186 1589 3094 3997 4668 5490 5823
6694 8451 9679
5th Prize Rs.100/-
0618 0837 2315 3308 4297 4890 4947
5659 6256 9937
6th Prize Rs.50/-
0011 1208 3484 4830 6827 7936 9281
0044 1493 3696 5074 6922 7974 9395
0157 1507 3798 5469 7014 8026 9397
0254 1755 3848 5681 7062 8032 9621
0546 2101 3966 5691 7103 8191 9669
0568 2125 4171 5851 7222 8202 9691
0584 2133 4269 5879 7232 8215 9835
0605 2355 4277 6017 7369 8254 9861
0762 2628 4356 6074 7381 8381 9868
0836 2782 4372 6100 7482 8568 9878
0857 2982 4514 6135 7780 8577
1004 3031 4583 6309 7806 8678
1013 3340 4591 6372 7851 8761
1078 3368 4605 6434 7904 8805
1176 3433 4667 6693 7926 9012

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:30/12/23

SWARNALAXMI SERIES Dr No:219
1st Prize Rs.50000/- 153928
2nd Prize Rs.7000/- 97501
3rd Prize Rs.3500/-
18500 29418 31287 31810 42607
42981 64542 75441 86124 86916
4th Prize Rs.200/-
0060 0824 1362 3148 3757 5260 5836
8358 8820 8861
5th Prize Rs.100/-
2152 3783 3873 5055 5252 7105 9036
9636 9811 9938
6th Prize Rs.50/-
0034 2035 4105 5179 6217 7627 9060
0155 2133 4110 5246 6464 7662 9195
0542 2163 4135 5347 6558 7748 9331
0546 2256 4276 5531 6567 8028 9501
0554 2318 4343 5558 6595 8064 9506
0731 2411 4428 5562 6802 8246 9662
0784 2468 4484 5630 6846 8259 9682
0819 3042 4626 5650 6863 8334 9782
1015 3186 4726 5698 6950 8421 9895
1142 3361 4778 5702 6957 8440 9935
1220 3426 4795 5938 7048 8488
1446 3489 4829 5948 7050 8517
1546 4022 4843 5966 7287 8902
1805 4047 4890 6045 7512 8929
2017 4104 5166 6058 7564 8938

DAY - LION SERIES Dr No:78
1st Prize Rs.50000/- 863872
2nd Prize Rs.7000/- 39558
3rd Prize Rs.3500/-
17192 17726 28288 39806 41347
52436 63683 74856 85699 96987
4th Prize Rs.200/-
0484 0953 1088 2191 2260 2903 5516
5797 7699 9779
5th Prize Rs.100/-
0420 3220 3549 3564 3622 4154 6247
6502 8217 9126
6th Prize Rs.50/-
0139 1645 3722 5901 6968 7837 9341
0216 1880 3920 6070 6971 7913 9364
0347 2002 4110 6122 6982 7919 9394
0398 2220 4210 6299 7078 7979 9409
0450 2440 4312 6410 7092 8084 9535
0523 2876 4343 6413 7159 8266 9689
0596 3120 4382 6680 7249 8327 9775
0708 3229 4476 6713 7259 8471 9861
0748 3260 4704 6743 7427 8574 9890
0891 3312 4765 6801 7509 8595 9929
0955 3386 5016 6802 7612 8640
1164 3412 5126 6807 7651 8787
1373 3444 5278 6830 7719 8970
1423 3534 5510 6833 7734 9143
1474 3636 5595 6912 7798 9247

# శ్రీకాళహస్తిలో సంకటహార చతుర్దశి హోమాలు



: అంజంజి వినాయకుని ఆలయం వద్ద సంకట హార చతుర్థశి పూజలు పాల్గొన్న చైర్మెన్ తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 30 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి ఓ మోస్తరుగా ఉంది. ఈ నేపథ్యంలో శనివారం సంకటహార చతుర్థశి సందర్భంగా ఆలయంలోని అంజంజి వినాయక ఆలయం వద్ద విశేష పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అంజంజి వినాయక ఆలయం మహిమాన్వితమైనది. ఈ ఆలయం మోక్షగోపురానికి పక్కనే వెలసి ఉంది. ఇక్కడ పూజలు నిర్వహిస్తే తమ కోరికలు నెరవేరుతాయనే నమ్మకం ఉంది.

**సంకట హార చతుర్దశి పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయం ముక్కంటీ దేవతలకు నిలయంగా ఉంది. ఈ నేపథ్యంలో అంజంజి వినాయక ఆలయం ఎంతో ప్రసిద్ద మైనది. శనివారం సంకట హార చతుర్థశి సందర్భంగా ' ప్రత్యేక హోమాలు, అభిషేకాలు ఏర్పాటు చేసారు. గతంలో ఇక్కడి ఆలయ మహిమ కొంత మందికి మాత్రమే తెలిసేది. అయితే ప్రస్తుత ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత అంజంజి వినాయక ఆలయం వద్ద సంకటహార చతుర్థశి' సందర్భంగా నిర్వహించేపూజలనూ సేవగా ' అమలుచేసారు. దాంతో ఎందరో భక్తులకు ఇక్కడ సంకటహార చతుర్థశి సందర్భంగా హోమాలు, అభిషేకాలు నిర్వహించుకునే అవకాశం లభించింది. ఈ నేపథ్యంలో మంగళవారం సంకట హార చతుర్థశి సందర్భంగా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిధిగా పాల్గొనగా శాస్త్రోక్తంగా కలశ స్థాపన కార్యక్రమాలను ఆలయానికి చెందిన పూజారి ఎస్ ఎం కె శ్రీనివాసులు గురుకుల్ సారధ్యంలో శాస్త్రోక్తంగా కలశ స్థాపన గావించారు.

తరువాత వందలాది లీటర్ల పాలతో వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించారు. అలాగే హోమగుండం ఏర్పాటు చేసి వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా హోమాలు నిర్వహించారు. ఈ ఆర్జిత సేవలో పట్టణ వాసులు పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు. తరువాత పూర్ణాహుతి జరిపించారు. పూజలను ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, అలయ పౌరోహితులు అర్ధగిరిశర్మ, చరణ్‌శర్మ, రాఖీశర్మ, శ్రీనివాసులు గురుకుల్ నిర్వహించగా ఏర్పాట్లును సూపరింటెండెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్సెపెక్టర్ సుదర్శనం నాయుడు, వేదపండితులు హేమంత కుమార్, పరిచారకులు గోవిందస్వామి పర్యవేక్షించారు. ఆలయాధికారులు, భక్తులు పాల్గొని స్వామి కృఫా కటాక్షాలను అందుకున్నారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణమే సొమ్ములు చెల్లించి న్యాయం చేయండి

## - సిఎం జగన్‌కు నారా లోకేష్ లేఖ



**అమరావతి, డిసెంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణమే సొమ్ములు చెల్లించి వారికి న్యాయం చేయాలని కోరుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి రాసిన లేఖలో విజ్ఞప్తిచేశారు. లేఖ సారాంశం ఇలా ఉంది.. మీరు ప్రతిపక్షనేతగా ఉన్నపుడు అగ్రిగోల్డ్ విషయంలో మా టిడిపి ప్రభుత్వంపైనా, నాపైనా చేసిన ఆరోపణలు, చిమ్మిన విషయం మీరు మర్చిపోయిఉంటారని పేర్కొన్నారు. నాటి సిఎం వైఎస్ పాలనలో పుట్టిన అగ్రిగోల్డ్ ఆయన హయాంలోనే స్కాం చేసిందన్నారు.. 2014లో టిడిపి అధికారంలోకి వచ్చాక అగ్రిగోల్డ్ ఆస్తులు 21 వేల ఎకరాలు అటాచ్ చేసి, యాజమాన్యాన్ని అరెస్టు చేయించి, బాధితులకు న్యాయంచేసిందని పేర్కొన్నారు. అయినా మాపై తప్పుడు ఆరోపణలు చేశారని తెలిపారు. ప్రతిపనేతగా హామీలిచ్చి, గద్దెనెక్కా మీరు చేసిన మోసంతో రోడ్డునపడిన అగ్రిగోల్‌నడ బాధితులు యువగళం పాదయాత్రలో నన్ను కలిసి గోడు వెళ్లబోసుకున్నారన్నారు. అధికారంలోకి వచ్చినవారం రోజుల్లో అగ్రిగోల్డ్ బాధితులకు ఇస్తామన్న సొమ్ములేవీ? అని ప్రశ్నించారు.. మా టిడిపి ప్రభుత్వం డిపాజిటర్లకి ఇవ్వటానికి సిద్ధంచేసిన రూ.250 కోట్లు పంపిణీ చేయకుండా అడ్డుకుని, తీరా అదే సొమ్ములో 14 కోట్లు తగ్గించి, 22 వారాల తర్వాత రూ.236 కోట్లే పంపిణీ చేసి చేతులు దులుపుకున్న మీ తీరుతో బాధితులు మరింత బాధపడ్డారని పేర్కొన్నారు. మానవత్వంతో పనిచేసే ప్రభుత్వం అని ప్రచారం చేసుకున్న మీ పాలనలో చనిపోయిన 600 మంది అగ్రిగోల్డ్ బాధితుల్లో ఏ ఒక్కరి కుటుంబానికైనా ఇస్తానన్న రూ.10లక్షల పరిహారం ఇచ్చారా? అని ప్రశ్నించారు..కనీసం పరామర్శ చేశారా? అని పేర్కొన్నారు. 2014-19 మధ్యల బలవన్మరణాలకు పాల్పడిన 142మంది అగ్రిగోల్డ్ బాధితుల కుటుంబాలకు 5లక్షల వరకూ ఎక్స్‌గ్రేషియో నాటి మా టిడిపి ప్రభుత్వం అందించిందని తెలిపారు... అగ్రిగోల్డ్ ఆస్తులు అటాచ్ చేసిన టిడిపి ప్రభుత్వంపై మీరు చేయని ఆరోపణ లేదని పేర్కొన్నారు. నేను అగ్రిగోల్డ్ భూములు కొట్టేశానని, బరితెగించి రాయించారని, మీరు సిఎం అయి ఐదేళ్లయినా అగ్రిగోల్డ్‌కు చెందిన ఒక్క సెంటు ఆస్తి అయినా అటాచ్ చేయలేదు ఎందుకు అని ప్రశ్నించారు..అగ్రిగోల్డ్ ఆస్తులపై మీరు, మీ అనుచరగణం కన్నేసి దక్కించుకోవటానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారని, అగ్రిగోల్డ్ బాధితులు తీవ్రాందోళనలో ఉన్నారని లోకేష్ తన లేఖలో పేర్కొన్నారు. ఇప్పటికీ ఇంకా మిగిలిన 10లక్షలకు పైగా అగ్రిగోల్డ్ డిపాజిటర్లకు మీరు దిగేలోగానైనా వారికి రావాల్సిన రూ.3080 కోట్లను చెల్లించి న్యాయంచేయాలని కోరుతున్నానన్నారు.

# బిటెక్ రవికి ప్రాణహాని ఉంది సెక్యూరిటీని పునరుద్ధరించండి

## - డిజిపికి అచ్చెన్నాయుడు లేఖ

**అమరావతి, డిసెంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి నేత బీటెక్ రవికి సెక్యూరిటీ తొలగించటంపై తాము అభ్యంతరం వ్యక్తంచేస్తున్నామని, రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు శనివారం డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డికి లేఖ రాశారు.. ఎమ్మెల్సీ పదవీకాలం పూర్తయిందనే నెపంతో రవికి సెక్యూరిటీ తొలగించటం తగదని పేర్కొన్నారు. బీటెక్ రవికి ప్రాణహాని ఉందని, 2006లో రవి మామ ఎం,రామచంద్రారెడ్డి కజిన్ పి.రామచంద్రారెడ్డిలను అతి దారుణంగా హత్యచేశారని, అప్పటి నుంచి బీటెక్ రవికి నాటి ప్రభుత్వం వన్‌ప్లస్‌వన్ సెక్యూరిటీ కల్పించిందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ పదవి చేపట్టిన నాటి నుంచి సెక్యూరిటీని టుప్లస్‌టుకు పెంచారన్నారు. బీటెక్ రవికి తనరాజకీయ ప్రత్యర్థులు, సంఘవిద్రోహ శక్తుల నుంచి ప్రాణహాని ఉందన్నారు. ప్రస్తుత వైకాపా ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపుల కోసం అర్థంలేని కారణాలతో రవి సెక్యూరిటీని తొలగించిందన్నారు. 2023 మార్చిలోజరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంలోనూ రవి వాహన శ్రేణిపై దాడి జరిగిందని గుర్తుచేశారు.

# రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయస్థానం సాధించిన గురుకుల గిరిజన విద్యార్థినులు

**రాజవొమ్మంగి, డిసెంబరు 30, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి ఎపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయస్థానాన్ని సాదించారని ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం తెలిపారు. ఈనెల 28, 29, 30 తేదీల్లో విజయనగరం జిల్లా పి.కోనవలస గురుకుల కళాశాల క్రీడా ప్రాంగణంలో రాష్ట్రంలో గల నాలుగు జోన్ల పరిధిలో ఉన్న 750 గిరిజన సంక్షేమ గురుకుల ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందినసుమారు 1,000 మంది విద్యార్థులు వివిధ రకాల క్రీడల్లో పోటీకి తలపడ్డారు. రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు వాలీబాల్ పోటీలో విసన్నపేటకు చెందిన వారితో ఫైనల్ పోటీకి తలపడి ద్వితీయస్థానాన్ని సాదించారని పిడి అచ్చియ్యమ్మ తెలిపారు. 30 తేదీన జరిగిన బహుమతులు ప్రధానోత్సవంలో భాగంగా గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ శంకరరావు, టీచర్ల ఎమ్మెల్సీ వర్మ, పార్వతీపురం ఐటిడిఏ పిఓ విష్ణుచరణ్ చేతులు మీదుగా షీల్డ్‌లు, ప్రశంసాపత్రాలను అందు కున్నారు. విద్యార్థినులు, పిడి అచ్చియ్యమ్మను ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం, ఉపాధ్యాయులు అభినం దనలు తెలిపారు. ఉపాధ్యాయులు వీర బాబు, సత్తి బాబు, విజయ్‌కుమార్, రవి కుమార్, సింహాచలం, రమణ, శివరామలక్ష్మి, అచ్చియ్యమ్మ, లోవకుమారి, రాజేష్‌బాబు, అరుణ, శాంతి, దత్తు పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థినులకు మెడల్స్



పి.కోనవలసలో జరిగిన అండర్.19 పోటీల్లో రాజవొమ్మంగి ఎపి గిరిజన సంక్షేమ బాలికల కళాశాల విద్యార్థినులు పరుగుపందెంలు, లాగ్‌జంప్ మెడల్స్‌ను పొందారని ప్రిన్సిపాల్ సలోమి అన్నారు. 800 మీటర్ల పరుగు పందెంలో విద్యార్థిని యం.రాణి, 400 మీటర్లు పందెంలో జి.భవాని, 200 మీటర్లు పందెంలో విద్యార్థిని మణికుమారి, లాంగ్‌జంప్‌లో లక్ష్మీప్రసన్న ప్రతిభ చాటి మెడల్స్‌ను పొందారని పిడి సంతోషికుమారి తెలిపారు.

# నిరుపేద భక్తుల విడిది కోసం రాజగోపురం పక్కన రూ.70లక్షలతో షెడ్లు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 30 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి తండోపతండాలుగా కదలి వస్తున్న నిరుపేద, మధ్యతరగతి భక్తులు రాత్రి వేళల్లో కునుకు తీయటానికి సదుపాయం కల్పిస్తున్నట్లు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు శనివారం తెలిపారు. ఈమేరకు రాజగోపురం పక్కన గతంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా భవనం ఉన్న చోట స్థలం పరిశీలించినట్లు తెలిపారు. ఈ షెడ్డులు రాబోవు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు సెద తీరటానికి ఉపయోగపడుతుందని తెలిపారు. అంతేకాక ఇక్కడే కాలకృత్యాలు తీర్చుకోవటానికి మరుగుదొడ్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు ఇంజనీరింగ్ అధికారులతో కలసి స్థలం పరిశీలించారు. ఇక్కడ నిర్మాణాల కోసం అంచనా ప్రతిపాదనలు రూపొందించినట్లు చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి రోజు రోజుకు భక్తుల సంఖ్య పెరుగుతుంది. అయితే రాత్రి వచ్చే భక్తులను ముఖ్యంగా శని, ఆదివారాల్లో స్థానిక లాడ్జీల యజమానులు కొందరు, దళారులు నిలువుదోపిడి చేస్తున్నట్లు ఆయన అభిప్రాయపడ్డారు. రూ.70లక్షలతో రెండు షెడ్డులు నిర్మిస్తున్నట్లు వివరించారు. రాజగోపురం పక్కన పాత స్టేట్‌బ్యాంకు ఉన్న స్థలంలో 120కి60 కొలతలతో రూ.45లక్షలతో పెద్ద షెడ్డును నిర్మించనున్నారు. అలాగే సమీపంలో శ్రీరాముల వరి మందిరం ఎదురుగా సుమారు రూ.10లక్షలతో 23 టాయిలెట్లు నిర్మించనున్నట్లు వివరించారు. రాబోవు శివరాత్రిని దృష్టిలో పెట్టుకొని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనలతో ఈ నిర్మాణాలు చేపడుతున్నట్లు సూచించారు. వీటిని మహాశివరాత్రి లోపల పూర్తి చేయటానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.



కొత్తషెడ్డుల నిర్మాణానికి స్థలం పరిశీలిస్తున్న చైర్మెన్ అధికారులు

**వాహనాల మండపం పూర్తికి చర్యలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న రాజగోపురం ఎదురుగా ఉన్న వాహనాల మండపం నిర్మాణానికి శివరాత్రి లోపల పూర్తి చేసి ప్రారంభించి పురాతన కాలంలా ఆ మండపంలోనే స్వామి అమ్మవార్లను ప్రతిష్టించి పూజలు జరిపి వాహనాలపై పంచమూర్తులను ప్రతిష్టించుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ మండపం నిర్మాణంలో చాలా జాప్యం జరిగిందని అయితే తాను సంబంధిత కాంట్రాక్టర్‌తో చర్చలు జరిపి మహాశివరాత్రి లోపల పూర్తి చేయకుంటే కాంట్రాక్టు రద్దు చేయటమే కాకుండా బ్లాక్ లిస్టులో పెడతామని హెచ్చరించటంతో శ్లాబ్ వేయటానికి కార్మికులను సిద్ధం చేసినట్లు అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. దేవస్థానంకు సంబంధించిన పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించినట్లు ఆయన వివరించారు. ఈ పరిశీలనల్లో ఇంజనీరింగ్ విభాగానికి చెందిన శివకిషోర్, బాలాజి, ప్రతాప్, స్థపతి కుమార్ దేవస్థానం సిబ్బంది పసుపులేటి కామేశ్వరరావు, కాంట్రాక్టర్లు గుమ్మడి బాలకృష్ణయ్య, హరి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ తెలుగు మహాసభలకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## - అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 30, ప్రభాత వార్త :** ఆంధ్ర సారస్వత పరిషత్ సంస్థ, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్రమేవ జయతే అన్న నినాదంతో తెలుగు భాషా వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసే దిశగా జనవరి 5, 6, 7 తేదీల్లో శ్రీ రాజరాజనరేంద్రుల పట్టాభిషేక మహోత్సవ సహస్రాబ్ది సందర్భంగా సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరం గైట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ తెలుగు మహా సభలకు కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖామాత్యులు కిషన్‌రెడ్డి విచ్చేయనున్నారని పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యా సంస్థల అధినేత చైతన్యరాజులు తెలిపారు. జనవరి 5 ఉదయం 10గంటలకు జరిగే తెలుగు మహా సభలకు కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మహా సభలను ప్రారంభించి ఆత్మీయ సందేశాన్ని ఇవ్వనున్నారని డాక్టర్ గజల్ శ్రీనివాస్ తెలిపారు.

# రైతులకు అండగా కిసాన్‌మోర్చా

## జాతీయ అధ్యక్షుడు రాజ్‌కుమార్



రైతు సమస్యలపై కాసాన్‌మోర్చా జాతీయఅధ్యక్షునికి వినతి పత్రం అందిస్తున్న రైతులు

**విజయవాడ(గన్నవరం), డిసెంబర్ 30, ప్రభాతవార్త :** రైతాంగానికి బిజెపి కిస్సాన్‌మోర్చా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కిస్సాన్‌మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్‌కుమార్ చాహర్ భరోసా ఇచ్చారు. కిస్సాన్‌మోర్చా రాష్ట్రకార్యవర్గ సమావేశం శనివారం ఉదయం గన్నవరంలో రాష్ట్రఅధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన నాయకులు, రైతులు తమ సమస్యలను జాతీయ అధ్యక్షునికి వివరించారు. చిత్తూరు జిల్లాకు చెందిన చెరకురైతు తాము పండించిన చెరకును స్థానికంగా ఉన్న పరిశ్రమ నగదు చెల్లింపుల్లో జాప్యం చేస్తుండటంతో తమిళనాడుకు తరలించి తక్కువ ధరకు విక్రయించాల్సి వస్తుందని ఇంతజరుగుతున్నా రాష్ట్రప్రభుత్వం పట్టించుకోవటంలేదని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రప్రభుత్వ వైఖరి వల్ల ఆక్వారైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రాష్ట్రప్రభుత్వం దళారులను ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. మామిడి, పత్తి, మిరప, వరి తదితర పంటలు సాగుచేసే రైతులు ఆర్ధికంగా నష్టాలపాలవుతున్నారని సమావేశంలో ఏకరువు పెట్టారు. వీటిపై స్పందించిన బిజెపి రాష్ట్రఅధ్యక్షులు దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ రైతాంగ సమస్యలను కిస్సాన్‌మోర్చా కేంద్రమంత్రుల దృష్టికి తీసుకువెళ్ళి వాటి పరిష్కారానికి కృషిచేస్తుందని హామీ ఇచ్చారు. వైసిపి ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవటంలేదన్నారు. ఆక్వారంగానికి యూనిట్ విద్యుత్ రూపాయిన్నరకే ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీని మర్చిపోయారని ఎద్దేవా చేసారు. కిస్సాన్‌మోర్చా జాతీయఅధ్యక్షులు రాజ్‌కుమార్ చాహర్ వైసిపి ప్రభుత్వం రైతువ్యతిరేక ప్రభుత్వమని అభివర్ణించారు. రైతుల సమస్యలపై కిస్సాన్‌మోర్చా చేసిన పోరాటాలను పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. తుఫాన్‌వల్ల పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని, రాష్ట్రంలో ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు రూ.10లక్షలు ఆర్ధికసాయం ఇవ్వాలని, సాగునీటి ప్రాజెక్టులను సత్వరమే పూర్తిచేయాలని, తదితర సతమస్యలు పరిష్కరించాలంటూ తీర్మానాలు చేసారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై జాతీయనాయకులకు వినతపత్రం అందచేసారు. ఈకార్యక్రమంలో కిస్సాన్‌మోర్చా రాష్ట్ర ఇన్‌చార్జీ భారత్‌మోహన్, జాతీయ ఉపాధ్యక్షులు సురేష్‌రెడ్డి, సీనియర్‌నేత యడ్లపాటి రఘునాధబాబు, బిజేపి రాష్ట్రకార్యదర్శి మట్టా ప్రసాద్, తుమ్మల అంజిబాబు పాల్గొన్నారు.



# కాకినాడలో జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థులే గెలవాలి

## - జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్

## - నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జిలతో భేటీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లాలోని ఏడు నియోజక వర్గాల్లో జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థులే అత్యధిక మెజార్టీతో గెలుపొందే విధంగా సమయాత్తం కావాలని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ టిడిపి నేతలకు సూచించారు. కాకినాడలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలోని నియోజకవర్గ టిడిపి ఇంచార్జిలు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి భేటి అయ్యారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ వారిని నియోజక వర్గాల వారీగా పరిచయం చేసుకుని అక్కడ పార్టీ బలాబలాలు తదితర వివరాలను అడిగి తెల్సుకున్నట్లు సమాచారం. పవన్ కళ్యాణ్‌ను కలిసిన వారిలో మాజీ ఉప ముఖ్యమంత్రి పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, జగ్గంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జి జ్యోతుల నెహ్రూ, మాజీ ఎమ్మెల్సీ మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, పిఠాపురం టిడిపి ఇంచార్జి ఎస్‌విఎస్‌ఎన్ వర్మ, కాకినాడ సిటీ ఇంచార్జి వనమాడి కొండబాబు, కాకినాడ రూరల్ ఇంచార్జి పిల్లి అనంతలక్ష్మిలు ఉన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో రైల్వే అభివృద్ధి పనులు

## - పలు రైళ్ల రద్దు - మరికొన్ని పాక్షిక రద్దు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 30 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు, గుంటూరు డివిజన్‌లలలో జరుగుతున్న రైలు మార్గం అభివృద్ధి పనుల నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే పలు రైళ్లను రద్దు చేశారు. అలాగే మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో తిరిగే తిరుపతి-కాట్పాడి-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 07659 /07582 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను, కాట్పాడి-జోనల్ పేట కాట్పాడిల మధ్య తిరిగే నెంబర్ 06417/18 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను జనవరి 01 నుంచి 28 వరకు రద్దు చేశారు. విల్లుపురం-తిరుపతి-విల్లుపురం మధ్య తిరిగే నెంబర్ 16854/53 విల్లుపురం ఎక్స్‌ప్రెస్‌జనవరి 01 నుంచి 28 వరకు కాట్పాడి-తిరుపతి-కాట్పాడిల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. అలాగే గుంటూరు డివిజన్ పరిధిలో జరుగుతున్న రైలు మ ఆర్గం అభివృద్ధి పనుల కారణంగా గుంటూరు నుంచి డోన్ వెళ్లే నెంబర్ 17228 ఎక్స్‌ప్రెస్‌ను జనవరి 01 నుంచి 14 వరకు, డోన్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17227 ఎక్స్‌ప్రెస్‌లను జనవరి 02 నుంచి 15 వరకు రద్దు చేశారు.

# ఆదాయాలు పెరుగుతున్నాయి! ఆశించినంత అభివృద్ధిలేదు!

## ప్రతిపాదనలే తప్ప అనుమతులేవి?

## కమిషనర్‌కు మొరబెట్టుకున్న నాయకులు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 30 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయాభివృద్ధికి సంబంధించిన ఎన్నో ప్రతిపాదనలు మీ కార్యాలయంలో కునుకు తీస్తున్నాయి. గతంలో మీరు వచ్చినపుడల్లా మీ దృష్టికి తెస్తున్నామని దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణకు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మొరబెట్టుకున్నారు. శనివారం దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ కుటుంబసభ్యులతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చారు. వారికి నాయకులు ఘనస్వాగతం పలికి కమిషనర్ కార్యాలయంలో ముందుకు సాగని ఫైళ్ళకు సంబంధించి విన్నవించారు. తిరుపతిజిల్లాలోని పుణ్యక్షేత్రాల్లో శ్రీకాళహస్తికి ఎంతో పేరు ప్రతిష్టలున్నాయి. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం ఆదాయాలు రాహుకేతుదోష నివారణ పూజలతో సుమారు 2వందల కోట్లకు పెరిగింది. శ్రీకాళహస్తీశ్వరాలయ అభివృద్ధికి సంబంధించి ఎన్నో ప్రతిపాదనలు పంపామని ఆయన దృష్టికి తెచ్చారు. తాము అభివృద్ధిని పరుగులు తీయించాలని ప్రతిపాదనలు రూపొందించి కమిషనర్ కార్యాలయానికి పంపుతున్నాము. కానీ అక్కడ నుంచి అనుమతులు లభించటం లేదు. ఈ సమస్యకు సంబంధించి మూడు సార్లు మీరు వచ్చినపుడు విన్నవించామని కమిషనర్‌కు వివరించారు.

**మాస్టర్‌ప్లాన్ అచరణప్రతిపాదనలు, పరిశీలనలకే సరి:** శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున మాస్టర్ ప్లాన్‌ను 2016లో ప్రతిపాదించారు. దీనికన్నా వెనుక ప్రతిపాదించిన కాణిపాకం మాస్టర్ అమలు జరిగి పుణ్యక్షేత్రం రూపు రేఖలు మారిపోయాయి. భక్తులకు సకల సదుపాయాలు కల్గినాయి. కానీ శ్రీకాళహస్తి మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి భక్తులు సమర్పించిన నిధులు సుమారు రూ.వంద కోట్లు వెచ్చించి భూసేకరణ గావించారు. కానీ ఒక భవనం సేకరణ కోసం సుమారు ఏడు సంవత్సరాలుగా అమలుకు నోచుకోకుండా పెండింగ్‌లో ఉందని నాయకులు కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఒక భవనం యజమాని ప్రస్తుతం ఒక గజం స్థలంకు రూ.1.5లక్షలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశాన్ని ఇక్కడి దేవాదాయశాఖ అధికారులు మీ కార్యాలయానికి పంపారు. కానీ ఫైల్ అక్కడే కునుకు తీస్తుంది. ఇక మాస్టర్ ప్లాన్‌కు సంబందించి గత ప్రభుత్వం రూపొందించిన కన్సల్టెంట్ ప్రతిపాదనలను పక్కన పెట్టారు. కొత్తగా రాష్ట్ర వ్యాప్తంగా ద్రోణ కన్సల్టెంట్స్'కు అప్పగించారు. వారితో మంత్రి భేటి కావాల్సి ఉంది. కానీ ఏళ్ళు గడుస్తున్నా అతీగతి లేదని కమిషనర్ సత్యనారాయణకు వివరించారు.

**శివం టు శివం రోడ్డు వేస్తే ఎంతో ప్రయోజనం:** శ్రీకాళహస్తీశ్వరాలయం పలు రోడ్లుకు సంబంధించి ప్రతిపాదించాము. కైలాసగిరి చుట్టు రోడ్డు నిర్మాణంలో



భాగంగా కొంత భాగం రూ.21కోట్లతో సిమెంటు రోడ్డును నిర్మించారు. ఇంక సుమారు 5కిలోమీటర్ల రోడ్డును నిర్మించాల్సి ఉంది. ఈ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాము. అలాగే శివా టు శివారోడ్డు నిర్మాణానికి రూ.40 కోట్లతో ప్రతిపాదించాము. కానీ అనుమతి లభించలేదని వివరించారు. సుబ్రమణ్యం స్వామి కొండ వద్ద మూడుఇళ్ళను దేవస్థానం సేకరించుటకు నిధుల చెల్లింపుకు ప్రతిపాదించి ఏడాదిన్నర దాటినా కమిషనర్ కార్యాలయం నుంచి అనుమతి లభించలేదు. బట్టర్‌ఫ్లై లైట్ల ఫైల్‌పంపాము. ఏ పనికి సంబంధించిన ప్రతిపాదనలు పంపినా మీ కార్యాలయం నుంచి అనుమతి రావటం లేదని మొరబెట్టుకున్నారు. ఆలయానికి కోట్లలో ఆదాయాలు వస్తున్నాయని కానీ అభివృద్ధి ఫైళ్లు కదలటం లేదని కమిషనర్‌కు వివరించారు. వెంటనే అనుమతులు ఇవ్వటానికి పరిశీలిస్తామని కమిషనర్ సత్యనారాయణ భరోసా ఇచ్చారు.

**కదలనినాయకులు:** శ్రీకాళహస్తికి చెందిన నాయకులు కమిషనర్ కార్యాలయానికి ప్రతిపాదనలు పంపి చేతులు దులుపుకుంటున్నారు. బహిరంగ సభల్లో అభివృద్ధికి సంబంధించి జనానికి అరచేతిలో స్వర్గం చూపుతున్నారు. కానీ కమిషనర్ కార్యాలయానికి ఫైళ్ళు పంపి చేతులు దులుపు కుంటున్నారు. కాళహస్తి గడప దాటకుండా పనులు జరగాలంటే నేడు సాధ్యమా? అని పరిశీలకులు చర్చించుకుంటున్నారు. నిధులుండి కూడా అభివృద్ధికి నోచుకోని దుస్థితి శ్రీకాళహస్తీశ్వరునికి చోటు చేసుకుంది.

# కాంగ్రెస్‌కు కలిసొచ్చిన 2023

డాక్టర్ వై.నాగేశ్వర్‌రావు

గడిచిపోతున్న 2023 సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో అనేక అద్భుతాలకు అవకాశం కల్పించింది. అందులో అధికార మార్పు గురించి చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా ఉన్నాయి. ఇటీవల ఎల్‌బి స్టేడియంలో ప్రభుత్వం తరపున క్రిస్మస్ డే వేడుకల సందర్భంగా నూతన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మిరాకిల్ ప్రస్తావన చేశారు. క్రిస్మస్ పండుగల వేళ క్రిస్టియన్ల జీవితాలలో మిరాకిల్ జరుగుతుందని విశ్వాసం. అందుకనే క్రిస్మస్ పండుగకు ప్రపంచమంతా ప్రజలతో పాటు ప్రభుత్వాలు కూడా చాలా ప్రాధాన్యతను ఇస్తాయి. వాస్తవంగానే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మిరాకిల్ జరిగిందని చెప్పవచ్చు. ఎన్నికల సమయంలో తాను చెప్పినట్లుగానే ఫలితాలు వచ్చాయని, మిరాకిల్ జరిగిందని సిఎం రేవంత్ అన్నారు. కాంగ్రెస్ కోరుకున్నట్లుగానే ప్రజలు మార్పును కోరుకున్నారు. మార్పు కావాలి. కాంగ్రెస్ రావాలి అన్నదే జరిగింది. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ అనూహ్యంగానే ముందు వరుసలోకి వచ్చింది. 2023 అనేది కాంగ్రెస్‌కు పూర్తిగా కలిసొచ్చింది. అత్యల్ప స్థాయిలో ఉన్న కాంగ్రెస్‌కు అద్భుత స్థాయి వచ్చింది. ఈ పరిణామం జాతీయ రాజకీయాల్లో కూడా చర్చనీయాంశంగా మారింది. జాతీయ స్థాయి రాజకీయాల్లో వెళ్లాలనుకున్న బిఆర్ఎస్‌ను తెలంగాణలో చతికిలపడేలా చేసింది. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లేందుకు టిఆర్ఎస్‌ను కాస్త బిఆర్ఎస్‌ను మార్చుకోవడం వల్ల అత్యధిక నష్టమే జరిగింది. పరువుతో కూడిన సంఖ్యతో బిఆర్ఎస్ విపక్షంలో కూర్చున్నప్పటికీ, ఆ పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వెళ్లిపోతారనే ప్రచారం జోరుగా సాగుతోంది. తాజాగా సింగరేణి ఎన్నికల్లో బిఆర్ఎస్ మద్దతు కార్మిక సంఘం పూర్తిగా చిత్తుగా ఓడిపోయింది. భవిష్యత్తులో జరిగే పార్లమెంట్‌ఎన్నికల్లో, పంచాయతీ ఎన్నికల్లో పరువు నిలబెట్టుకోకపోతే బిఆర్ఎస్ ఉనికికే ప్రమాదం ఏర్పడనుంది. అయితే కాంగ్రెస్‌కు 2023 కలిసి రావడానికి అనేక కారణాలున్నాయి. అధికారంలోకి వచ్చేంత స్థాయిలో 64సీట్లు గెలువడానికి ప్రత్యేక కారణాలు ఉన్నాయి. ప్రజలు బిఆర్ఎస్‌ను తీవ్రంగా వ్యతిరేకించడం ఒక కారణమైతే, సీట్లకు అభ్యర్థుల ఎంపికలో చాలా జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో కీలకమైంది. ఏ మాత్రం అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం వహించలేదు. చాలా ముందస్తుగా బిఆర్ఎస్ టిక్కెట్లు ప్రకటించడంతో పాటు సిట్టింగ్‌లను మార్చకపోవడం ఆపార్టీకి తీరని నష్టం చేసింది. అదే కాంగ్రెస్ ఇతరపార్టీల నుంచి వలసొచ్చిన నేతల కోసం ఎదురు చూస్తూ, సొంతపార్టీలో ఎంతమంది అభ్యర్థులు అర్హుల్లో పరిశీలన చేస్తూ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను నిర్వహించింది.



అభ్యర్థుల దరఖాస్తు ఫారాలనుఅమ్మకాలు పెట్టి ఆశావాహులను కొంత వరకు కంట్రోల్ చేసుకుంది. అభ్యర్థుల ఎంపిక విషయంలో స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసుకుని సర్వేల ఆధారంగానే కసరత్తు చేసింది. గెలుపు గుర్రాలకే అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చింది. అధిష్ఠానంలో కొందరు నేతలు, రాష్ట్రంలో అగ్రనేతల వత్తిడి కారణంగా కొన్ని టిక్కెట్లు గెలుపు స్థోమత లేనివారికి ఇవ్వడం వల్ల కొన్నిసీట్లు కోల్పోవాల్సి వచ్చింది. చేయిగుర్తుమీదనే గెలిచే అవకాశాలు ఎక్కువగానే ఉన్నా, అభ్యర్థిత్వాలు బాగా లేనందున పలుసీట్లు ఓడిపోయారు. పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ స్వల్ప సీట్లనే సాధించింది. గ్రామీణ ప్రాంతాల్లో మాత్రమే కాంగ్రెస్‌కు అత్యధిక సీట్లు రావడం వల్లే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. మొత్తంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు దేశవ్యాప్తంగా ఆసక్తిని రేపాయి. మార్పుకావాలి-కాంగ్రెస్ రావాలి అని జనంలోకి వెళ్లినహస్తం పార్టీ పగ్గాలు చేజిక్కించుకుంది. నవంబర్ 30న పోలింగ్ జరగ్గా, డిసెంబర్ 3న ఫలితాలు వచ్చాయి. డిసెంబర్ 7న కొత్త ప్రభుత్వం ఏర్పడింది. అదే రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు12మంది మంత్రులు కొలువు దీరారు. ఆరు గ్యారంటీలు, మార్పు నినాదంతో బరిలోకి దిగిన కాంగ్రెస్ పార్టీ మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధిద్దామని భావించిన గులాబీదళం ఆశలపై నీళ్లు చల్లింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి నుంచి దాదాపు 57 మంది అభ్యర్థులు తొలిసారిగా అసెంబ్లీ ఎన్నికల బరిలోదిగి విజయకేతనం ఎగురవేశారు. ఇదివరకు రాజకీయాలతో అంతగా సంబంధాలు లేకపోయినా తొలి ఎన్నికల్లోనే సత్తా చాటారు. తమకంటే సీనియర్లతో పోటీపడి ఈ ఎన్నికల్లో భారీమెజారిటీతో గెలుపు బావుట ఎగురవేశారు. 2023అసెంబ్లీ ఎన్నికల్లో 119 నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీల నుంచి మొత్తం 33మంది మహిళలు పోటీచేయగా, వారిలో 10మంది మహిళలు గెలిచారు. మొత్తం 119 స్థానాలకుగాను కాంగ్రెస్ పార్టీ 64 సీట్లలో గెలిచి అధికారం కైవసం చేసుకోగా బిఆర్ఎస్39, బిజెపి 8, ఎంఐఎం 7, సిపిఐ ఒకచోట విజయంసాధించాయి. కాంగ్రెస్‌కు 92,35,792 ఓట్లు(39.40 శాతం)రాగా, బిఆర్ఎస్‌కు 87, 53,924ఓట్లు (37.35 శాతం), బిజెపి 32,57,511 ఓట్లు (13.90శాతం), ఎంఐఎం 5,19,379 ఓట్లు(2.22శాతం), నోటాకు 1,71,940(0.73శాతం) ఓట్లు వచ్చాయని కేంద్ర ఎన్ని కల సంఘం తన అధికారిక వెబ్‌సైట్‌లో గణాంకాలను వెల్లడించింది. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్-0.62శాతం, బిఎస్‌పీ-1.37శాతం, సిపిపి-0.34శాతం, సిపిఎం-0.22శాతం, సిపిఐ ఎంల్ పోటీ చేసినప్పటికీ ఏమాత్రం ఓట్లుసాధించలేదు. నోటాకు 0.73శాతం ఓట్లు వచ్చాయి. ఇతరులు 3.84శాతం ఓట్లు సాధించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానందగౌడ్ 85,576 మెజారిటీ సాధించి రాష్ట్రంలో రికార్డు సృష్టించారు. సిఎంగా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఒకచోట ఓటమిపాలవ్వగా మరోచోట గెలిచారు. మంత్రులుగా వ్యవహరించిన వారూకూడా పలువురు ఓటమి పాలయ్యారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత దాదాపు పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్‌కి ఇది తొలి ఓటమి కాగా కాంగ్రెస్ పార్టీ(రాష్ట్రం ఆవిర్భావంత తర్వాత) తొలిసారి అధికారంలోకి వచ్చేసింది. గత ఎన్నికల్లో 88 స్థానాల్లో గెలుపొందిన బిఆర్ఎస్ ఈసారి 39 స్థానాలకే పరిమితమైంది. పలువురు మాజీ మంత్రులు గట్టెక్కినా మునుపటి మెజారిటీ హస్తం అందుకోలేకపోయారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్‌తోపాటు కామారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఆయనకు గజ్వేల్‌లో మరోసారి విజయం అందింది. కానీ కామారెడ్డిలో నిరాశ ఎదురైంది. ఇక్కడ బిజెపి అభ్యర్థి వెంకటరమణారెడ్డి విజయం సాధించారు. కెసిఆర్‌కు రెండో స్థానానికి పరిమితమయ్యారు. ఇదే స్థానం నుంచి పోటీ చేసిన రేవంత్‌రెడ్డి మూడో స్థానంలోనిలిచారు. ఈసారి ఎన్నికల్లో ఆరుగురు మాజీ మంత్రులకు షాక్‌తగిలింది. ఇంద్రకరణ్‌రెడ్డి (నిర్మల్), కొప్పుల ఈశ్వర్(ధర్మపురి), ఎర్రబెల్లి దయాకర్ రావు(పాలకుర్తి), నిరంజన్ రెడ్డి(వనపర్తి), పువ్వాడ అజయ్ కుమార్(ఖమ్మం), శ్రీనివాస్‌గౌడ్ (మహబూబ్‌నగర్) ఓటమి పాలయ్యారు. గత ఎన్నికల్లో కేవలం441ఓట్లతో గట్టెక్కినకొప్పుల ఈశ్వర్ ఈసారిమాత్రం ఓటమినుంచి తప్పించుకోలేకపోయారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 53వేలఓట్లతో గెలుపొందిన ఎర్రబెల్లి దయాకర్‌రావు ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్వినిరెడ్డి చేతిలోఓటమి పాలయ్యారు. గత ఎన్నికల్లో 51వేలఓట్లతో గెలుపొందిన మంత్రి నిరంజన్‌రెడ్డి ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి టి.మేఘారెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు. గత సారి 57వేల మెజారిటీతో గెలుపొందిన శ్రీనివాస్‌గౌడ్‌కాంగ్రెస్ అభ్యర్థియెన్నంశ్రీనివాస్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాక ముందువరకు మంత్రులుగా పనిచేసినకెటిఆర్, హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, గంగుల కమలాకర్ గెలుపొందారు. తలసాని, సబితా ఇంద్రారెడ్డి మెజారిటీలు గతంకంటే మెరుగయ్యాయి. సబిత గతఎన్నికల్లో దాదాపు 9వేలఓట్లతో గెలుపొందగా ఈసారి మెజారిటీ 26వేలకు పెరిగింది. తలసాని గతంలో 30వేల మెజారిటీతో గెలుపొందగా ఈసారి 41వేలఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. సిద్దిపేట నుంచి పోటీ చేసినమంత్రి హరీశ్‌రావు మరోసారి విజయం సాధించారు. గతఎన్నికల్లో 1.18 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందిన ఆయన ఈసారి 82,308 మెజారిటీకి పరిమితమయ్యారు. సిరిసిల్ల నుంచి పోటీచేసినకెటిఆర్ గతంలో 89వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందగా ఈసారి 30 వేలఓట్లకు పరిమితమయ్యారు. మేడ్చల్ నుంచి పోటీచేసిన మల్లారెడ్డి గతఎన్నికల్లో 87వేల ఓట్లతో గెలు పొందగా ఈసారి 33 వేలఓట్ల మెజారిటీతో గెలుపొందారు. గంగుల కమలాకర్ 14వేల ఓట్లతో గెలుపొందగా ఈసారి కేవలం 3,163 ఓట్ల తేడాతో బిజెపి అభ్యర్థి బండి సంజయ్‌పై విజయం సాధించారు. •

మొత్తంగా గతం కంటే ఈసారి కాంగ్రెస్ మెరుపు వేగంతో పనిచేసింది. కొడంగల్ నుంచి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 32,532మెజారిటీతో గెలిచారు. సిఎల్పీ నేత భట్టి విక్రమార్క 35వేల452పైగా మెజారిటీతో గెలిచారు. కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి 54వేల 332 మెజారిటీతో గెలిపారు. ఎమ్మెల్యే శ్రీధర్ బాబు 31వేల380మెజారిటీతో గెలిచారు. సీతక్క33వేల 700 మెజారిటీతో గెలిచారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేంతా మెజారిటీ సాధించడంతో పాటు ప్రముఖులందరనీ గెలుపించుకుంది. కాంగ్రెస్ అంటేనే కుమ్ములాటలే. హస్తం పార్టీలో ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రే... అసమ్మతికి పెట్టింది పేరు అనే పరిస్థితి మారింది. ఏడాది క్రితం జరిగిన మునుగోడు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి డిపాజిట్ గల్లంతు. కానీ ఇప్పుడు డిపాజిట్ల గల్లంతు కాదు ఏకంగా అధికారంలోకి వచ్చింది. తెలంగాణ'హస్త' గతమైంది. గతంలో ప్రభుత్వం ఇచ్చిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, దళితులకు మూడెకరాల భూమి వంటి కీలకహామీల అమలుపై ప్రజలు పెదవి విరుస్తున్న సమయంలో హస్తం పార్టీ సరికొత్త వాగ్దానాలతో ప్రజల ముందుకు వచ్చింది. ఈ విషయంలో కర్ణాటకంలోవిజయవంతమైనఫార్ములానే తెలంగాణలో పునరావృతం చేసింది. అన్ని వర్గాలను ఆకట్టుకునేలాఇచ్చిన ఆరు వాగ్దానాలను అమలు చేస్తామని ప్రజలనుమెప్పించడంలో విజయం సాధించింది. వీటిల్లో మహిళలకు ప్రతినెలా 2.500, రూ.500కే వంట గ్యాస్, ఆర్టీసి బస్సులో ఉచితప్రయాణం ముఖ్యమైనవి. రైతు భరోసా పెంపుతో పాటు కౌలురైతులకు భూమిలేని నిరుపేదలకు రూ.12వేలు ప్రకటించారు. గతంలో తమకు రైతుబంధు అందేది కాదని అసంతృప్తితో ఉన్న ఈవర్గాలను కాంగ్రెస్ ఇచ్చిన హామీ అకట్టుకుంది. దీనికితోడు ఏకకాలంలోరూ.2లక్షలు రైతు రుణమాఫీ చేస్తామని కీలకహామీ ఇచ్చింది. ఇక చేయూత పింఛన్లు రూ.4000కు పెంపు, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10లక్షల వైద్యం, గృహజ్యోతిలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల పథకం, రూ.5లక్షల విలువైన విద్యా భరోసా కార్డు అందించనుంది.

# కన్నడ రగడ..

కర్ణాటక

ఎ.వి.వి ప్రసాద్

కన్నడనాట భాషాపరమైన ఆందోళనలు కొత్త కాకపోయినా, గత వారం తిరిగి చెలరేగి, అవి హింసాత్మకం కావడం ఆందోళన కలిగించే విషయం. వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, ప్రభుత్వ సంస్థలు ఇతర ప్రజావసర కార్యకలాపాలు జరిపే సంస్థల్లో తొలుత కన్నడ భాషలోనే విధిగా ఏ కార్యక్రమమైనా జరగాలనీ, ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ కన్నడ భాషలోనే ఉండాలనీ, వ్యాపార సంస్థలపై బోర్డులు కన్నడంలోనే ఉండాలనీ అన్నిరకాల విద్యా సంస్థల్లో కన్నడం విధిగా బోధించాలనేడిమాండ్లు ఎప్పటి నుంచో ఉన్నాయి. ఎన్నో ఉద్యమ సంఘాలు బయల్దేరాయి. ఎన్నో ఆందోళనలు జరిపాయి. కానీ ఈ విధంగా హింసాకాండ జరగలేదు. గత బుధ, గురువారాలలో బెంగళూరు, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలలో భాషాభిమానులు ఆందోళనలు జరిపి కొన్నిచోట్ల హింసాకాండకు పాల్పడడంతో పోలీసులు లాఠీచార్జీ కూడా జరపవలసి వచ్చింది. కొన్నివేల మందిని అరెస్టుచేశారు కూడా. బోర్డులపై కన్నడ భాష60శాతం తప్పక కనిపించాలనీ, మిగిలిన 40శాతం ఇతర భాషలు ఉండవచ్చనీ అంటూ దాని అమలుకు సిద్ధరామయ్య ప్రభుత్వం ఆదేశాలు కూడా ఇచ్చింది. వచ్చే ఫిబ్రవరి 28నుంచి ఈ ఆదేశాలు అమలు జరిగేలా చర్యలు తీసుకొంది. అయితే ఈలోగా 'కర్ణాటక రక్షణ వేదిక' అనే సంస్థ పెద్దఎత్తున ఆందోళనలు ప్రారంభించడంతో గతవారమంతా రాష్ట్రంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ప్రభుత్వ ఉత్తర్వులు అస్పష్టంగా ఉన్నాయనీ, 60 శాతాన్ని అంచనా వేయడం కష్టమనీ అంటోంది. 40శాతం ఇతర భాషలకు అనుమతిస్తే ఆ భాషలోని అక్షరాలే పెద్దవిగా చేసి చూపుతారనీ, కన్నడంలో 60శాతం ఉన్నా ఆ అక్షరాలు చిన్నవిగా చూపుతారనీ, దీనివల్ల కన్నడ భాషా పరిరక్షణ సాధ్యం కాదనీ ఆసంస్థ నాయకులు అంటున్నారు. అయితే ఆ వాదన సబబేనా అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. బెంగళూరు మహానగరంలో పరిస్థితివేరు, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల పరిస్థితి వేరు. గ్రామీణ వాతావరణంలోగాని, సెమి అర్బన్ ప్రాంతాలలో గాని కన్నడ భాషలోనే అన్నీ కనిపిస్తాయి. సమస్య అంతా బెంగళూరు, మైసూరు నగరాలతోనే. ముఖ్యంగా బెంగళూరులో దేశంలోని అన్ని ప్రాంతాల వారు, అన్ని భాషల వారు ఉంటారు. ఉద్యోగాలు, వ్యాపారాలు, ఉన్నత చదువుల కోసం బెంగళూరులో ఉండే ఇతర రాష్ట్రాల వారిసంఖ్య అధికమే. వారి లో తెలుగువారు చాలా ఎక్కువ. బెంగళూరులో కన్నడిగులు 45 శాతం ఉండగా, తెలుగువారు 30 శాతం, తమిళులు, మలయాళీలు, హిందీ, గుజరాతీలు మరో 25 శాతం ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. తెలుగువారి తర్వాత తమిళులు ఎక్కువ. అందుకే బోర్డులపై 60శాతం కన్నడం లో ఉండవచ్చని ప్రభు త్వం పేర్కొంది. బోర్డులు పూర్తిగా కన్నడంలో ఉంటే తెలుగువారు అర్థం చేసుకోవచ్చుగాని ఇతర భాషల వారికి ఏమీ తెలియదు. తెలుగు, కన్నడం మధ్య లిపిలో చాలా సారుప్య తలున్నాయి. ఈ రెండు భాషలు అక్కచెల్లెళ్లని కూడా అంటారు. ద్రావిడ భాషా కుటుంబంలో తమిళం, మలయాళం మధ్య మళ్లీ అటువంటి పోలికలు ఎక్కువ. మలయాళంలోను, తెలుగు భాషలోను సంస్కృ తం ప్రభావం ఎక్కువైతే, కన్నడం, తమిళంలో వాటి నుడికారమే ఎక్కువ. ఇవన్నీ భాషాపర మైన అంశాలు. అవి అలా ఉంచితే ప్రస్తుత సమస్య పూర్తిగా కన్నడంలోనే బోర్డులు ఉండా లనేది కనుక అంతవరకే చూద్దాం. పూర్తిగా కన్నడ భాషలోనే ఉంటే హఠాత్తుగా రైల్వేస్టేషన్ లోనో, బస్టాండులోనో దిగిన ప్రయాణికులు కనీసం ఎటువెళ్లాలో కూడా తెలియక అయో మయంలో పడతారు. వారికి ఏం చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. ముఖ్యంగా ఉత్తరాదివారు, విదేశీయులు ఎక్కువ అసౌకర్యా నికి గురవుతారు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న సమయంలో ఈ విధమైన కంచెలు పెంచితే రాష్ట్రాన్ని ఆర్థికంగా కూడా అది నష్టపరిచే పరిస్థితి ఏర్పడుతుంది. ఎవరి భాషను వారు రక్షించుకోవలసిందే. అది ఎంతో అవసరం కూడా. కానీ అనేక భాషల వారు తిరిగే ప్రదేశాలలో ఒకే భాషలో కార్యకలాపాలు జరగాలంటేనే సమస్యలు ఉత్పన్నమవుతాయి. అందుకే ప్రభు త్వం 60 శాతం పద్ధతిని నిర్ణయించి ఉండ వచ్చు. జాగ్రత్తగా పరిశీలిస్తే అది సమంజసమే అనిపిస్తుంది. కానీ 'కరవే' సభ్యులు, కార్యకర్తలు బోర్డులు పూర్తిగా కన్నడంలోనే ఉండాలంటూ బెంగళూరు నగరంలోని ప్రధాన ప్రాంతాలైన ఎంజిరోడ్, బ్రిగేడ్‌రోడ్, చామరాజపేట, చిక్‌పేట, మెజస్టిక్ మరికొన్ని చోట్ల సృష్టించిన బీభత్సం చూస్తే ఎంతో ఆందోళన కలుగుతుంది. కెంపె గౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలోను, ఎల క్ట్రానిక్ సిటీ ప్రాంతంలో కూడా ఆందోళన కారు లు విధ్వంసకాండకు పాల్పడ్డారు. ఇంగ్లీషులోను, ఇతర భాషల్లోను ఉన్న బోర్డులను కూల్చివేసి దగ్ధం చేశారు. వారి ఆందోళనలు చూసి హోటళ్లు, దుకాణాలు, కార్యాలయాలను మూసివేశారు. వారు సహేతుకంగా ఆలోచించి ఉంటే ఇటువంటి పరిస్థితి రాదనే అనిపిస్తుంది. గతంలో 50:50 నిష్పత్తిలో కన్నడ, ఇతర భాషలు ఉండవచ్చనే ఆదేశాలున్నాయి. కానీ వ్యాపార సంస్థలు ఆ నిబంధనలను సరిగా పాటించకపోవడం వల్లనే తాజా ఆందోళనలకు కారణమని కూడా చెప్పవచ్చు. కన్నడ భాష విస్తృత అభివృద్ధి చట్టం (2022) సెక్షన్ 17ను సవరించి కన్నడ భాష పరిరక్షణకు గట్టి చర్యలు తీసుకొంటున్నామనీ, 60:40 విధానం అమలు జరపడానికి తాము కట్టుబడి ఉన్నామనీ ముఖ్యమంత్రి సిద్దరామయ్య అంటున్నారు. అదిసరైన విధానమే అనిపిస్తుంది. అనేక భాషలు, సంస్కృతులు పరిఢవిల్లుతున్న మహానగరంలో కన్నడానికి ప్రథమ ప్రాధాన్యమిస్తున్నారనే, ఇతర భాషలను కూడా సముచిత రీతిలో గౌరవిస్తే అది నగర, రాష్ట్రాభివృద్ధికి మరింత దోహదం చేస్తుంది. ఆందోళనకారులు ఈ విషయం గ్రహించాలి. ఉద్రిక్తతలు పెరిగే పరిస్థితులు కల్పించకూడదు కదా! •



బోర్డుల తొలగింపు

# పుతిన్‌కు చెమటలు పట్టిస్తున్న 'నవాల్నీ'!

రష్యా

గన్ని మోహన్

అలెక్సీ నవాల్నీ ఈపేరు ప్రపంచ దేశాలన్నింటికీ అపరిచితమైన పేరు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు వ్యతిరేకంగా తన బాణి, వాణిని వినిపించిన నాయకుడు. న్యాయవాది. పౌరహక్కుల నాయకుడుగా రష్యాకు మిత్రదేశాలే కాకుండా శత్రుదేశాలు సైతం ఆయన్ను గౌరవిస్తాయి. పుతిన్ వ్యతిరేక చర్యలను అడుగడుగునా వ్యతిరేకించి ఇపుడు అధ్యక్షుడికి కంటిలో నలుసుగా తయారయ్యాడని ఇప్పటికీ పుతిన్ అనుయాయులు విశ్వసిస్తారు. రష్యాలో ఉగ్రవాదాన్ని ప్రోత్స హిస్తున్నారని, హింసాత్మక చర్యలను రెచ్చగొడుతున్నారని చెపుతూ విదేశాల్లో ఆశ్రయం పొందుతున్న నవాల్ని రష్యా ఎయిర్‌పోర్టులో దిగిన వెంటనే ఆయన్ను అరెస్టుచేసి వివిధ సెక్షన్లు, రాజద్రోహం నేరాల కింద విచారణ జరిపి తొమ్మిదేళ్లపాటు జైలుశిక్ష విధించారు. ఆ తర్వాత పెరోల్ నిబంధనలు ఉల్లంఘించారని మళ్లీ జైలుశిక్షను పెంచారు. వచ్చే మార్చిలో ఇప్పుడు రష్యా అధ్యక్ష ఎన్నికలు జరగనున్నందున నవాల్నీ ఉనికి మళ్లీ తనకు ప్రతిబంధకం అవుతుందనుకున్నారో ఏమో కానీ పుతిన్ సర్కారు మళ్లీ ఆయన్ను అతిదూరంగా ఉన్న, దుర్భేద్యమైన జైలుకు తరలించారు. అక్కడ అత్యంత తీవ్రస్థాయి నేరాలున్న ఖైదీలను మాత్రమే ఉంచుతారు. అలాంటి జైలుకు అలెక్సీని తరలించారంటే భవిష్యత్తు ఎన్నికలకునవాల్నీ తనకు సుతరాము అడ్డంకి కాకూడదన్న లక్ష్యం తోనే పుతిన్ చేసారన్నది నిర్వివాదాంశం. వాస్తవానికి పుతిన్‌కు వ్యతిరేకంగా గళం విప్పిన నాయకులు అందరూ జైలుపాలు కావడమో లేక అదృశ్యం కావడమో జరిగిన సంఘటనలకో కొల్లలు. ఇటీవలే ఉక్రెయిన్‌పై యుద్ధం నెరపిన వాగ్నార్‌చీఫ్ యెవగిని ప్రిగోజిన్ మరణం కూడా ఇదే కోవకు చెందిందని ఇప్పటికీ పుతిన్ ప్రత్య ర్థులు నమ్ముతుంటారు. ఏది ఎలా ఉన్నా ఒక్క నవాల్నీ తప్ప ఇప్పుడు రష్యా అధ్యక్షుడి చర్య లను నిరసించే గట్టి నాయకులు లేరు. ఇప్పుడు ఆ నవాల్నిని సైతం జనబాహుళ్యానికి దూరంగా ఉన్న సైబీరియా కాలనీకి తరలించారు. అక్కడే నిర్బంధించి ఉంచారు. ఈనెల ఆరవ తేదీనుంచి నవాల్నీ తమకు అందుబాటులోకి రాలేదని ఆయన తరపున న్యాయవాదులు, బంధువులు, మిత్రులు చెపుతున్నారు. ఎట్టకేలకు ఆయన ఆచూకీని గుర్తించి వెలుగులోకి తీసుకురావడంతో ఇపుడు అలెక్సీకి కొంతవరకైనా భద్రత ఏర్పడిం దని ఆయన మిత్రులు పేర్కొంటుండటం చూస్తే పుతిన్‌నుంచే నవాల్నీకి ఎక్కువ ముప్పు పొంచి ఉందని తెలుస్తోంది. 2021 నుంచి నవాల్నీ జైలులో ఉన్నారు. ఇప్పటివరకూ ఉన్న కలోని యల్ జైలునుంచి తరలించి ఉత్తర రష్యాలోని యామెలో నెనెట్స్ జిల్లాలోని ఖార్ప్‌ఔకె-3 పీనల్ కాలనీకి తరలించారని ఆయన అనుయాయులు చెపుతున్నారు. అంతకుముందు అలెక్సీని తూర్పు మాస్కోకు 235 కిలోమీటర్ల దూరంలోని మఎలెఖోవోలో ఉంచారు. పొలార్ వోల్ఫ్ కాలనీగా పేరున్న కొత్తజైలుకు నవాల్నిని తరలించడాన్ని చూస్తే ఆయన్ను ఒంటరి చేసి సాధ్యమైనంతగా నవాల్నీ జీవితాన్ని దుర్భ రంగా మార్చాలని రష్యా ప్రభుత్వం ప్రయత్ని స్తోందని ఆయన ఆయన సన్నిహితులు చేస్తున్న వాదనలకు ఇపుడు నవాల్ని ఉన్న పరిస్థితి మరింత బలం చేకూరుస్తోంది. అవినీతికి వ్యతి రేకంగాను, రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు వ్యతి రేకంగా ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు నిర్వహిం చారు. రష్యాలో అవినీతిపై అలుపెరగని పోరాటంచేసిన నవాల్ని రష్యా ఆఫ్‌ది ఫ్యూచర్ పార్టీని కూడా స్థాపించారు. అవినీతి వ్యతిరేక వేదికను ఏర్పాటుచేసి దేశవ్యాప్తంగా లక్షలాది మందిని కూడగట్టుకో గలిగారు. సోషల్ మీడి యాలో కూడా ఆయనకు 70లక్షలమందికిపైగా అభిమానులున్నారు. ప్రపంచదేశాల్లో ఆయన వాణిని వినేందుకు కోట్లాదిమంది ఆసక్తి చూపిస్తారు. కేవలం రష్యాలోనే కాకుండా ఇతర దేశాల్లోకూడా అభిమానులు కూడగట్టుకున్నారు. మొత్తంగా చూస్తే ఆయన రచనలు ఆయన వ్యాసాలను 140 కోట్లమందికిపైగా పాఠకులు న్నారన్నది పరిశీలకుల అంచనా. అందువల్లననేమో పుతిన్‌కు నవాల్ని అంటేనే గిట్టని పరిస్థితి ఎదురవుతోంది. కేవలం రెండున్నరేళ్ల జైలుశిక్ష తర్వాత ఏకంగా ఈ ఆగస్టులో పెరోల్ నిబంధనలు ఉల్లంఘించారని, యువతను రెచ్చగొడుతున్నారని, ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం చేస్తున్నారన్న అభియోగాలపై ఏకంగా 19 ఏళ్ల జైలు శిక్షను విధించారు. దీన్ని బట్టిచూస్తే నవాల్నికి 2038 వరకూ జైలు నుంచి విముక్తి అయ్యే పరిస్థితి లేదు. విదేశాల్లో ఉండగానే నవాల్నిని మట్టుబెట్టేందుకు ఆయనపై విష ప్రయోగం జరిగిందని అప్పట్లో వినవచ్చింది. బెర్లిన్ ఆసుపత్రిలో ఆయనకు చికిత్స జరిపించారని, ప్రభుత్వ ఏజెంట్లే ఈదురాగతానికి పాల్పడ్డారని అప్పట్లో పుతిన్ వ్యతిరేకులు విస్తృత ప్రచారం చేసారు. ఇపుడు వచ్చే మార్చిలో ఎన్నికలు జరుగుతున్నందున నవాల్ని గాలిసైతం సోకకుండా పుతిన్ జాగ్రత్తలు తీసుకుంటున్నారని ఆయన వ్యతిరేకులు చేస్తున్న ప్రచారాన్నికి తగ్గట్లుగానే అలెక్సీని రష్యాకు దూరంగా ఉన్న కఠోరమైన పీనల్ కాలనీకి తరలించారు. అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేసేందుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ తరహాలోనే రష్యా అధ్యక్షుడు పుతిన్ సైతం రాజ్యాంగ సవరణలు తెచ్చి మరో రెండు పర్యాయాలు పోటీచేసేందుకు వెలుసుబాటు కల్పించుకున్నారు. ఈప్రకారంచూస్తే మరో రెండుసార్లు అంటే 12 ఏళ్లపాటు ఆయన అధికారంలో కొనసాగే వీలుంటుంది. ఉక్రెయిన్ యుద్ధప్రభావం, అమెరికా ఇతర పాశ్చాత్యదేశాల ఆంక్షల మధ్య మొండి ధైర్యంతో కొనసాగుతున్న పుతిన్ ఇపుడు తన ప్రత్యర్థుల ఏరివేత కార్యాచరణలో తలమునకలయ్యారన్నది నవాల్ని తరలింపును బట్టి తెలుస్తోంది. అదేకొనసాగితే రష్యాలో ఇక ప్రతిపక్ష నాయకులకు నూకలు చెల్లినట్లేనని చెప్పకతప్పదు. •



అలెక్సీ నవాల్ని

# భద్రతా ప్రమాణాలు మెరుగుపడితేనే ప్రమాదాల నివారణ

డాక్టర్ నీలం సంపత్

నూట నలభై కోట్ల దేశ జనాభా, అందులో భాగంగా దాదాపు నాలుగు కోట్ల రాష్ట్ర జనాభా ప్రయాణ అవసరాలతోపాటు, సదరుజనాభా విద్య, వైద్య, ఆరోగ్య, వ్యవసాయ, పరిశ్రమ, వ్యాపార, సేవల తదితర రంగాల దైనందిన అవసరాలను తీర్చే బాధ్యతను నిర్వర్తించే అన్ని రకాల వస్తు, సేవలనూ, వాటిని ఉత్పత్తి చేసే వినిమయం చేసే వివిధరకాల ఉద్యోగులను దేశంలోని, రాష్ట్రంలోని ఒక ప్రాంతం నుండి మరోప్రాంతానికి చేరవేసే మెజార్టీ బాధ్యతను నిర్వర్తిస్తున్నది నిర్ద్వంద్వంగా రోడ్డు రవాణా రంగమేనని చెప్పకతప్పదు. ఈ నేపథ్యంలో దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలకు రోడ్డు రవాణాశాఖయే వెన్నెముకగా కొనసాగుతున్న వైనం బహిరంగ రహస్యమే. పెరుగుతున్న జనాభా, వారి అవసరాల దృష్ట్యా పెరుగుతున్న రహదారుల విస్తీర్ణత ఫలితంగా ఇబ్బడి ముబ్బడిగా కోట్ల సంఖ్యలో ఉత్పత్తియే సదరు రహదారులపై తిరుగుతున్న వివిధ రకాల వాహనాల ఉధృతి మూలాన గతేడాది నాలుగు లక్షల అరవై వేల రోడ్ల ప్రమాదాలు జరగడం అందులో ఒక లక్షాడెబ్బై వేల మంది ప్రాణాలు కోల్పోయిన వైనాన్ని జాతీయ నేరగణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. రహదారుల నిర్మాణంలో లోపాల మూలంగా అక్కడక్కడా ఏర్పడుతున్న బ్లాక్‌స్పాట్లు, ప్రమాదాలను నిలువరించలేని వాహనాల తయారీ, సిబ్బంది కొరతతో సదరు వాహనాల ఫిట్‌నెస్‌పై ఫోకస్ పెట్టకపోవడం, మారుతున్న వాహనాల ఫీచర్స్‌కి అనుగుణంగా డ్రైవర్లకు అవసరమైన పునశ్చరణ శిక్షణ ఇవ్వకపోవడం, వాహన చోదకులు మద్యం మత్తులో మితిమీరిన వేగంతో వాహనాలను నడపడం, నిద్రమత్తులో అలసటగా ఉన్నా విశ్రాంతి తీసుకోకుండా డ్రైవింగ్ చేయడం, లైసెన్సులను జారీ చేసేవిధానంలో అవినీతి ఫలితంగా ప్రాథమిక డ్రైవింగ్ నైపుణ్యాలు లేనివ్యక్తులు డ్రైవర్లుగా మరాడం, పొగమంచు, చీకటి లాంటి ప్రమాదాకర వాతావరణంలో వాహనాలను నడపడంతోపాటు ట్రాఫిక్ నిబంధనలను బేఖాతర్ చేస్తున్న రోడ్డు యూజర్ల ప్రవర్తన కూడా గంపగుత్తగా మెజార్టీ రోడ్డు ప్రమాదాలకు మూలంగా మారుతుండడం బాధాకరం. ఏతావాతా తేలేదేమిటంటే ఎనభైశాతం రహదారి ప్రమాదాలకు కారణం మానవ తప్పిదాలేనని చెప్పకతప్పదు. ఐక్యరాజ్య సమితి సూచనలప్రకారం ప్రపంచస్థాయిలో వివిధ దేశాలలో రోడ్డు ప్రమాదాలపై జరిపిన అధ్యయనాల ద్వారా ఇంజినీరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎడ్యుకేషన్, ఎమర్జెన్సీ, మెడికల్ కేర్ లే కీలకాంశాలుగా గుర్తించిన ప్రపంచ బ్యాంకు సదరు విధానాలను ఉత్తమ విధానాలుగా అన్ని దేశాలు ఆచరణలో పెట్టాలని ఆదేశాలనివ్వడం గమనార్హం. అందులో భాగంగా మనదేశం 2014వ సంవత్సరంలోనే మోర్త్ నేతృత్వంలో పదమూడు రాష్ట్రాల్లోపదమూడు రోడ్‌సేఫ్టీ కారిడార్లలోసదరు ఉత్తమ విధానాలను ఆచరణలో పెట్టే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. కేరళ రాష్ట్రంలోని శబరిమల రోడ్ కారిడార్‌తోపాటు మన తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్, బీజాపూర్ కారిడార్‌లు సైతంఅందులో చేర్చబడడంతోపాటు సదరు ప్రయోగాత్మక ప్రాజెక్టుల్లో అబ్బురపరిచే ఫలితాలను సాధించడం అభినందనీయం. అయితే సదరు రాష్ట్రాల్లోని 13రోడ్ సేఫ్టీ కారిడార్‌లు మినహా మిగిలిన ప్రాంతాలలో రహదారి ప్రమాదాలను ఆశించిన స్థాయిలో అరికట్టలేకపోతున్న సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. అవస్థాపనా సౌకర్యాల లేమితో, పోలీస్, రవాణాశాఖ సిబ్బందికొరతతో మంచి రోడ్ సేఫ్టీ పాలసీకి వెన్నెముకగా భావించే ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం రహదారి భద్రత నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా రోడ్ యూజర్ల ప్రవర్తనను కట్టడి చేయలేకపోతుందనే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. కోట్ల సంఖ్యలో వివిధ రకాలైన రహదారులపైన తిరగాడుతున్న వాహన చోదకులలో సిబ్బందికొరతతో తొంభైశాతంమంది ఎన్‌ఫోర్స్‌మెంట్ వలలో చిక్కకుండా తప్పించుకుంటున్న వైనం బహిరంగ రహస్యమే. ఇక ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ వలలో చిక్కుతున్న అతితక్కువ శాతం వాహన చోదకులు సైతం ఏళ్లకేళ్లు గడిచినా తమ వాహనాలపై ప్రభుత్వం విధించిన ఛలాన్లను చెల్లించకపోవడం, అందులో రాష్ట్రంలో కార్యనిర్వాహక వ్యవస్థకు వెన్నెముకగా



కొనసాగుతున్న ఐఎయస్, ఐపియస్ అధికారులు కూడా ఉండడం దురదృష్టకరంగా భావించకతప్పదు. ఈ నేపథ్యంలో వాహనదారులు తమపై విధించబడుతున్న చలాన్లను చెల్లించాల్సిన బాధ్యతను బేఖాతర్ చేయడం, మరోవైపు వాహనదారుల నుండి చలాన్లను ముక్కుపిండి వసూలు చేసేశక్తి ప్రభుత్వ యంత్రాంగానికి లేకపోవడం శోచనీయమే. ఫలితంగా ఏ యేటికా యేడు పెండింగ్ చలానాలు గుట్టలు, గుట్టలుగా పెరిగిపోతున్నాయి. ఆర్థిక వనరుతల కొరతతో సతమతమవుతున్న ప్రభుత్వాలు పెండింగ్‌చలానాల చెల్లింపులో వాహనదారులకు భారీ రాయితీలను ప్రకటించి తద్వారా తమ రాబడిని పెంచుకోవడానికి చేసే ప్రయత్నం చేయడం తెలంగాణ రాష్ట్రంలోఇది రెండోసారి. గతేడాది తెరాస ప్రభుత్వం సైతం ఈ ప్యాకేజీలతో కోట్ల రూపాయల రాబడిని పోగు చేసుకున్న వైనంబహిరంగ రహస్యమే. అయితే భిన్నమైన కారణాలతో ప్రభుత్వం తీసుకున్న ఈచర్య ఓ కొత్త చర్చకు తెరదీస్తుందని చెప్పకతప్పదు. నిజానికి సైద్ధాంతికంగా ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిపై ప్రభుత్వం విధించే జరిమానాలు నిబంధనలు ఉల్లంఘిస్తూ రహదారి ప్రమాదాలకు కారకులవుతున్న వాహనచోదకులలో మానసిక పరివర్తనకు దోహదపడి ఉల్లంఘనలు తగ్గి తద్వారా రోడ్డు ప్రమాదాలు సైతం గణనీయంగా తగ్గాలి. కాని ఆచరణలో పెండింగ్ ట్రాఫిక్‌చలానాల చెల్లింపునకు సంబంధించి ప్రభుత్వాలుతీసుకునే భారీరాయితీల ప్యాకేజీలతో పెనాల్టీల తక్షణ చెల్లింపునకు పూనుకునే మంచి అలవాటు గలిగిన వాహన చోదకులు సైతంసదరు పెనాల్టీలను ఓయేడాది రెండేళ్లపాటు చెల్లించకపోతే తొంభైశాతం రాయితీ పొందవచ్చునని భావించేలా వారి ఆలోచన సరళిని మార్చే ప్రమాదముందని రవాణా రంగ నిపుణులు అనుకుంటున్నారు. ఎందుకంటే ఏళ్లకేళ్లుగా జరిమానాలను కట్టనివారు కళ్లుచెదిరే డిస్కౌంట్లతో జరిమానాల బారినుండి బయటపడుతుంటే సరైన సమయంలో జరిమానాలు చెల్లించిన మేమెందుకు శిక్షించబడాలనే భావన వారిలో కలగడం మానవ సహజమే కదా! నిజానికి రహదారులపై ప్రమాదాలు తగ్గాలంటే వాటిపై వివిధ హోదాలలో సంచరించే రోడ్డు యూజర్ల ప్రవర్తనలో గణనీయమైన మార్పురావాలి. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారికి జరిమానాల చెల్లింపులో భారీ రాయితీలు ఇవ్వడం చట్టాలను ఉల్లంఘించే వారిని అందలమెక్కించడమే కాకుండా చట్టాల పనితీరు ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం లేకపోలేదు. వాహన చోదకుల నుంచి వాహన చోదకులుగా మార్చడానికి ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారిపై అనివార్యంగా జరిమానాలను విధించి అమలు పరచడంతోపాటు అవసరమైతే వారి డ్రైవింగ్ లైసెన్సుల రద్దు లాంటి కఠినమైన శిక్షలను అమలుపరచాలి. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు పాఠశాలస్థాయి నుండేపాఠ్యప్రణాళికలో ట్రాఫిక్ నిబంధనలను చేర్చాలి. గతంలో ఈదేశ సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలకు అనుగుణంగా రహదారి ప్రమాదాల నివారణ కోసం మోర్త్ మార్గదర్శకాల ప్రకారంవివిధ స్టేక్ హోల్డర్లతో రాష్ట్ర, జిల్లా, మున్సిపల్ స్థాయి రహదారి భద్రత కమిటీలను ఏర్పాటు చేయడంతోపాటు అత్యంత క్రియాశీలకంగా సదరు కమిటీలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలి. అలా చేసినప్పుడే ఈ దేశ రహదారులపై ఘోర రోడ్డు ప్రమాదాల రూపంలో జరుగుతున్న మారణహోమానికి అడ్డుకట్టవేయ గలుగుతాం. మరోవైపు అప్రకటిత యుద్ధం రూపంలో యేటా లక్షల సంఖ్యలో రహదారులపై జరుగుతున్న జనహననం నివారించబడుతుంది. వేలాది కోట్ల రూపాయల ఈ దేశ సంపద ప్రమాదాల బారినపడి విధ్వంసానికి గురి కాకుండా కాపాడబడుతుంది. రహదారి ప్రమాదాల నివారణ కోసం ప్రపంచ బ్యాంక్ సమకూరుస్తున్న నిధులతో అధిక శాతాన్ని ప్రభుత్వాలు కేవలం రహదారుల నిర్మాణం కోసమే అలా కాకుండా అందులో సముచిత మొత్తాన్ని రహదారి భద్రత పట్ల ప్రజల్లో చైతన్యాన్ని కలిగించడానికి అవసరమైన అవగాహన తరగతులను నిర్వహిస్తూ, రహదారి ప్రమాదాలనివారణ కోసం ఎంతో చిత్తశుద్ధితో కృషిచేస్తున్న యన్.జి.ఓలకు కేటాయిస్తూ అందులో వాటిని భాగస్వాములుగా మార్చడం ద్వారా ట్రాఫిక్ నియమాలను త్రికరణ శుద్ధిగా పాటించడం ద్వారా భద్రతతో కూడిన రహదారుల ప్రయాణానికి తెర దీయాలి. రహదారి ప్రమాదాల నివారణ కోసం పత్రికలూ, ప్రసార సాధనాలతో మమేకమై విస్తృతమైన రహదారి భద్రత ఉద్యమాన్ని నిర్మించగలిగినప్పుడే రహదారి ప్రమాదాలు గణనీయంగా తగ్గి ఈ దేశం, రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తాయని చెప్పక తప్పదు. •

# అంతరిక్షంలో ఇస్రో సరికొత్త విన్యాసం



శ్రీహరికోటలో ప్రయోగానికి సిద్ధంగా పిఎస్ఎల్వి సి-58 రాకెట్

**శ్రీహరికోట (తడ), డిసెంబర్ 30 ప్రభాతవార్త:** అంతరిక్ష ప్రయోగాల పరంపరలో భారత శాస్త్రవేత్తలు మరో సరికొత్త విన్యాసానికి శ్రీకారం చుట్టనున్నారు. జనవరి 1న ప్రయోగిస్తున్న పిఎస్ఎల్వి సి-58 రాకెట్ అత్యంత కీలకమైనది క్లిష్టమైనదిగా శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఈ రాకెట్ ద్వారా 469 కిలోల బరువు ఉన్న ఎక్స్‌పో శాట్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలో ప్రవేశపెట్టడమే కాకుండా ఆ తర్వాత కొన్ని ఎక్స్‌పెరిమెంటల్ ప్రయోగాలు చేస్తున్నారు. ఇవి ఇస్రోకు కొత్త కాకపోయినా ఈ సారి సరికొత్తగా ఉంటున్నాయి. భూమి నుంచి 650 కిలోమీటర్ల ఎత్తులో ఎక్స్‌పో శాట్ ఉపగ్రహాన్ని విడిచిపెట్టిన తర్వాత రాకెట్‌లోని నాలుగవ ద్రవ ఇంధన దశ క్రమేణా కిందికి దిగి మరో ప్రత్యేక ఆర్బిట్‌ను ఏర్పాటు చేసుకుంటుంది. ఇందులో పిఎస్ఎల్వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్-3ని ప్రత్యేకంగా శాస్త్రవేత్తలు కొన్ని రోజులు పనిచేసేలా ప్రత్యేక కక్ష్యను ఏర్పాటు చేస్తున్నారు. గతంలో ఇటువంటి మాడ్యూల్‌లో ఒక ఉపగ్రహం చేరి కొన్నిరోజులు పనిచేసిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఈ సారి ఏకంగా 10 పేలోడ్లను ఇందులో అమర్చారు. 650 కిలోమీటర్ల అంతరిక్ష కక్ష్య నుంచి క్రమేణా కిందికి దిగి 350 కిలోమీటర్ల భూమి నుంచి ఎత్తులో ఏర్పాటు కానున్న ఈ కృత్రిమ ఆర్బిట్‌ను ఈ 10 పేలోడ్లు పనిచేసే అవకాశం ఉంది. అంతరిక్ష వ్యర్థాలను తప్పించడానికి ఆర్బిట్‌ను కిందికి మార్చడం ఒక కారణం కాగా, ఈ 10 పేలోడ్లు భూమికి అత్యంత తక్కువ ఎత్తులో నుంచి తమ పనితనాన్ని చూపించడానికి అవకాశం దొరుకుతుంది. ఈ పేలోడ్లు ఒక విధంగా నానో శాటిలైట్ల తరహాలో అతి చిన్నవిగా రూపొందించి ఉన్నారు. ఇందులో ఇస్రోకు సంబంధించిన వివిఎస్ఎస్‌సి

## రాకెట్ ప్రయోగం తర్వాత కక్ష్యలు మార్చుకుంటూ ప్రయాణం

### శ్రీహరికోటలో నేటి నుంచి కౌంట్‌డౌన్

రెండింటిని టిఆర్ఎల్ ఒక దానిని రూపొందించింది. ప్రముఖ ప్రైవేటు సంస్థ ధ్రువ స్పేస్ ఏజన్సీ కూడా మరో పేలోడ్‌ను రూపొందించింది. విభిన్న తరహా పేలోడ్లను కొన్ని ఏజన్సీలు రూపొందించాయి. వీటిలో ఎల్‌బిఎస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమన్ ఏజన్సీ తయారు చేసిన ఉమన్ ఇంజనీర్డ్ శాటిలైట్ కూడా ఉంది. డబ్ల్యుఇ శాట్‌గా పలవబడే ఈ శాటిలైట్ నిర్మాణంలో మహిళలు ఎక్కువగా పాలుపంచుకున్నట్లు సమాచారం.

**నేటి ఉదయం నుంచి షార్‌లో కౌంట్‌డౌన్**

పిఎస్ఎల్వి సి-58 రాకెట్ ప్రయోగానికి సంబంధించి ఆదివారం ఉదయం 8.10 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించనున్నారు. రాకెట్‌లోని రెండు, నాలుగవ దశలలో ద్రవ ఇంధనాన్ని నింపడం, మిగిలిన ఎలక్ట్రానికల్, ఎలక్ట్రికల్ వ్యవస్థలను సరిచూసుకుంటూ 25 గంటల తర్వాత రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు. శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పిఎస్ఎల్వి సి-58ని ప్రయోగిస్తున్నారు. శనివారం కీలకమైన ఎంఆర్ఆర్, ఎల్ఎబి సమావేశాలు ముగించారు. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్ తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.



## ఉజ్వల లబ్దిదారు ఇంటికి వెళ్లి తేనీరు సేవించిన ప్రధాని మోడీ

**అయోధ్య, డిసెంబరు 30:** శ్రీరామజన్మభూమిలో అదునాతన రైల్వేస్టేషన్‌లోపాటు కొత్తగా నిర్మించిన ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రధానిమోడీ ఆకస్మికంగా ఒక టీస్టాల్ యజమాని ఇంటికి వెళ్లి అక్కడ తేనీరు సేవించారు. ప్రధాని ఉజ్వలస్కీమ్ పథకం కింద సిలిండర్లు పొందిన లబ్దిదారు కావడంతో ఆమె ఇంటికి వెళ్లి ప్రత్యేకించి ఆ కుటుంబ పరిస్థితులను వాకబుచేసారు. గ్రామీణ ప్రాంత మహిళలకు పిడకలు, కలప, బొగ్గు వినియోగించకుండా వారిలో స్వావలంబన తెచ్చేందుకు వీలుగా ప్రధాని ఉజ్వల స్కీం ఏర్పాటు చేసారు. అయోధ్యలోని ఇరుకు రోడ్లలో వెళుతూనే ప్రధాని ఈ మహిళ ఇంటికి వెళ్లి తేనీరు సేవించడంతో ఆకుటుంబం ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయింది. అనంతరం అక్కడినుంచి బయటకు వచ్చిన మోడీ తనకోసం వచ్చిన భారీ జనాన్ని ఉద్దేశించి అభివాదంచేసారు. ఈసందర్భంగానే ఒక బాలుడు వేసిన పెయింటింగ్‌ను చూసి ముచ్చటపడిన ప్రధాని ఆ పెయింటింగ్‌పై తన సంతకంచేసి ఇచ్చారు.

## ఇంజనీర్‌పై దాడి చేసిన టెస్లా రోబో!

**వాషింగ్‌టన్, డిసెంబరు 30:** టెక్నాలజీ మారిపోతోంది. గతంలో మనుషులు చేసిన పనులన్నీ ఇప్పుడు మెషిన్లు, రోబోలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చేస్తున్నాయి. ఈ క్రమంలో మనుషులకు శారీరక పని తగ్గి మానసిక ఒత్తిడి పెరిగింది. ఈ టెక్నాలజీయే మన కొంప ముంచుతుంది. తాజాగా ఓ రోబోచేసిన దాడిలో ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ప్రాణాపాయంనుంచి తృటిలో తప్పించుకున్నాడు. రజనీకాంత్ నటించిన రోబోసినిమాలో హీరో తలైవా రోబోను తయారుచేస్తాడు. అయితే విలన్ చిప్ అమర్చడంతో అది మంచి పనులకు బదులు కనిపించిన వారినందరిని చంపేస్తుంది. తాజాగా ఓ టెస్లా కంపెనీ తయారు చేసిన రోబో కూడా అలాగే చేసింది. సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేసే ఇంజనీర్‌ను కిందపడేసి తొక్కిపట్టినట్లు నివేదిక బయటకు వచ్చింది. ఈ ఘటనలో ఆ ఇంజినీర్ తీవ్రంగా గాయపడినట్లు తెలిపింది. అమెరికా టెక్సాస్ రాష్ట్రంలోఉన్న టెస్లా గిగా ఫ్యాక్టరీలో ఈ ప్రమాదం జరిగినట్లు వెల్లడైన ఒక నివేదికలో బయటపడింది. అయితే ఆస్టిన్‌లోని టెస్లా గిగా ఫ్యాక్టరీ పనులకు రోబోను వినియోగిస్తున్నారు. కారు విడిభాగాల తయారీకి అల్యూమిన్యం పలకలను కోయడం ఇతర పనులకు ఉపయోగిస్తున్నారు. ఈ క్రమంలో ఒక రోబో సాఫ్ట్‌వేర్ అప్‌లోడ్ చేస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఆ ఇంజనీర్‌ని తీవ్రంగా గాయపడినట్టు ప్రమాదాలపై ఆక్యూపేషనల్ సెఫ్టీ అండ్ హెల్త్ అడ్మినిస్టేషన్ విభాగానికి చెందిన ఒకనివేదికలో పేర్కొంది.

## చైనా నిఘా బెలూన్ ఘటన

### అమెరికా ఇంటర్నెట్‌ను వాడిన డ్రాగన్

**వాషింగ్‌టన్, డిసెంబరు 30:** ఈ ఏడాది ఆరంభంలో అమెరికా గగనంలో చైనా గూఢచర్య బెలూన్ తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఇది రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచింది. అమెరికా గగనతలంలో కదలాడిన ఆ బెలూన్..అగ్రరాజ్య ఇంటర్నెట్‌ను ఉపయోగించుకుందని సమాచారం. బెలూన్ నావిగేషన్ లోకేషన్‌కు సంబంధించిన డేటాను తిరిగి చైనాకు పంపేందుకు ఆ సదుపాయాన్ని ఉపయోగించుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఆ సర్వీసు ప్రొవైడర్ గురించిన సమాచారం మాత్రం వెల్లడికాలేదు. తమ దేశంపై నిఘా పెట్టేందుకే డ్రాగన్ ఆ బెలూన్‌ను ప్రయోగించిందని ఇదివరకే అమెరికా తేల్చి చెప్పింది అణుక్షిపణుల ప్రయోగ కేంద్రం ఉన్న మోంటానాలో ఈ బెలూన్ కన్పించడంతో అగ్రదేశం దీనిని తీవ్రంగా పరిగణించింది. ఆ తర్వాత ఆ బెలూన్‌ను కూల్చివేసి శకలాలను సేకరించింది.

బెలూన్‌లో యూఎన్‌గేర్‌తో పాటు ప్రత్యేకమైన చైనీస్ సెన్సర్లు ఉన్నట్లు గుర్తించారు. ఈ సాంకేతికతో అమెరికాలోని కీలక ప్రదేశాల ఫొటోలు, ఇతర సమాచారాన్ని సేకరించి బీజింగ్‌కు బదిలీ చేయాలని ప్రయత్నించిందని అమెరికా విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఇవి వాతావంణం కోసం ప్రయోగించిన బెలూన్ కాదని.. అమెరికాపై నిఘాపెట్టాలనే ఉద్దేశంతో దీన్ని పంపించారని దర్యాప్తులో తేలినట్లు అప్పట్లో అంచనావేశారు. ఈ బెలూన్ అలస్కా, కెనడాతో పాటు అమెరికాలోని కొన్ని రాష్ట్రాల గగనతలాల మీదుగా ఎనిమిది రోజుల పాటు ప్రయాణించింది. ఈ సమయంలో ఎలాంటి డేటాను ఈ బెలూన్ చైనాకు బదిలీ చేసినట్లు ఆధారాలు లభించలేదని అధికారులు చెప్పారు. కాగా ప్రస్తుత వ్యవహారంపై అటు అమెరికాకుచెందిన ఎఫ్‌బీఐ, ఆఫీస్ ఆఫ్ నేషన్ ఇంటెలిజెన్స్, ఇటు చైనావైపు నుంచి ఎలాంటి స్పందన రాలేదు. అది వాతావరణ పరిశోధనకోసం ప్రయోగించిన 'ఎయిర్‌షిప్' అని చైనా మొదటి నుంచి ఒకటే మాట చెప్తోంది. గాలులు కారణంగా లక్షిత ప్రాంతాన్ని దాటివచ్చిందని దీనిపై విచారం వ్యక్తం చేస్తున్నట్టు పేర్కొంది.

## శ్రీరాముడు అందరివాడే!

### ఎన్సీ అధినేత ఫరూక్ అబ్దుల్లా



**పూంఛ్(జమ్ము), డిసెంబరు 30:** అయోధ్య రాముడు కేవలం హిందువులకు మాత్రమే పరిమితం కాదని, ప్రపంచంలోని ప్రతి ఒక్కరికి చెందినవాడని జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా పేర్కొన్నారు. రికార్డు కాలంలో అయోధ్య రామ మందిరాన్ని నిర్మించిన అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. మందిర నిర్మాణంలో పాలు పంచుకున్న అందరూ ధన్యులని అన్నారు. అయితే భారత్‌లో సోదరభావం అనేది తగ్గిపోతున్నదని, పునరుద్ధరించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. రాముడు అందరి దేవుడని ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఆరాధించదగిన దేవుడని అన్నారు. శ్రీరాముడు సోదరభావం, ప్రేమ, ఐకమత్యం, పరస్పర సహకారం ప్రబోధించారని గుర్తుచేసారు. కులమతాలలకు అతీతంగా అణగారిన అందరి అభ్యున్నతికి కృషిచేసారన్నారు. సర్వమానవ సమానత్వ సందేశం ఇచ్చారన్నారు. ఇపుడు క్షీణించి పోతున్న సోదరభావాన్ని పునరుద్ధరించాల్సిన అవసరం ఎంతో ఉందని, ఆదిశగా పాలకులు కృషిచేయాలని కోరారు. కాగా అయోధ్యలో రామ మందిర నిర్మాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసారు. వారణాసికి చెందిన లక్ష్మీకాంత్ దీక్షిత్ ప్రధాన పూజాకార్యక్రమాలను నిర్వహిస్తారు. జనవరి 14నుంచి 22వ తేదీవరకూ అయోధ్య అమృత్ మహోత్సవ్‌గా వేడుకలు నిర్వహిస్తారు. 1008 హుండా మహాయాగ్య కార్యక్రమం కూడా నిర్వహిస్తారు. అనేక టెంట్ సిటీలు అయోధ్యలో ఏర్పాటయ్యాయి. నాలుగువేలమందికిపైగా ఆహ్వానాలు వెళ్లాయి. పవిత్ర రాముని విగ్రహప్రతిష్ట 12.45 గంటలకు నిర్వహిస్తారు. వేదాచార్యులు లక్ష్మీకాంత్ దీక్షిత్ ఆకార్యక్రమం నిర్వహిస్తారు.

## జార్ఖండ్ సిఎం సోరెన్‌కు ఏడోసారి ఇడి సమన్లు

### ఇదే చివరిసారి అని హెచ్చరించిన కేంద్ర ఏజెన్సీ



**రాంచి, డిసెంబరు 30:** గనుల కుంభకోణం కేసుకు సంబంధించి విచారణకోసం వరుసగా ఏడోసారి జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్‌కు ఇడి అధికారులు సమన్లు జారీచేసారు. శనివారం తాజాగా ఈ భూముల కుంభకోణంపై విచారణకు రావాలని కోరింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం 2002 పరిధిలో ఆయన్ను విచారించి సిఎంనుంచి వాంగ్మూలం నమోదుచేయాల్సి ఉందని ఇడి తన సమన్లలో వెల్లడించింది. ఇప్పటివరకూ ఆరుసార్లు ఇడి జారీచేసిన సమన్లకు సోరెన్ హాజరుకాలేదు. దీనితో ఇడి ఇదే చివరి అవకాశం అని స్పష్టంచేస్తూ ఏడోసారి సమన్లు జారీచేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం సెక్షన్ 50కింద మీ వాగ్మూలం నమోదుచేసేందుకు మీకు ఇదే చివరి అవకాశంగా ఇస్తున్నట్లు ఇడి సమన్లలో వివరించింది ఈ సమన్లు అందుకున్న ఏడురోజుల్లోపు మీకు అనువైన రోజున ఇడి డైరెక్టరేట్ కార్యాలయానికి రావాల్సి ఉంటుందని వివరించింది. ఆరుసార్లు సమన్లు జారీచేసినప్పటికీ మీరు ఇడి ముందుకు రాలేదని ఏవేవో కారణాలుచెపుతూ వచ్చారని కూడా స్పష్టంచేసింది. దీని వల్ల విచారణప్రగతికి ఆటంకం కలుగుతోందని, అంతేకాకుండా ఈడీ సమన్లను గౌరవించడంలేదని భావించాల్సి ఉంటుందని తెలిపింది. ఆరోసారి సమన్లను ఈనెల 12వ తేది విడుదలచేసింది. మొట్టమొదటిసారిగా ఆగస్టుమాసంలో ఈ కేసుకు సంబంధించి జారీచేసిన సమన్లను సిఎం పట్టించుకోలేదని ఎందుకంటే తాను ఆగస్టు 15 వేడుకల్లో బిజీగా ఉన్నట్లు తెలిపారు. అదేనెల 24వ తేదీ ఒకసారి, సెప్టెంబరు 9వ తేదీ మరోసారి జారీ అయిన సమన్లకు కూడా హాజరుకాలేదు. తనకు ముందుగా ఏర్పాటయిన కార్యనరకమాలున్నందున రాలేనని స్పష్టంచేసారు. నాలుగోసారి సెప్టెంబరు 23వ తేదీ రావాలని ఈడీ అధికారులు కోరారు. అంతకుముందు ఒకదశలో సిఎం సెరెన్ తాను న్యాయపరంగా వెళతానని కూడా హెచ్చరించారు. తనపై జారీ అయిన సమన్లు ఉపసంహరించుకోకపోతే కోర్టుకెళతానని చెప్పారు. విచారణకోసం తాను అన్ని పత్రాలను ఇడి అధికారులకు అందచేసానన్నారు. మరింత సమాచారం ఏదైనా కోరితే అందిసానతమని అంతేకాని ముందుగా ఏర్పాటు చేసకున్న కార్యక్రమాలు ఎలా రద్దుచేసుకోగలుగుతానని చెప్పారు. ఈడీ అధికారులు కొందరు రాజకీయ నేతల ఒత్తిళ్లకు లోబడి తనకు సమన్లు జారీచేస్తున్నారని ఆరోపించారు.

## ఇజ్రాయెల్ ఎంబసీ సమీపంలో పేలుడు

### గుర్తుతెలియని వ్యక్తులపై కేసు నమోదు

**న్యూఢిల్లీ, డిసెంబర్30:** ఢిల్లీలోని ఇజ్రాయెల్ ఎంబసీ సమీపంలో పేలుడుకు సంబంధించి గుర్తు తెలియని వ్యక్తులపై కేసు నమోదైంది. దేశ రాజధానిలోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం సమీపంలో పేలుడు ఘటనకు సంబంధించిన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. గుర్తు తెలియని వ్యక్తులపై శనివారం ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం .. ఈ నెల 26న ఢిల్లీలోని ఇజ్రాయెల్ దౌత్యకార్యాలయం సమీపంలోజరిగిన పేలుడు కలకలంరేపింది. నిందితులను పట్టుకునేందుకు పోలీసులు తీవ్రంగా యత్నిస్తున్నారు. సమీప ప్రాంతంలోని సిసిటివి పుటేజీని పరిశీలించారు. జామియానగర్ నుంచి ఆటోలో వచ్చిన ఓ వ్యక్తిని ఈ ఘటనకు బాధ్యుడిగా అనుమానిస్తున్నారు. దీంతో పలువురు ఆటో డ్రైవర్లను పోలీసులు ప్రశ్నించారు. ఈ క్రమంలోనే గుర్తు తెలియని వ్యక్తులపై తుగ్లక్ రోడ్ పోలీసులు కేసునమోదు చేశారు. అయితే, ఎంత మందిపై కేసు నమోదుచేశారో స్పష్టం చేయాల్సి ఉంది.

కాగా హమాస్ -ఇజ్రాయెల్ యుద్ధం నేప థ్యంలో దౌత్యధికారిని బెదిరించడమే లక్ష్యంగా కుట్ర జరిగిందని పోలీసులు గుర్తించారు. పేలుడు రసాయనాలు, నమూనాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. ఆ నివేదిక కోసం వేచి చూస్తున్నట్టు పోలీసులు వెల్లడించారు.

## దేశంలో కరోనా తాజా కేసులు - 743 మరో ఏడుగురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 743 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఏడుగురు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,12,431కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,75,076మంది కోలుకోగా 3,997మంది దేశం లోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,358కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,72,533కి చేరగా, 80,23,487 మంది వరకు కోలుకున్నారు. 1,48,567 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,15,319కి చేరింది. అందులో 68,41,130 మంది కోలుకున్నారు. 72,070మంది మరణించారు.

## సినీనటి జయప్రద అరెస్టుకు ప్రత్యేక టీమ్

### ఎన్నికలకేసులో హాజరుకానందుకు వారంట్లు జారీ



**రాంపూర్(యుపి), డిసెంబరు 30:** బిజెపి నాయకురాలు, సినీనటి జయప్రదపై జారీ అయిన నాన్‌బెయిలబుల్ వారంట్‌కోసం ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్ పోలీసులు ముమ్మర యత్నాలు ప్రారంభించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఆమెపై నమోదయిన రెండు కేసులకు సంబంధించి ఆమెపై బెయిల్‌కు వీలుకాని వారంట్లు జారీ అయ్యాయి. రాంపూర్ ఎస్‌పి రాజేశ్ ద్వివేది మాట్లాడుతూ ఈ నటిని గుర్తించలేకపోతున్నారని ఆమెను పట్టుకునేందుకు ముమ్మరయత్నాలు చేసిన ఫలించడంలేదని చెప్పారు. కోర్టు విచారణకు సైతం ఆమె హాజరుకాకపోవడంతో ఆమెపై నాన్‌బెయిల్‌బుల్ వారంట్లు జారీ అయినట్లు ఎస్పీచెప్పారు. ఇందుకోసం ఒక ఇన్‌స్పెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటుచేసామని, జనవరి పదవ తేదీ లోపు జయప్రద కోర్టులో హాజరుకావాల్సి ఉందన్నారు. అయినా కూడా ఈ టీమ్ ఇప్పటికీ ఆమెను పట్టుకోలేకుండా ఉందన్నారు. లెక్కకు మించి ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోకుండా విచారణకు హాజరుకాకపోవడంతో న్యాయమూర్తి ఆమెపై నాన్‌బెయిల్‌బుల్ వారంట్లు జారీచేసారు. 2019 ఎన్నికల్లో ఆమె ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని రెండు క్రిమినల్ కేసులున మోదయ్యాయి. 2019 ఏప్రిల్ 19న కోడ్ అమలులో ఉండా ఆమె నూర్పూర్‌గ్రామంలో రోడ్డు ప్రారంభించారని కేసునమోదుచేసారు. రెండోకేసు పిపిల్య మిశ్రా గ్రామంలో అభ్యంతరకరమైన ప్రసం గాలుచేసారని ఆమెపై కేసునమోదుచేసింది. ఈ రెండుకేసుల్లో విచారణపూర్తి అయి ఛార్జిషీట్లను దాఖలుచేసారు. ఎంపిఎమ్మెల్యే కేసులవిచారణ ప్రత్యేక కోర్టుముందు ఆమె హాజరుకావాల్సి ఉంది.

## యుపి నుంచి ఎండు గంజాయి తీసుకువచ్చి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

**హైదరాబాద్, డిసెంబరు 30 ప్రభాతవార్త :** నిబంధలనకు విరుద్ధంగా గుట్టు చప్పుడు కాకుండ ఉత్తర్ ప్రదేశ్ నుంచి ఎండు గంజాయిని తీసుకు వచ్చి గగన్ పహాడ్ ప్రాంతంలో విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను శంషాబాద్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి 2 కేజీల 700 గ్రాములు ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. శంషాబాద్ అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఎ.శ్రీనివాస్‌రెడ్డి కథనం ప్రకారం యుపికి చెందిన అజయ్ పటేల్ కాటేదన్, బిహార్‌కు చెందిన అనిల్ కుమార్, హర్యానాకు చెందిన మహ్మద్ ఖలీల్ గగన్ పహాడ్‌లో నివాసంఉంటున్నారు. ముగ్గురు కలిసి సునాయాసంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో యుపి నుంచి ఎండు గంజాయిని కొనుగోలు చేసి ప్యాకెట్లలో విక్రయిస్తున్నారు. కాగా శంషాబాద్ ప్రొహిబిషప్ ఎక్సైజ్ పోలీసులు శనివారం గగన్ పహాడ్‌లో దాడులు జరిపి ముగ్గురు నింధితుల వద్ద నుంచి 2 కేజీల 700 గ్రాముల ఎండు గంజాయితో పాటు ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా ఎండు గంజాయిని అమ్ముతున్న అజయ్ పటేల్, అనిల్ కుమార్, మహ్మద్ ఖలీల్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. దాడులలో శంషాబాద్ ప్రొహిబిషప్ ఎకైజ్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది మలేష్, గణేష్ పాల్గొన్నారు.

## కెనడా గ్యాంగ్‌స్టర్‌ను ఉగ్రవాదిగా ప్రకటించిన కేంద్రం

**న్యూఢిల్లీ, డిసెంబరు 30:** కెనడాకు చెందిన గ్యాంగ్‌స్టర్ లఖ్‌బీర్‌సింగ్ లాండాను కేంద్ర హోం శాఖ ఉగ్రవాదిగా ప్రకటించింది. 33 ఏళ్ల లఖ్‌బీర్ ఖలిస్తానీ గ్రూప్ బబ్బర్‌ఖల్సా ఇంటర్నేషనల్‌కి చెందిన గ్యాంగ్‌స్టర్ అని వెల్లడించింది. 2021లో మొహాలిలోని పంజాబ్‌పోలీసు ఇంటెలిజెన్స్ హెడ్‌క్వార్టర్‌పై రాకెట్‌దాడి ప్రణాళికలో భాగస్వామి. అదేవిధంగా 2022డిసెంబరులో తరన్‌తరణ్‌లోని సర్హాలి పోలీస్ స్టేషన్‌లోజరిగిన ఆర్పీజీ దాడిఘటనలోను లాండాపాత్ర ఉంది. ఆతడు అనేక ఇతర తీవ్ర వాద కార్యకలాపాల్లోను కీలకపాత్రపోషించాడు. లఖ్‌బీర్ స్వస్థలం పంజాబ్‌కాగా గత కొన్నేళ్లుగా కెనడాలో స్థిరపడ్డాడు. భారత్‌కు వ్యతిరేకంగా జరిగిన కుట్రల్లో ఆతని హస్తం ఉంది. ఈక్రమంలో ఈఏడాది సెప్టెంబరులో లఖ్‌బీర్ సన్నిహితులతో సంబంధం ఉన్న 48 చోట్ల జాతీయ దర్యాప్తు సంస్థఎన్ఐఎపంజాబ్‌పోలీసులు దాడులుచేసారు. సోదాల తర్వాత కొందరిని అరెస్టుచేసారు. అయితే సెప్టెంబరు 21న ఒక వ్యాపారిపై ఇద్దరు దుండగులు దాడిచేయడంతో అధికారులు ఈచర్యలు తీసుకున్నారు.

### అమెరికాలో భారత్ సంతతి సంపన్న కుటుంబం

## అనుమానాస్పద మృతి!



**వాషింగ్‌టన్, డిసెంబర్30:** అమెరికాలో భారత సంతతికి చెందిన ఓ కుటుంబం ప్రాణాలు కోల్పోయింది. వారి మృతిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మసాచూసెట్స్ రాష్ట్రంలోని వారి ఇంట్లో మృతదేహాలను గుర్తించారు. మృతులను రాకేశ్ కమల్(57), ఆయన భార్య టీనా(54), కుమార్తె అరియానా(18)గా పోలీసులు గుర్తించారు. రెండు రోజులుగా వారి నుంచి ఎలాంటి స్పందనా లేకపోవడంతో ఒక బంధువు పోలీసులకు సమాచారం ఇవ్వగా.. ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. రాకేశ్ కమల్ మృతదేహం వద్ద తుపాకీ ఉంది. దీంతో ఈ ఘటన గృహహింస వల్ల జరిగిందా? లేక ఆర్థిక సమస్యల కారణంగా ఆత్మహత్యా? అని పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బయటి వ్యక్తి ప్రమేయం ఉందా? అనే కోణంలోనూ పరిశోధిస్తున్నారు. రాకేశ్ కమల్ దంపతులు 2016లో ఎడ్యునోవా పేరిట విద్యారంగానికి చెందిన ఓ సంస్థను ప్రారంభించారు. అయితే 2021లో దాని కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఎడ్యునోవా వెబ్ ప్రకారం రాకేశ్ బోస్టన్ విశ్వవిద్యాలయం, ఎంఐటీ సోలన్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్, స్టాన్ ఫోర్డ్ విశ్వవిద్యాలయాల నుంచి పట్టాలు పొందారు. ఆయనకు విద్యారంగంలో విశేష అనుభవం ఉంది. టీనా, హార్వర్డ్ యూనివర్సిటీ పూర్వవిద్యార్థి. ఆమెకు రెడ్‌క్రాస్ చారిటీ బోర్డులో పని చేసిన అనుభవం ఉంది. వారు నివసించే 11 పడకల గదుల విలాసవంతమైన భవనం విలువ 5 మిలియన్ డాలర్లుగా ఉంటుందని మీడియా కథనాలు పేర్కొన్నాయి. 19 వేల చదరపు అడుగుల వైశాల్యంలో ఉన్న ఆ భవంతిని 2019 లో కొనుగోలు చేసినట్లు వెల్లడించాయి. ప్రస్తుతం ఆ ఇంట్లో వారు మాత్రమే నివసిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వారి నివాసాన్ని తక్కువ ధరకే అమ్మివేసినట్లు తెలుస్తోంది. వీరు గతంలో దివాలా పిటిషన్ దాఖలు చేసినట్లు సమాచారం.

## పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ నామినేషన్ తిరస్కృతి

**కరాచి, డిసెంబరు 30:** పాకిస్థాన్‌సార్వత్రిక ఎన్నికల్లో మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ నామినేషన్‌ను ఎన్నికల సంఘం తిరస్కరించింది. 71 ఏళ్ల క్రికెటర్ రాజకీయవేత్త రాజకీయంగాను, న్యాయపరమైన పోరాటాలను ఎదుర్కొంటున్నారు. 2022 ఏప్రిల్‌లో ప్రధానిగా పదవీచ్యుతి పొందారు. మూడేళ్ల జైలుశిక్ష పడినప్పటినుంచి ఆయన బాహ్యప్రపంచానికి కనిపించకుండా ఉన్నారు. 2024 ఎన్నికల్లో పోటీచేసేందుకు దాఖలయిన నామినేషన్‌ను తాజాగా తిరస్కరించారు. రెండు నియోజకవర్గాలనుంచి పోటీచేసేందుకు ఇమ్రాన్ నామినేషన్లు దాఖలుచేసారు. ప్రభుత్వ హోదాలో ఉన్నపుడు వచ్చిన బహుమతులను తక్కువధరలకు కొనుగోలుచేసి అధిక ధరలకు ప్రైవేటు మార్కెట్‌లో అమ్మారన్న ఆరోపణలపై ఆయనకు తోషాఖానా కేసులో జైలుశిక్షపడింది. వచ్చే ఫిబ్రవరి 8వ తేదీ జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పోటీకి ఆయనపై అనర్హత వేటుపడింది. అవినీతికేసుల్లో ఆయనకు శిక్షపడటమే ఇందుకు కారణం. అయినా కూడా ఇమ్రాన్ నామినేషన్‌పత్రాలను దాఖలుచేసారు. పాకిస్థాన్ ఎన్నికల సంఘం తిరస్కరణకు కారణం చెపుతూ ఆయన లాహోర్‌లో రిజిస్టరు అయిన ఓటరు కాదని పేర్కొంది.

అంతేకాకుండా న్యాయ స్థానం ఆయన్ను దోషిగా ప్రకటించిందని, అనర్హత వేటు ఉందని చెపుతూ నామినేషన్లను తిరస్కరించింది. మైయిన్‌వాలినుంచి కూడా పోటీకి అర్హతలేదని తిరస్కరించింది. పాకిస్థాన్ ఆర్మీ ప్రభావం ఆయనపై ఎక్కువ ఉందని ఆయన్ను తిరిగిఎన్నికల్లో పోటీచేయకుండా ఆర్మీయే పనిచేస్తోందని ఇమ్రాన్ పార్టీనేతలు ఇప్పటికీ పేర్కొంటుంటారు. పాకిస్థాన్ సుప్రీంకోర్టు ఇమ్రాన్‌కు బెయిల్ మంజూరుచేసింది. అయితే అధికార రహస్యాల లీక్ కేసుకు సంబంధించి ఆయనకు బెయిల్ మంజూరు చేసింది.

# నెల్లూరు ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట తీవ్ర ఉద్రిక్తత

## పోలీసు వాహనాలను చుట్టుముట్టిన అంగన్‌వాడీలు



**నెల్లూరు టౌన్, డిసెంబర్ 30, ప్రభాతవార్త** తమ సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 12వ తేదీ నుంచి అంగన్‌వాడీలు తలపెట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరులో శనివారం ఉదయం పెద్ద ఎత్తున అంగన్‌వాడీలు ఐసీడీఎస్ జిల్లా పీడీ కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీలు నెల్లూరు డైకాస్ రోడ్డులోని మంత్రి కాకాణి ఇంటిని ముట్టడించేందుకు బయలుదేరిన అంగన్‌వాడీలను ఐసీడీఎస్ కార్యాలయం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. మధ్యాహ్నం అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు తెలుపుతున్న సీఐటీయులను పోలీసులు అదుపులోకి తీసుకొని వాహనాల్లో ఎక్కించి తీసుకెళ్లేందుకు ప్రయత్నం చేస్తుండగా అంగన్‌వాడీలు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. ఇరు వర్గాల మధ్య తోపులాట జరగడంతో ముగ్గురు అంగన్‌వాడీలకు స్వల్ప గాయాలయ్యాయి. వాహనాలను కదలనియకుండా పెద్ద ఎత్తున అంగన్‌వాడీలు మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం 6గంటల వరకు పోలీసు వాహనాలకు నాలుగు వైపులా చుట్టుముట్టారు. ఇక చేసేది లేక పోలీసులు అదుపులోకి తీసుకున్న నాయకులను విడిచిపెట్టారు. దీంతో నాయకులతో కలిసి అంగన్‌వాడీలందరూ తిరిగి పీడీ కార్యాలయం ప్రాంగణంలో బైటాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పోలీసుల చెర నుంచి నాయకులను విడిపించుకోవడం అంగన్‌వాడీల విజయమని చప్పట్ల ధ్వనుల మధ్య ప్రకటించారు. సమ్మె చేస్తున్న వారిని కనీసం చర్చలకు పిలవకపోవడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. రేపటి నుంచి వినూత్న రీతిలో అంగన్‌వాడీలు నిరసన తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, కే.అజయ్‌కుమార్, జి.నాగేశ్వరరావు, బి.కృష్ణయ్య, కే.ప్రసాద్, కే.కుమార్, ఎం.వెంకటేశ్వర్లు, కే.శ్రీనివాసులు, షేక్ మస్తాన్ బి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బీమా చెక్‌ను అందజేసిన పవన్ కళ్యాణ్



**అంబాజీపేట , డిసెంబర్ 30, ప్రభాతవార్త :** జనసైనికులు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు జనసేన పార్టీ ఏర్పాటు చేసిన సభ్యత్వ ప్రమాద భీమా చెక్‌ను బాధిత కుటుంబానికి జనసేనాని పవన్ కళ్యాణ్ శనివారం అందజేశారు. అంబాజీపేట మండలం ఇసుకపూడి గ్రామానికి చెందిన జన సైనికుడు పళ్ళ శ్రీనివాసరావు ప్రమాదానికి గురై మృతి చెందారు.

కాకినాడలో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన జనసేనాని పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా రూ.5లక్షల ప్రమాద భీమా చెక్కును శ్రీనివాసరావు భార్య, కుమార్తెకు అందజేశారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు జిల్లా ఉపాధ్య క్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, పి. గన్నవరం నియోజకవర్గ సమన్వయకర్త మద్దా చంటిబాబు, కొర్లపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులు దయచేసి విధులకు హాజరు కావాలి - ఆదిమూలపు సురేష్



**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** పారిశుధ్య కార్మికులు దయచేసి విధులకు హాజరుకావాలని కోరుతున్నామని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమ్మెతో ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామన్నారు. చెత్త తొలగింపు, మంచినీటి సరఫరా, కరెంట్ విషయంలో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్నామన్నారు. 3 వేలకు పైగా అదనపు సిబ్బందితో పాటు వాహనాలను కూడా తాత్కాలిక ప్రతిపదికన తీసుకున్నామన్నారు. 123 మున్సిపాలిటీల్లో 41 మున్సిపాలిటీల్లో సమ్మె ప్రభావం లేదన్నారు. మిగిలిన వాటిలో పారిశుధ్య కార్మికులు మాత్రమే సమ్మెలో ఉన్నారని తెలిపారు. కార్మికుల డిమాండ్లపై ఇప్పటికే రెండుసార్లు చర్చలు జరిపామన్నారు. జీతభత్యాలు, ఉద్యోగ భద్రతపై ప్రదానంగా డిమాండ్ చేస్తున్నారన్నారు. పీహెచ్ వర్కర్లకు రూ.12 వేలకు పెంచామన్నారు. పారిశుధ్య కార్మికులకు ఇంత పెదనద ఎత్తున జీతాలు ఎక్కడా లేవన్నారు. కార్మికులకు సంబందించిన కొన్ని డిమాండ్ల పరిష్కారంపై ఇప్పటికే చర్యలు ప్రారంభించామన్నారు. మినిమం టైం స్కేలు అమలు అంశం సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు. రాజకీయ ప్రలోభాలకు లొంగకుండా విధుల్లోకి చేరాలని కోరారు. రాజకీయ కోణంలో భాగంగానే కార్మికుల వాహనాలను ఆపు తున్నారని, టైర్లలో గాలి తీయడం చేస్తున్నారన్నారు. ఇలా చేసిన వారి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. క్లాప్ వెహికిల్స్ కాంట్రాక్ట్ పద్దతిన తెచ్చామన్నారు. చెత్తను ఇంటివదనద నుండి సేకరించి డంపింగ్ వరకు చేరవేయడానికి తీసుకువచ్చమన్నారు. వారికి కాంట్రాక్టు కింద మూడు ప్రాంతాల్లో తీసుకున్నామని వారి పరిధిలోకి ఈ డ్రైవర్లు వస్తారని మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. మున్సిపల్ కార్మికుల సమ్మెల్యే ఐదవ రోజుకు చేరుకుంది. మున్సిపల్ కార్మికుల సమ్మెకు సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రావు, ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు, వామపక్షాలు మద్దతు తెలిపాయి. కోవిడ్ టైంలో మున్సిపల్ కార్మికులు ఎనలేని సేవలను అందించారని శ్రీనివాసరావు తెలిపారు. కోవిడ్ సమయంలో సేవలందించినందుకు మున్సిపల్ కార్మికులకు మనిషికి లక్ష రూపాయలు ఇచ్చిన తక్కువే అన్నాడు జగన్మోహన్ రెడ్డి అని గుర్తుచేశారు. ఇప్పుడు కనీస వేతనం కూడా చెల్లించట్లేదని మండిపడ్డారు. డ్రైనేజీలు బాగు చేసే మున్సిపల్ కార్మికులకు, రోడ్లను శుభ్రపరిచే మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం కూడా ప్రభుత్వ చెల్లించలేదా అని ప్రశ్నించారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26000 ప్రభుత్వం చెల్లించేంత వరకు సమ్మె వదిలే ప్రసక్తే లేదన్నారు. ఒక్కరోజు మున్సిపల్ కార్మికులు వారి విధులను ఆపేస్తే రోడ్లన్నీ భ్రష్టు పట్టుకుపోతాయన్నారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు అన్ని ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు వారికి అండగా నిలుస్తాయని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# రాష్ట్ర రాజకీయాల్లో షర్మిలతో కలిసి నడుస్తా

## మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్లరామకృష్ణారెడ్డి



**విజయవాడ.,డిసెంబరు30 ,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరి.ఆంధ్రా రాజకీయాల్లో వచ్చే అవకాశాలు ఎంత వరకు నిజమో చెప్పలేమని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి(ఆర్కే) వ్యాఖ్యానించారు.ఒక వేళ అలా జరిగితే తాను ఆమె వెన్నంటి ఉంటానని స్పష్టం చేసారు.తాను వైఎస్సార్ కుటుంబంతోనే ఉంటానన్నారు.తానే ఏ పార్టీలో చేరినా ఆ విషయం చెబుతానన్నారు.తాను లేకపోయినా మంగళగిరి అభివృద్ధి ఆగదన్నారు.సీఎం జగన్ అత్యంత సన్నిహితుల్లో ఒకరిగా ఉన్నా ఆర్కే ఇటీవల వైకాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసారు.వీటికి ఇంకా ఆమోదం లభించిందలేదు.ఈ క్రమంలో ఆయన మీడియాకు దూరంగా ఉంటున్నారు.ఇవ్వాళ్ళ మాత్రం ఆయన మాట్లాడుతూ తాను ఏ పార్టీలో ఉంటాననేది కాలమే నిర్ణయిస్తుందన్నారు.వైకాంగ్రెస్‌కు తాను ఎంతో సేవ చేసానన్నారు.ఇకపై షర్మిల వెంట నడుస్తానన్నారు.ఆమె వెంటే ఉంటూ ఆమె చెప్పినట్లు చేస్తానన్నారు. షర్మిలమ్మ ఏ నిర్ణయం తీసుకున్నా,ఆమె వెంటే ఉంటానన్నారు.వైకాంగ్రెస్ పార్టీకి సిద్ధాంతాలు ఉండాలన్నారు. ప్రజలు మంగళగిరి ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు.రూ.1200కోట్లుతో అభివృది చేస్తామని చెప్పి రూ.120 కోట్లును మాత్రమే కేటాయించారన్నారు.నా సొంత డబ్బుతో నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి పనులు చేసానన్నారు. నా సొంత డబ్బుతో నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి పనులు చేసానన్నారు.లోకేశ్ ఓడించిన నాకు సహకారం అందించకపోతే ఎలా ? నేను ఎవరిని నిందించడం లేదన్నారు.నిధులు మంజూరు చేస్తానని నాకు ధనుంజయరెడ్డి చాలా సార్లు సందేశాలు పెట్టారు. ఎన్నికలు దగ్గరకు వచ్చినా ఇంకెప్పుడు నిధులు మంజూరు చేస్తారన్నారు.రాజీనామా ఆమోదించకపోవడం అనేది వాళ్ళ ఇష్టం అన్నారు.నేను స్పీకర్ ఫార్మాట్ రాజీనామా ఇచ్చానన్నారు. ఎవరు గెలవాలని నిర్ణయించేది ప్రజలేనన్నారు. నేను ఏ పార్టీలో చేరినా అదే రోజే నిర్ణయం చెబుతానన్నాడు, గతంలో వైకాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని చెప్పి ఇప్పుడు పార్టీని వీడానన్నారు.దీనికి సీఎం జగనే సమాధానం చెప్పాలన్నారు. చాలా మంది నన్ను ఇతర పార్టీల్లోని రావాలని ఆహ్వానించారు.వైఎస్ కుటుంబంతోనే ఉన్నా ,ఉంటానని వారి చెప్పానన్నారు.చంద్రబాబుపై తన న్యాయపోరాటం జరుగుతుందన్నారు.వైకాంగ్రెస్ పార్టీ తప్పు చేస్తే వాటిపై కేసులు వేసేందుకు వెనుకకాడన్నారు.ఎవ్వరు తప్పులు చేసినా న్యాయస్థానంలో తెలిపోతుందన్నారు.తనకు జగన్ టిక్కెట్టు ఇవ్వలేదని పార్టీని విడవలేదన్నారు.పొమ్మనలేక పొగబెట్టారన్నారు.

# బలహీనవర్గాల సాధికారతను సాకారం చేసిన సిఎం జగన్

## వైఎస్సార్సీ బస్సుయాత్రలో ఎమ్మెల్యే సుచరిత



**అమరావతి, డిసెంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** తాడికొండ సామాజిక బస్సుయాత్రలో ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీలు పోటెత్తారు. పట్టణ వీధులన్నీ జైవీధులన్నీ జైజగన్ నినాదాలతో మార్మోగాయి... సభా ప్రాంగణం జనసంద్రంగా మారింది...సిఎం జగన్ నాలుగున్నరేళ్లలో సాధించిన విజయాలు , సాధికారతను నేతలు వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆదిమూలపు సురేష్. జోగిరమేష్, ఎంపిలు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, నందిగం సురేష్, ఎమ్మెల్యేలు మేకతోటి సుచరిత, కిలారి రోశయ్య, ముస్తఫా, నంబూరు శంకర్రావు, ఎమ్మెల్సీలు మర్రి రాజశేకర్, డొక్కా మాణిక్యవరప్రసాద్, పోతుల సునీత, లేళ్ల అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ఏరు దాటాక తెప్ప తగలేసే రకం

## పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

**నర్సీపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త** అనకాపల్లి జిల్లాలోని నర్సీపట్నం నియోజకవర్గంలో వైసీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర జై జగన్ జై జై జగన్ నినాదాల హర్షధ్వానాల మధ్య హోరుగా సాగింది. బస్సుయాత్రలో భాగంగా వైసీపీ ప్రజా ప్రతినిధులు మాకవరంపాలెంలోని మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం పలు అభివృద్ధి పనులను చూసి, సంక్షేమ పథక లబ్ధిదారులతో ముచ్చటించారు. బస్సుయాత్రకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మితో పాటుగా పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలు కార్పొరేషన్ల చైర్మన్‌లు హాజరయ్యారు.

వితంతు, వృద్ధాప్య పెన్షన్లు రూ.3వేలకు పెంపు.....

డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గం అభివృద్ధి జరగాలన్నా, జగన్ అన్న సంక్షేమం కొనసాగాలంటే ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. టీడీపీ నేత అయ్యన్న పాత్రుడు దశాబ్దాల కాలంగా చేయలేని అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ నాలుగున్నరేళ్ల కాలంలో చేయడం గర్వకారణమని వివరించారు. చంద్రబాబు తరహాలో ఏరు దాటాక తెప్ప తగలేయకుండా, ఇచ్చిన హామీల మేరకు కట్టుబడి పట్టుదలతో సీఎం జగన్ రైతు, మహిళ, కార్మికులకు, విద్యార్థులకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. నాడు-నేడు ద్వారా కార్పొరేట్ పాఠశాలలను తలదన్నేలా రూపుదిద్దారని వివరించారు. డ్వాక్రా మహిళల రుణాలను మాఫీ చేస్తానని హామీ ఇచ్చి మోసం చేస్తే, జగన్ సీఎం అయిన తర్వాత నాలుగు విడతల్లో మాఫీ చేసి చూపించారని, ఆసరా, చేయూత పథకాలతో కూడా అదే విధంగా చర్యలు తీసుకున్నారని వివరించారు. వచ్చే నెల ఒకటో తేదీ నుంచి ఇచ్చన మాట ప్రకారం వితంతు, వృద్ధాప్య పెన్షన్లు రూ.3 వేలకు పెంచనున్నారని, ఇప్పటి వరకు రెండు వేలు చూపించే టీడీపీ టీడీపీ నేతలకు, ఇక వృద్ధులు, వితంతువులు మూడు వేళ్లూ చూపుతూ రూ.3వేల పెన్షన్‌ను గుర్తు చేయాలని కోరారు. నాలుగున్నరేళ్లుగా సువర్ణవంతమైన పాలన చూసి మరోసారి జగన్‌ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అందుకే సామాజిక సాధికార యాత్రకు ప్రభంజనంలా జనం తరలివస్తున్నారని వెల్లడించారు. రూ.5 లక్షల పరిమిత కలిగిన ఆరోగ్యశ్రీని సీఎం జగన్ ఏకంగా రూన.25 లక్షలకు పెంచారని, పేదల ఆరోగ్యం పట్ల ఆయనకున్న

# ఇంద్రకీలాద్రిలో సంకటహార చతుర్థి గణపతి మంత్రహావనం

## - ఆలయ హుండీ లెక్కింపులు



**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 30, ప్రభాతువార్త' :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శ్రీ లక్ష్మీ గణపతిస్వామి వార్ల ఆలయం వద్ద ఆలయ వైదిక సిబ్బంది శాస్త్రోక్తముగా శ్రీ గణపతి స్వామికి అభిషేకాలు, సుగంధభరిత పుష్పార్చనలు, మంత్ర హవనము వైభవంగా నిర్వహించారు. ఈ పూజాధికములో భక్తులు విశేషముగా పాల్గొన్నారు.

**- హుండీ లెక్కింపులు :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం 6వ అంతస్థులో ఆలయ



చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ ఈవో కెఎస్. రామారావు, పాలక మండలి సభ్యులు బచ్చు మాదవీకృష్ణ, ఏఈవో'లు ఎండోమెంట్ అధికారులు, ఆలయ సిబ్బంది, ఎస్‌పిఎఫ్ మరియు వన్‌టౌన్ పోలీసు సిబ్బంది తదితర అధికార గణం సమక్షములో హుండీ లెక్కింపు నిర్వహించారు. 12 రోజుల హుండీల లెక్కింపులో నగదుగా రూ.2,39,27,007/-లు, 450 గ్రాములు బంగారం రూపకముగాను, 7,570 గ్రాములు వెండి రూపకముగాను, 9986 యుఎస్ఎ డాలర్లు, 80 ఇంగ్లాండ్ పౌండ్లు, 5 కెనడా డాలర్లు, 200 ఆస్ట్రేలియా డాలర్లు, యూరో 210 యూరోలు, 24 సింగపూర్ డాలర్లు, 110 మలేషియా రింగెట్లు, 17000 యుఎఈ దిర్హామ్స్, 7 కువైట్ దినార్లు, 20 హాంకాంగ్ డాలర్లు రూపకముగాను, ఈ-హుండీ ద్వారా రూ.40,557/-లు భక్తులు కానుకలుగా సమర్పించుకున్నారని ఆలయ ఈవో కె.ఎస్. రామారావు తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతికి మరికొన్ని ప్రత్యేక రైళ్లు

## - విశాఖ - కర్నూలు, శ్రీకాకుళం - వికారాబాద్ మధ్య సర్వీసులు

**గుంతకల్లు, డిసెంబర్ 30 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రైలు ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ విశాఖపట్నం-కర్నూలు-విశాఖపట్నం, శ్రీకాకుళం-వికారాబాద్-శ్రీకాకుళంల మధ్య మరికొన్ని ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి కర్నూలు సిటీ వెళ్లే నెంబర్ 08541 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 10, 17, 24 తేదీల్లో ప్రతి బుధవారం విశాఖ నుంచి సాయంత్రం 5:35 గంటలకు బయల్దేరి గురువాల్లో మధ్యాహ్నం 1:25 గంటలకు కర్నూలు సిటీ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కర్నూలు సిటీ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08542 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 11, 18, 25 తేదీల్లో ప్రతి గురువారాల్లో మధ్యాహ్నం 3:30 గంటలకు కర్నూలు సిటీ నుంచి బయల్దేరి, శుక్రవారాల్లో ఉదయం 11:00 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు దువ్వాడ, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి,మిర్యాలగూడ, నల్గొండ, కాచిగూడ, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్, గద్వాల స్టేషన్లలో నిలుస్తాయి. అలాగే శ్రీకాకుళం నుంచి వికారాబాద్ వెళ్లే నెంబర్ 08547 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 12, 19, 26 తేదీల్లో ప్రతి శుక్రవారం సాయంత్రం 5:00 గంటలకు శ్రీకాకుళం నుంచి బయల్దేరి, శనివారాల్లో ఉదయం 9:00 గంటలకు వికారాబాద్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో వికారాబాద్ నుంచి శ్రీకాకుళం వెళ్లే నెంబర్ 08548 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 13, 20, 27 తేదీల్లో ప్రతి శనివారాల్లో రాత్రి 8:25 గంటలకు వికారాబాద్ నుంచి బయల్దేరి, ఆదివారం మధ్యాహ్నం 12:15 గంటలకు శ్రీకాకుళం చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో పొందూరు, చీపురుపల్లి, విజయనగరం, కొత్తవలస, పెందుర్తి, సింహాచలం, దువ్వాడ, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్, బేగంపేట, లింగంపల్లి స్టేషన్లలో నిలుస్థాయి.

# 5 ప్రధాన పోర్టులకు జాతీయ రోడ్లతో అనుసంధానం

## - ఎన్‌హెచ్-5, ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై వంతెన

## ఇక ఉత్తరాంధ్ర,కోస్తాంధ్ర ప్రజలు నేరుగా రాజధాని చేరుకునే అవకాశం : సిఎం జగన్



**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రవాణా వ్యవస్థలో అనేక మార్పులు తీసుకుని వచ్చామని ఏపీ సీఎం జగన్ స్పష్టం చేసారు.ప్రచారంతో పనిలేకుండా రోడ్ల నిర్మాణం జరుగుతూ వచ్చిందన్నారు.నిర్దిష్ట సమయానికి రాజధానికి నేరుగా చేరుకునేందు వీలు కల్పించే రహదారి నిర్మాణం పూర్తవుతుందన్నారు.ఇప్పటికే కృష్ణానదిపై వంతెన నిర్మాణ చివరి దశకు చేరుకుందన్నారు..రహదారుల అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు.కేంద్ర సహకారంతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యమవుతుందన్నారు.విశాఖపట్టణం నుంచి విజయనగరం జిల్లా బోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు బీచ్ రోడ్డును అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు.ప్రాజెక్టుల కోసం భిన్న మార్గాల్లో నిధులు సేకరించడంతో పాటుగా,టీపీటీ(టోల్-నిర్వాహణ-బదిలీ) పద్దతిలో ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు.టీఓటీ ప్రక్రియలో తొలుత 682కిలో మీటర్లుకు సంబంధించి 30ఏళ్ళకుగాను రూ.10కోట్లు ఆదాయం లభించడం జరిగిందన్నారు.వీటిల్లో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 442 కిలో మీటర్ల రహదారులు ఉన్నాయన్నారు.గ్రీన్‌ఫిల్డ్ ఎక్స్‌ప్రెస్ రోడ్డుల్లో 375కిలో మీటర్లు పొడవైన ఆరు రహదారులనున్నాయన్నారు.ప్రధాని నరేంద్రమోడీ దేశవ్యాప్తంగా 7600ల కిలోమీటర్లు గ్రీన్‌ఫిల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేలను రూ.3.3లక్షల కోట్లుతో చేపట్టారన్నారు. అందులో మన రాష్ట్రంలో రోడ్లు ఉన్నాయన్నారు.రహదారుల కనెక్టివిటి వల్ల ఆర్దికరంగం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు.రాష్ట్రంలో 6880కిలో మీటర్లు మేరకు జాతీయ రహదారుల విస్తరణ పెరిగిందన్నారు.రాష్ట్రంలో రూ.18వేలకోట్లు విలువైన రహదారుల ప్రాజెక్టులు పూర్తయ్యాయన్నారు.గిరిజన ప్రాంతాల్లో నాలుగులైన్ల రహదారి కనెక్టవిటీ కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు కేంద్ర ఆమోదం లభించిందని వివరించారు,రాజమండ్రి - రంపచోడవం- కొయ్యూరు,-అరకు- బౌదారా- విజయనగరం రహదారుల అనుసంధానం చేస్తూ నిర్మించేందుకు కేంద్రం అనుమతించింద న్నారు,. తూర్పు గోదావరి,విశాఖపట్టణం, విజయనగరం జిల్లాలోని సుదూర గిరిజన ప్రాంతాలను కలిపే సుమారు 380కిలో రెండు లైనుల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. మైదుకూరు-బద్వేలు-నెల్లూరు,మదనపల్లె-పీలేరు-తిరుపతి,అనంతపురం- గుంటూరు, కర్నూలు-దోర్నాల,అనంతపురం-మైదుకూరు రహదారులకు రాష్ట్ర పంపిన ప్రతిపాదనలపై కేంద్రం సుముఖతను వ్యక్తం చేసింది,ఈ దారుల నిర్మాణానికి మంజూరు నిచ్చిందన్నారు.రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధి,నూతనంగా అనుంసంధాన రోడ్ల నిర్మాణం తదితరంశాలపై సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.ఇప్పటికే రాష్ట్రంలో కొత్తగా జాతీయ రహదారుల అభివృద్ధికి సంబంధించిన అనేక ప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు తెలిపారుఈ నేపథ్యంలో సంబంధిత పనులకు అనుమతి,నిధుల విడుదల తదితరంశాలు విషయంలో అధికారులు సంబంధిత కేంద్ర మంత్రిత్వశాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో రహదారి రవాణా వ్యవస్థను పటిష్టం చేస్తోంది.దీంతో పాటుగా పోర్టుల నుంచి జాతీయ రహదారులను అనుసంధానం చేస్తూ పలు రహదారులను నిర్మిస్తోంది.పలు చోట్లు ఏపీ ప్రభుత్వ ప్రతిపాదన మేరకు రహదారులను ఆరులైన్లుగా ఏర్పాటు చేస్తున్నారు.అత్యవసర సమయాల్లోరహదారులపై విమానాలు ల్యాండింగ్ అయ్యే దిశలోను చర్యలు చేపడుతున్నారు.ఇందుకు సంబంధించి ఇటీవల ప్రకాశం జిల్లాలో ప్రయోగాత్మక కార్యక్రమం నిర్వహించారు.65వ జాతీయ రహదారి.5వ జాతీయ రహదారిని కలుపుతూ నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణం దాదాపు పూర్తి కావొచ్చింది.హైదరాబాద్- విజయవాడ రహదారిలో ఇప్పటికే జుపూడికి సమీపంలో -ఫ్లైవోవరు పూర్తయింది.కృష్ణా నదిపై వంతెన నిర్మాణం దాదాపు పూర్తయింది.దీంతో విజయవాడ వెళ్ళకుండానే ఇబ్రహింపట్టణం ఇవతలి నుంచే రాజధాని అమరావతిలోకి వాహనమార్గం ఏర్పడుతుంది.దీని వలన దాదాపు 50కిలో మీటర్లు దూరభారం కలసి వస్తోంది.ఎప్పుడు నిర్మాణం ప్రారంభించారా, అప్పుడే నిర్మాణం పూర్తి కావొచ్చిందనే రీతిలో ఈ వంతెన ఆశ్చర్యం కలిగిస్తోంది.ఈ పరిణామం ఉత్తర,కోస్తాంధ్ర జిల్లాలు,హైదారాబాద్ ప్రాంతాల వారికి ప్రయోజనంసీఎం జగన్మోహనరెడ్డి సూచనలకు అనుగుణంగా రాష్ట్రంలో ప్రతిపాదిత రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం యంత్రాంగం చర్యలు తీసుకుంది.ఇప్పటికే రాష్ట్రంలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న కీలక రహదారులతో పాటుగా జాతీయ రహదారులకు అనుసంధానంగా 25కిపైగా రోడ్లు నిర్మాణానికి చర్యలు చేపట్టింది. వాణిజ్య ,పారిశ్రామిక ప్రయోజనాలకు అనుగుణంగా రహదారి రవాణా వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు వీలుగా ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను కార్యచరణలోకి తీసుకుని వచ్చే దిశలో అధికారులు చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు.గత ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందన్నారు.

# పార్లమెంట్‌లో రెండు టిక్కెట్లు బిసిలకు కేటాయించాలి

## బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతికుమార్




**అమరావతి, డిసెంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** బీసీల కులగణన ఎక్కడ? అని , ప్రతి పార్లమెంట్‌లో 2 టిక్కెట్లు కేటాయించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి , రాష్ట్రయువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్ పేర్కొన్నారు.శనివారం గుంటూరు అమరావతి రోడ్‌లోని బీపి మండల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. కులగణన చేయకుండా తేదీలు మారుస్తూ సిఎం జగన్ బీసీలను మోసం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన అపుడు చేస్తాం, ఇపుడు చేసానతం అని టెలిఫోన్ నంబర్లు చెబుతున్నట్టు తేదీలు చెబుతున్నారని గానీ, కార్యాచరణలో ముందుకు పోవటం లేదన్నారు,. వైకాపా ప్రభుత్వం బీసీలకు వెన్నెముక అని బీసీలంటే బాక్వార్‌నడ క్యాస్ట్ కాదని, బ్యాక్‌బోన్ ఆఫ్ క్యాస్ట్ అని చెప్పిన జగన్ కులగణన చేయకుండా కులగణన విషయంలో మొదటి నుంచి వ్యతిరేక వైఖరి అవలంభిస్తున్న భాజపాకు తొత్తుగా మారి భాజపా చేతిలో కీలుబొమ్మగా మారిన సిఎం జగన్ కులగణన చేయకుండా బీసీలను మోసం చేస్తున్నారన్నారు..

ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి కులగణన టిక్కెట్లు తెలియజేసి జనాభా ధామాషా ప్రకారం ప్రతిపాదికను బీసలకు టిక్కెట్లు కేటాయించాలని క్రాంతికుమార్ విజ్ఞప్తి చేశారు.

# కాళేశ్వరంపై విచారణకు ఎందుకు ఆదేశించడం లేదు?: డా.లక్ష్మణ్



**హైదరాబాద్, డిసెంబరు 30 ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి ఎందుకు విచారణకు ఆదేశించడంలేదని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ ప్రశ్నించారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎస్ హయాంలో స్కామేశ్వరంగా మారిపోయిందన్నారు. నిర్మాణంలో అనేక తప్పిదాలు, పొరపాట్లు జరిగాయన్నారు. ప్లానింగ్, డిజైన్‌కు విరుద్ధంగా నిర్మాణం జరిగిందన్నారు. కాళేశ్వరం ఉదతంలో గత రాష్ట్ర ప్రభుత్వాన్ని పూర్తిస్థాయి సమాచారాన్ని అందించమని అడిగితే అందించలేదన్నారు. కాళేశ్వరం వైఫల్యానికి గత ప్రభుత్వ నిర్లక్ష్య విధానాలే అన్నారు. రాష్ట్ర సంపద దోపిడికి గురయిందన్నారు. 23 అంశాల్లో జవాబు చెప్పమని డ్యామ్ సేఫ్టీ అథారిటీ అడిగితే కేవలం 11 అంశాలకు మాత్రమే జవాబులు చెప్పి తప్పించుకున్నారన్నారు. కాళేశ్వరం ఉదంతాన్ని కాంగ్రెస్ పార్టీ చిన్నదిగా చూపించడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి ఎందుకు విచారణ ఆదేశించడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల రోజులు అవుతున్నా, మేడిగడ్డ ఘటనలో ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. గతంలో కాళేశ్వరంపై సిబిఐ విచారణ కోరిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఎందుకు సిబిఐ విచారణపై నోరుమెదపడం లేదన్నారు. కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరుపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. గుంపుగా మంత్రులు వెళ్లి, గుప్పడు మట్టిని తీసుకుని వచ్చినట్లు మంత్రుల వ్యవహారం ఉందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కలిసి ప్రజల కళ్లలో మట్టికొట్టేందుకు చూస్తున్నా యన్నారు. బిఆర్ఎస్ దారిలోనే కాంగ్రెస్ వెళ్లుందన్నారు. ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ విచారణకు ఆదేశించాలని, లేకపోతే కాంగ్రెస్‌ను కూడా ప్రజలు దోషిగా నిలబెడతారన్నారు.

# కీసర భూములపై విచారణ చేయించాలి

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి సీనియర్ నేత విహెచ్ వినతిపత్రం

**హైదరాబాద్, డిసెంబరు 30 ప్రభాతవార్త:** గత ప్రభుత్వం ధరణిపేరుతో ఇందిరాగాంధీ ఇచ్చిన భూములను తీసుకున్నారని ఈ భూములపై విచారణ చేయించాలంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు వినతిపత్రం అందించారు. అనంతరం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. కీసరలో 94 ఎకరాల భూమిని 10 మంది రైతులకు ఇందిరాగాంధీ సమయంలో భూములను ఇచ్చిందన్నారు. ఈ భూములను గతంలో ఉన్నన ప్రభుత్వం తీసుకుందన్నారు. ఈ విషయంలో జాయింట్ కలెక్టర్‌ను ప్రశ్నించినట్లు తెలిపారు. ఒక్కొక్క విల్లాను రెండున్నర కోట్లకు అమ్ముతున్నారని, కానీ ఆ భూముల వాళ్లు అడుక్కతింటున్నారన్నారు. ధరణి అంటే ధనవంతులకు ఉపయోగపడేది అన్నారు. కోర్టు కేసులో ఉన్నప్పుడు హుడా లే అవుట్‌కు ఎలా అనుమతి ఇస్తుందని ప్రశ్నించారు. ఇప్పుడు ఆ భూమి విలువ రూ.500కోట్లు అన్నారు. ఈ విషయంపై న్యాయ విచారణ చేయించాలని మంత్రికి వినతి పత్రం అందించినట్లు తెలిపారు. ధరణి ద్వారా వాళ్ల భూములు లాక్కున్నారన్నారు. ఈ విషయంపై రెవెన్యూ సెక్రటరీ పిలిపించి మంత్రి ప్రశ్నించారని, ఇందుకు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఇందిరాగాంధీ ఇచ్చిన భూములు తిరిగి వాళ్లకు వచ్చినప్పుడే నిజమైన బడుగు బలహీన వర్గాల పార్టీ అవుతుందన్నారు. ఇందిరాగాంధీ ఇచ్చిన భూములు తిరిగి పేదలకు వచ్చేలా చేస్తామని ఖమ్మం సభలో రాహుల్‌గాంధీ హామి ఇచ్చారన్నారు.

# ప్రజలను మభ్యపెట్టేందుకు దరఖాస్తులు తీసుకోవడంలేదు

## ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతాం

## బిఆర్ఎస్ నాయకులు నోరు జారి మాట్లాడొద్దు

## టిపిసిసి ఎస్టీసెల్ చైర్మన్ బెల్లయ్యనాయక్

**హైదరాబాద్, డిసెంబరు 30 ప్రభాతవార్త:** ప్రజలను మభ్యపెట్టేందుకు దరఖాస్తులను తీసుకోవడం లేదని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ స్కీంలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని టిపిసిసి ఎస్టీసెల్ చైర్మన్ బెల్లయ్యనాయక్ పేర్కొన్నారు. ఈవిషయంలో కడియం శ్రీహరికి అనుమానం అవసరం లేదన్నారు. శనివారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కొత్త ప్రభుత్వంలో ప్రజలు ఆరు గ్యారెంటీ స్కీంల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకుంటున్నారని, అయితే డిప్యూటీ సిఎంగా పనిచేసిన కడియం శ్రీహరిలాంటి వారు నోరు జారి మాట్లాడుతున్నారని, ఇలా మాట్లాడటం పద్ధతి కాదన్నారు. చెట్లకు, పుట్టకు రైతుబంధు ఇవ్వదలుచుకోలేదని, ముందు అది తేలాలన్నారు. 10 సంవత్సరాలుగా ఒక్క తెల్ల రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. భర్త చనిపోయి పెన్షన్ కోసం మహిళలు ఎదురు చూస్తున్నారని, ఒక్క పెన్షన్ అయినా ఇచ్చారా అంటూ ప్రశ్నించారు. 20 రోజులకే మాటలు జరుగుతున్నాయని ఎందుకు భయం అంటూ ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్ష కోట్లు నీళ్లలో పోశారన్నారు. 200 సంవత్సరాలు ఉండాల్సిన డ్యాంలు ఐదు సంవత్సరాలకే ఎందుకు కుంగుతున్నాయని ప్రశ్నించారు. సమీక్షలు చేస్తే డైవర్ట్ ఎలా అవుతుందని ప్రశ్నించారు. బిఆర్ఎస్ వాళ్లు పిచ్చి మాటలు బంద్ చేయాలన్నారు. మీకు దమ్ముంటే మీ నియోజకవర్గంలో ఉన్న వారికి ఎమ్మెల్యేగా దగ్గరుండి దరఖాస్తులు చేయించాలన్నారు. మీకు ఇచ్చిన ప్రతి హామిని అమలు చేస్తామంటూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రతిపౌరుడు దరఖాస్తు చేసుకోవాలని, బిఆర్ఎస్ మాటలు విని దరఖాస్తు చేయకపోతే నష్టపోతారన్నారు. ఇరిగేషన్‌లో జరి గిన అవినీతి లక్షకోట్లపైనే జరిగిందన్నారు. చెరువుల పూడికతీతకి రూ.25వేల కోట్లలో రూ.10 వేల కోట్లు కూడా ఖర్చుచేయలేదన్నారు. కాళేశ్వరం రీడిజైన్ చేయడం తప్పా అంటూ ప్రశ్నించారు. ఫేజ్ 3లో టెండర్ వేయకుండా 3వ టిఎంసికిఎలా కాంట్రాక్టర్‌కి కేటాయిస్తారని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వం కాళేశ్వరం రీడిజైన్ పేరుతో డైవర్ట్ చేసి కోట్లు వెనకేసుకున్నారని, ప్రభుత్వం విచారణ జరిపించాలని, తప్పు చేసిన వారు జైలుకు వెళ్లాల్సిందే అన్నారు.

# లోకసభ స్థానాలకు ఇంచార్జ్, కో-ఇంచార్జ్‌ల నియామకం

## యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా హెడ్ మను జైన్ ఖరారు

**హైదరాబాద్, డిసెంబరు 30 ప్రభాతవార్త:** లోకసభ ఇంచార్జ్, లోకసభ కో ఇంచార్జ్‌లను సోషల్ మీడియా తెలంగాణ ప్రదేశ్ యూత్‌కాంగ్రెస్ నేషనల్ హెడ్ మనుజైన్ నియమించారు. నిజామాబాద్-నారాల నిహార్, మహబూబ్‌నగర్-లక్ష్మీకాంత్‌రెడ్డి, భువనగిరి రామకృష్ణయాదవ్, ఖమ్మం -బెల్లం కొండశరత్‌గౌడ్, మల్కాజిగిరి-సోని, చేవెళ్ల దుర్గం శ్రీహరిగౌడ్, నాగర్‌కర్నూల్-జయంత్, నల్గొండ-సుల్తాన్, ఆదిలాబాద్ రాజ్‌కుమార్, పెద్దపల్లి అరుణ్ వాల్మీకి, కరీంనగర్-కురుమయ్య, జహీరాబాద్ శివకుమార్, మెదక్-సంతోష్, సికింద్రాబాద్ -రెహమాన్‌అన్సారీ, హైదరాబాద్ - అజీబ్ రహమాన్, వరంగల్- నూరుద్దిన్, మహబుబాబాద్ నవీన్, కో ఇంచార్జ్‌లుగా నిజా మాబాద్-లక్ష్మారెడ్డి, మహబూబ్‌నగర్- హుస్సేన్, ఫరీదుద్దిన్, భువనగిరి నితిన్, ఖమ్మం నూరుద్దిన్, మల్కాజిగిరి గణేష్‌నాయక్, నాగర్‌కర్నూల్ జయకర్‌రెడ్డి, నల్గొండ రమావత్ సేవాలు నియమించారు.

# గ్యారంటీల దరఖాస్తు ఫారాలను కొనుగోలు చేయొద్దు

## కొత్త రేషన్ కార్డుకు తెల్ల కాగితంపై దరఖాస్తు చేసుకోవచ్చు

## దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, డిసెంబరు 30 ప్రభాతవార్త:** ప్రజాపాలనకు సంబంధించిన దరఖాస్తులను ఎవరూ కూడా కొనుగోలు చేయవద్దని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ ప్రజలకు తెలిపారు. శనివారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా జిహెచ్ఎంసి పరిధిలోని అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను కమిషనర్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల కోసం ప్రభుత్వం ఎలాంటి దరఖాస్తు ఫారంలు విడుదల చేయలేదని స్పష్టం చేశారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని చిక్కడపల్లి వార్డు కార్యాయం, రామ్‌నగర్‌లోని ఎస్ఆర్టీ క్వార్టర్స్ సామాజిక భవనంలో ప్రజాపాలన కేంద్రాలను ఆయన సందర్శించారు. సామాజిక మాధ్యమాల్లో కనిపిస్తున్న ఫారం నిజం కాదని, కొత్త రేషన్ కార్డుకు ఎవరైనా దరఖాస్తు చేయాలనుకుంటే తెల్ల కాగితంపై కుటుంబ సభ్యుల వివరాలు రాసి తమ సిబ్బందికి ఇవ్వాలన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో నగర వాసులు అభయహస్తం పథకానికి దరఖాస్తు చేసుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు జిహెచ్ఎంసి పరిధిలో 150వార్డులు, కంటోన్మెంట్‌తో కలిసి నగరంలో మొత్తం 650 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. వార్డుల వారీగా నిర్దేశించిన నాలుగు దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లలో ప్రజల కోసం షామియానా, కుర్చీలు ఏర్పాటు చేశామన్నారు. మెట్రోవాటర్ బోర్డు ద్వారా తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలు, వృద్ధులు, వికలాంగుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా విల్‌చైర్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఒక్క కేంద్రంలో నాలుగు కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీరిస్తున్నామన్నారు. శుక్రవారం వరకు అభయహస్తం పథకం కింద 5,69,753 దరఖాస్తులు అందగా ఇతర దరఖాస్తులు 71,326 వచ్చాయన్నారు. అందరికి దరఖాస్తు ఫామ్స్‌లు అందేలా 40లక్షల దరఖాస్తులను ప్రింట్ చేశామన్నారు. తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు భాషల్లో హైదరాబాద్‌లో దరఖాస్తులు అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి కౌంటర్ వద్ద ఈ ఫారాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఎవరు దరఖాస్తు ఫారాలను కొనుగోలు చేయవద్దని, దరఖాస్తులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డిసెంబరు 31, జనవరి 1వ తేది సెలవు కారణంగా రెండు రోజుల పాటు దరఖాస్తులు స్వీకరించబడవన్నారు. తిరిగి జనవరి 2 నుంచి 6వ తేదీ వరకు నిర్దేశించిన కౌంటర్‌లలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు.

# ప్రయాణికులకు మెరుగైన సేవలే లక్ష్యం

## త్వరలో 1000 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి తెస్తాం: మంత్రి పొన్నం ప్రభాకర్

## రాజధాని ఎసి, స్లీపర్ బస్సులను ప్రారంభించిన మంత్రి



శనివారం ఎన్టీఆర్‌మార్గ్ వద్ద రాజధాని ఎసి స్లీపర్ బస్సులను ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్. చిత్రంలో ఆర్టీసి ఎండి సజ్జనార్ తదితరులు

**హైదరాబాద్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశలో త్వరలో 1000 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించనున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. శనివారం ఎన్టీఆర్ మార్గ్‌లో ఉన్న డాక్టర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నూతనంగా అత్యాధునిక హంగులతో అందుబాటులోకి తీసుకువచ్చిన 50 ఎక్స్‌ప్రెస్, స్లీపర్ కమ్ సీటర్, రాజధాకి ఎసి బస్సులను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కమిషనర్ గద్వాల విజయలక్ష్మి, రవాణాశాఖ కమిషనర్ జ్యోతిబుద్ధ ప్రకాష్, ఆర్టీసి ఎండి విసి సజ్జన్నార్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. బస్సులను ప్రారంభించిన అనంతరం మంత్రితో పాటు అధికారులు కొత్త బస్సుల్లో కొంత దూరం ప్రయాణించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, సిఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలుబెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు పథకానికి మహిళల నుంచి అనూహ్య స్పందన వస్తోందని, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన 20 రోజుల్లోనే 6 కోట్ల మంది మహిళలు బస్సుల్లో ప్రయాణం చేశారని చెప్పారు. ఉద్యోగుల సంక్షేమం, ఆర్టీసి పరిరక్షణకు పెద్దపీట వేస్తామని, ఉద్యోగులకు సంబంధించిన బకాయిలను వీలైనంత త్వరగా విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామని పొన్నం వెల్లడించారు. బస్సుల్లో మహిళలకు భద్రత, మౌలిక సదుపాయాల కల్పనలో పెద్దపీట వేస్తామన్నారు.

ఆర్టీసీ అనేది ప్రజల సంస్థ అనీ కాపాడేందుకు ప్రభుత్వానికి సహకారం అందించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఎండి సజ్జన్నార్ మాట్లాడుతూ ఈ నెల 9న ఉచిత బస్సు సేవలను ప్రారంభించిన తర్వాత గతంలో ఓఆర్ 69శాతం ఉండగా, ప్రస్తుతం 88 శాతానికి చేరుకున్నదని, కొన్ని డిపోలలో 100 శాతంకూడా వస్తోందన్నారు. ప్రభుత్వం ఆదేశాల తో కేవలం 48గంటల్లోనే ఉచిత బస్సు పథకాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు.

నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఆర్టీసిఅందరి జీవితాల్లో మిళితమైందని, బస్సు ఎక్కని వారు ఉండరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ కార్పోరేటర్ విజయారెడ్డి, ఆర్టీసి సిఓఓ డాక్టర్ రవిందర్, ఈడీలు మునిశేఖర్, వెంకటేశ్వర్లు, కృష్ణకాంత్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గడీల నుండి గ్రామాలకు



## ఓరుగల్లులో ప్రజాపాలనకు విశేష స్పందన

## గ్రామాల్లో జనజాతర

## వేల సంఖ్యల్లో వినతులు

## గ్రామసభల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు బిజీ, బిజీ

## ప్రజాపాలనకు రెండు రోజులు బ్రేక్

## జనవరి 2 నుండి 6 వరకు

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలను అమలుపర్చడంలో సీఎం రేవంత్ టీమ్ దూకుడు పెంచింది. ఎన్నికల మ్యానిఫెస్టో సందర్భంగా సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామిని గడప గడపకు తీసుకెళ్లడానికి డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నాయి. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో ఇంచార్జి మంత్రుల ఆధ్వర్యంలో 12 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే గ్రామ సభలలో పాల్గొంటూ సుడిగాలి పర్యటన చేస్తున్నారు. కాగా గత 14 సంవత్సరాలుగా గూడు లేని నిరుపేదలు ఎప్పుడెప్పుడా ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు ప్రజల వద్దకే అధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చి వినతులు స్వీకరిస్తున్న నేపథ్యంలో గ్రామంలో జనజాతర తలపిస్తుంది. ప్రజల నుండి వేల సంఖ్యల్లో వినతులు రావడం నూతనంగా ఎన్నికైనా ఎమ్మెల్యేలు, అధికారులు, గ్రామ సభల ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్నారు. కాగా ఒక హన్మకొండ జిల్లా వ్యాప్తంగా గత నాలుగు రోజులుగా 91622 దరఖాస్తులను స్వీకరించినట్లు అధికారులు శనివారం వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలనకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుంది. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు అవుతాయా లేదా అనే ప్రజల సందేహాలను నివృతి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుంది. ఇప్పటికే ఆరు గ్యారంటీలు రెండు గ్యారంటీలను అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. మిగతా గ్యారటీలను ఒక్కొక్కటిగా వంద రోజుల్లో అమలు చేస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. పారదర్శక ప్రజాపాలన అందిస్తామని నూతనంగా ఎన్నికైన మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజలకు భరోసానిస్తుండటం గ్రామాల్లో నివేశన స్థలాలు లేక ఇండ్లు లేక ఎదురుచూస్తున్నటువంటి పేదలకు కొంత ఉపశమనం ఈ ప్రభుత్వం కల్పిస్తుందని గ్రామాల్లో ప్రజలు చర్చించుకోవడం విశేషం. ఆరు గ్యారంటీల్లో భాగంగా గత కొన్ని సంవత్సరాలుగా ఉమ్మడి కుటుంబంలో నుండి వేరుకాపురంగా జీవనం కొనసాగిస్తున్న నిరుపేదలకు కొత్తవారికి రేషన్ కార్డులు వస్తాయని, వంద యూనిట్ల నుండి 200 యూనిట్ల వరకు గృహ అవసరాలకు ఉచిత విద్యుత్ సదుపాయం కలుగుతుందని, 2వేల నుండి 4 వేల వరకు పెన్షన్ వస్తుందని, వికలాంగులకు 6వేలు రైతు బరోసా క్రింద ఎకరాకు 15వేల చొప్పున అందుతుందని, మహిళలకు దీపం పథకం కింద 500లకే గ్యాస్ సిలెండర్ వస్తుందని, మహిళకు చేయూతలతో భాగంగా 50 ఏండ్ల లోపు మహిళలకు 2500 వస్తాయని పేద ప్రజలు, లబ్ధిదారులు సంతోషాన్ని వెలిబుచ్చుతున్నారు. ఉద్యోగాలు లేక పట్టణాలకు వలస వెళ్లిన నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఏడాది లోపే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇటీవలనే సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో నిరుద్యోగులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కౌలు రైతులకు సైతం, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12వేల రూపాయలు తప్పక అమలు చేస్తామని, అదేవిధంగా రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేస్తామని గ్రామ సభల్లో పాల్గొంటున్న అధికార పార్టీ ఎమ్మెల్యేలు భరోసానిస్తుండటంతో ప్రజలు సంతోషాన్ని వెలిబుచ్చుతున్నారు. కాగా నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేడు, రేపు రెండు రోజులు ప్రజాపాలనకు సెలవు ప్రకటించడంతో తిరిగి జనవరి 22 నుండి 6 వరకు మళ్లి ప్రజాపాలనతో దరఖాస్తులు స్వీకరిస్తామని మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు ప్రకటించారు.

# దేశంలో అప్పులు లేని రాష్ట్రాలు, విద్యుత్ సంస్థలు లేవు

## పాలన చేతగాకనే మంత్రులు అప్పుల గురించి మాట్లాడుతున్నారు

## బిఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్30:** దేశంలో అప్పులు లేని రాష్ట్రాలు, విద్యుత్ సంస్థలు లేవని, దేశానికి కూడా అప్పు ఉందని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. అన్ని రాష్ట్రాల్లోని విద్యుత్ సంస్థలు అప్పులు, నష్టాల్లోనే ఉన్నాయని పేర్కొన్నారు. బిఆర్ఎస్ శాసనసభ పక్ష కార్యాలయంలో శనివారం సాయంత్రం మీడియాతో ఆయన మాట్లాడారు. మొన్నటి దాకా కాంగ్రెస్ ఏలిన రాజస్తాన్‌లో కూడా విద్యుత్ సంస్థలు రూ.89వేల కోట్ల అప్పుల్లో ఉన్నాయన్నారు. ప్రభుత్వాన్ని నడపలేక మంత్రులు అబద్దాలాడుతున్నారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ మా అప్పుల గురించి చెప్పిందని, ప్రభుత్వంలోకి వచ్చాక కూడా అదే చెబుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలన చేతగాక పిచ్చి మాటలు చెబుతున్నారని, మేనేజ్‌మెంట్ చేతగాక అప్పుల గురించి మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అవకాశం ఇచ్చి 25 రోజుల పైనే అవుతుందని, పథకాలు ఎప్పుడు వస్తాయని ప్రజలు ఎదురు చూస్తుంటే అప్పులు అప్పులు అని పాడిందే పాడుతున్నారన్నారు. అసెంబ్లీలో శ్వేతపత్రాలు పెట్టారు, మేము సమాధానం కూడా చెప్పాం, ఈ రోజు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క జిల్లా పర్యటనలో అవే అప్పుల గురించి చెబుతున్నారని, కరెంట్ రంగంలో మేము సాధించిన ప్రగతి ఇప్పటికే వివరించామన్నారు. 2014లో విద్యుత్ రంగంలో మీరు మిగిల్చిన అప్పు రూ.22వేల కోట్లు అని, అయినా 3 గంటల కరెంట్ ఇవ్వలేక పోయారన్నారు. అదే అప్పుడు ఇప్పుడు నాలుగు రెట్లు అయిందని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో చేసిన అప్పులే పెరిగిపోయాయని జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. దేశంలో 24 గంటల కరెంట్ ఇచ్చిన ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వమేనని, 24 గంటల కరెంట్‌ను ప్రజలకు ఇవ్వకుండా తప్పించుకునేందుకు యత్నిస్తున్నారని మండి పడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసినప్పటికీ రైతులకు 24 గంటల కరెంట్ నిరంతర విద్యుత్ అందించినున్నట్లు చెప్పారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్టు సబ్ క్రిటికల్ టెక్నాలజీ గురించి భట్టి విక్రమార్క పదే పదే మాట్లాడుతున్నారని, సబ్ క్రిటికల్ టెక్నాలజీ ఆధారంగా ఇప్పటికీ కూడా 30కి పైగా విద్యుత్ కేంద్రాలు నడుస్తున్నాయన్నారు. చట్టంలోనే తర్వాత సబ్ క్రిటికల్ టెక్నాలజీని మార్చుకోవచ్చని ఉందని, మేము ఫాలో అయ్యాం, గతంలో ఇదే విషయాన్ని అసెంబ్లీలో చెప్పామన్నారు. భట్టి విక్రమార్క లేని సమస్యను పెద్దదిగా చూపే ప్రయత్నం చేస్తున్నారని, కాంగ్రెస్ నాయకులు పాలన చేతగా కపోతే ఈ విషయం చెప్పాలని తప్పుపట్టారు. ప్రజాపాలన దరఖాస్తులో అకౌంట్ నెంబర్ ఇవ్వాలని ఎందుకు అడగలేదని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ వచ్చింది కరెంట్ పోయిందని ప్రజలు మాట్లాడుకుంటున్నారన్నారు.

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్లు




**హైదరాబాద్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** కొత్త సంవత్సరం వేడుకల్లో గంజాయి వ్యసనసరులకు అమ్మి సొమ్ము చేసుకునేందుకు ఒడిషాలోని రాయగడ జిల్లా నుంచి గంజాయిని హైదరాబాద్‌కు తరలించిన ముగ్గురు అంతరాష్ట్ర స్మగ్లర్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి ఏడున్నర కిలోల గంజాయిని జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి శ్రీబాల శనివారం మీడియాకు వెల్లడించారు. ఆసిఫాబాద్‌కు చెందిన దేవర వంశీ (22) సెల్‌ఫోన్ల వ్యాపారి. అయితే ఇతను వారాసిగూడలో వుంటూ గంజాయి వ్యసనపరుడుగా మారాడు. ఇదే సమయంలో నగరం లోని అనేక ప్రాంతాలలో ఇతనికి గంజాయి వ్యసనసరులతో దోస్తానా వుంది. ఈ క్రమంలో ఒడిషాలోని రాయగడలో గంజాయికొని హైదరాబాద్‌కు తరలించే క్రమంలో అక్కడి పోలీసులకు చిక్కి జైలుపాలయ్యాడు. అక్కడి జైల్లో వున్న సమయంలో రాయగడకు చెందిన మానస్ రాజన్ (26), చందన్ కుమార్ (25) అనే స్మగ్లర్లతో పరిచయం ఏర్పడింది. వీరు తాముండే ప్రాంతంలో తక్కువ ధరకు గంజాయి కొని దానిని ఇతర ప్రాంతాలకు తరలించి అధిక ధరకు అమ్మేవారు. ఈ క్రమంలో వంశీ సూచనల మేరకు వీరిద్దరు ఏడున్నర కిలోల గంజాయికి కిలో ఐదు వేల రూపాయలకు రాయగడలో తమకు తెలిసిన స్మగ్లర్ వద్ద నుంచి ఖరీదు చేసి దానిని హైదరా బాద్‌కు తరలించి వంశీకి ఇచ్చారు. ఆది వారం నాడు జరిగే కొత్త ఏడాది వేడుకల్లో దీనిని అధిక ధరకు వ్యసనపరులకు అమ్మేందుకు యత్నిస్తుం డగా దీనిపై సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ నేతృత్వంలోని పోలీసు బృందంతో పాటు వారాసిగూడ పోలీసులు ఆదివారం ఉదయం వారాసిగూడలోని వంశీ ఇంటిపై దాడి చేయగా ముగ్గురు స్మగ్లర్లు దొరికిపోయారు. వీరి వద్ద నుంచి ఏడున్నర కిలోల గంజాయిని జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం వారాసిగూడ పోలీసులకు అప్పగించారు.

# ట్రాఫిక్ పెండింగ్ చలాన్ల అప్‌డేట్

## 33.81చలాన్ల క్లియర్, రూ.29.45 కోట్ల వసూలు

**హైదరాబాద్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెండింగ్‌లో వున్న ట్రాఫిక్ చలాన్ల సమస్యను పరిష్కరించేందుకు సర్కారు ప్రకటించిన రాయితీకి ప్రజల నుంచి భారీ స్పందన వస్తోంది. శనివారం నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 33.81 లక్షల పెండింగ్ చలాన్లు క్లియర్ కాగా ఈ సందర్భంగా సర్కారు ఖజానాకు 29కోట్ల 45 లక్షల రూపాయల ఆదాయం వచ్చింది. ఇందులో హైదరాబాద్ కమిషనరేట్‌లో అత్యధికంగా 11.17 లక్షల చలాన్లకుగానూ ఏడు కోట్ల 70 లక్షల రూపాయలు, రాచకొండ పరిధిలో మూడు లక్షల 50 వేల చలాన్లకుగానూ రెండు కోట్ల 86 లక్షల రూపాయలు, సైబరాబాద్ పరిధిలో ఆరు లక్షల 23 వేల చలాన్లకుగానూ ఆరు కోట్ల 31 లక్షల రూపాయలు వసూలయ్యాయి. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో కూడా భారీగా పెండింగ్ చలాన్లు క్లియర్ అయ్యాయి.

# రవాణా శాఖలో ముగ్గురు జెటిసిల బదలీ

**హైదరాబాద్, డిసెంబర్ 30 , ప్రభాతవార్త :** రాష్ట్ర రవాణాశాఖలో ముగ్గురు జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్స్( జేటిసీ)లను బదలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు రవాణాశాఖ ముఖ్యకార్యదర్శి కెఎస్ శ్రీనివాస రాజు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ జేటిసీగా ఉన్న పాండురంగా నాయక్‌ను హైదరాబాద్ జేటిసి అడ్మిన్‌గా, జేటిసి అడ్మిన్‌గా ఉన్న జి.మమతాప్రసాద్‌ను హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్ పోర్టు విజిలెన్స్ (ఐటి అండ్ వింగ్ )కు బదలీ చేశారు. హైదరాబాద్ జేటిసి (ఐటి ఆండ్ వింగ్)గా ఉన్న సి రమేష్‌ను హైదరాబాద్ జేటిసి అండ్ ఆర్టీఎగా బదలీ చేశారు.

# గిగ్ ,ప్లాట్‌ఫాం కార్మికులకు సామాజిక భద్రత బీమా

## ఆటో డ్రైవర్లు, హోంగార్డులు, జర్నలిస్టులకు కొనసాగింపు

**హైదరాబాద్,డిసెంబర్30,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఆటోడ్రైవర్లు, హోంగార్డులు, జర్నలిస్టులకు కల్పిస్తున్న సామాజిక భద్రత పథకాన్ని కొత్తగా గిగ్ , ప్లాట్‌ఫాం కార్మికులకు కూడా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకంలో భాగంగా రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం వర్తిస్తుంది. ప్రమాదబీమా మొత్తం ప్రభుత్వమే చెల్లిస్తుంది. లబ్ధిదారుడు ప్రమాదవశాత్తు మంణిస్తే రూ. 5 లక్షల బీమాను ప్రభుత్వం చెల్లిస్తుంది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం శనివారం జారీ చేసింది.

# సీనియర్ అడ్వకేట్లుగా అర్హులు దరఖాస్తు చేసుకోండి

## జనవరి 31 ఆఖరు తేదీ: హైకోర్టు రిజిస్ట్రార్

**హైదరాబాద్, డిసెంబర్ 30,ప్రభాతవార్త:** సీనియర్ న్యాయవాదులుగా గుర్తింపుకు సంబంధించి అర్హులైన సీనియర్ న్యాయవాదులు దరఖాస్తు చేసుకోవాలని హైకోర్టు సూచించింది. ఈ మేరకు శుక్రవారం హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు. మార్గదర్శకాలను కూడా ఇచ్చారు. దరఖాస్తులను జనవరి 31 సాయంత్రం 5 గంటలలోగా రిజిస్ట్రార్ జనరల్‌కు సమర్పించాలని సూచించారు. సీనియర్ న్యాయవాదుల ఎంపికకు సంబంధించి ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో నలుగురు సభ్యులతో ఉన్న కమీటి ఆఫ్ డిసిగ్నేషన్ ఆఫ్ సినియర్ అడ్వకేట్ కమిటి ఎంపిక చేస్తుంది. ఈ కమిటిలో సిజేతో పాటు ఇద్దరు సీనియర్ మోస్ట్ జడ్జీలు, అడ్వకేట్ జనరల్‌తో ఉంటారు. ఈ కమిటి మరొక సభ్యుడిని ఎంపిక చేస్తుంది. మొత్తం 5 మందితో కూడిన కమిటీ సినియర్‌అడ్వకేట్ల దరఖాస్తులకు పరిశీలించి హైకోర్టుమార్గదర్శకాల ప్రకారం అర్హులను ఎంపిక చేస్తుంది. ఇంకా అదనపు సమాచారం కోసం హైకోర్టు వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

# ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి ప్రోగ్రామ్స్‌ను సమీక్షించాలి

## విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి టిపియూఎస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి ప్రోగ్రామ్స్ వల్ల విద్యార్థులకు సరైన న్యాయం జరగడం లేదని.. వాటిపై సమీక్షించి మార్పులు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) కోరింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మంతరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాతు సురేష్ విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంకు శనివారం సచివాలయంలో విజ్ఞప్తి చేశారు. ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి ప్రోగ్రామ్స్ వల్ల విద్యార్థులకు సరైన న్యాయం జరగడం లేదని ఉపాధ్యాయులకు బోధన సమయం తక్కువ అయిపోయి, రాతపని ఎక్కువ అవ్వడం వలన ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. వాటిపై పూర్తిస్థాయిలో సమీక్షించి రెండు, మూడు రోజుల్లో మార్పులు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారని సంఘం నాయకులు తెలిపారు. కమిషనర్ ఒక విషయం చెబితే జిల్లా విద్యాశాఖ అధికారులు ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క మాదిరిగా మెసేజ్స్ పెడుతున్నారని అందుకు అలా కాకుండా చూస్తామని అధికారులు చెప్పారని తెలిపారు.




# సూపర్ మాస్ సాంగ్: కుర్చీ మడతపెట్టి...

ప్రముఖ నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ భారీస్థాయిలోనిర్మిస్తున్న చిత్రం గుంటూరు కారం.. కోసం సూపర్ స్టార్ మహేష్‌బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముచ్చటగా మూడోసారి చేతులు కలిపారు.. అతడు, ఖలేజా వంటి క్లాసికల్ చిత్రాలను అందించిన నటుడు దర్శకుడు కలయికలో వస్తున్న సినిమా కావటంతో గుంటూరు కారంపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి... చిత్రం బృందం ఇప్పటికే ధమ్ మసాలా,,, హే బేబీ,,, అనే రెండు పాటలను , అలాగే మునుపెన్నడూ లేనివిధంగా మహేష్‌బాబు యొక్క మాస్ అవతార్‌ను పరిచయం చేస్తూ టీజర్‌ను విడుదల చేశారు. సంక్రాంతి పండుగకు ప్రపంచ వ్యాప్తంగా బాక్సాఫీసు వద్ద భారీ ఎత్తున రమణ గాడి రుబాబు ...ఉంటుందని మేకర్స్ హామీ ఇస్తున్నారు.. ప్రముఖ స్వరకర్త థమన్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.. దమ్ మసాలా పాట విడుదల కాగానే సోషల్‌మీడియాలో వైరల్ అయ్యింది. హే బేబీ పట కూడ సోషల్ మీడియాలో ఊపందుకుంది.. పాటపై అనేక రీల్స్, షారన్టలు వస్తున్నాయి. ఇపుడు యూనిట్ మూడో పాటగా హై ఓల్టేజ్ మాస్ నంబర్ కూర్చీ మడతపెట్టి.. పాటను విడుదల చేశారు. న్యూఇయర్ సెలబ్రేషన్స్‌ను మరింత మాస్‌గా మరియు ఎనర్జిటిక్‌గా చేయాలనే లక్ష్యంతో యూనిట్ ఈ పాటను విడుదలచేసింద.. ఈపాటలో అదిరిపోయే బీట్‌లు, గ్రామీణ ప్రాంతాల్లోమనం వినే జానపద శైలి సాహిత్యం ఉన్నాయి. రామజోగయ్యశాస్త్రి ఈ పాటకు సాహిత్యం అందించారు..యువ అందాల తార శ్రీలీల ఈసినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది.. మహేష్‌తో కలిసి ఆమె వేసిన డ్యాన్స్ స్టెప్పులు చాలా ఎనర్జిటిక్‌గా ఉన్నాయి.. ఈ స్టెప్పులకు థియేటర్లు కచ్చితంగా షేక్ అవుతాయని అంటున్నారు. ఈచిత్రంలో మీనాక్షిచౌదరి మరో హీరోయిన్‌గా నటిస్తోంది... రమ్యకృష్ణ, ప్రకాష్‌రాజ్ సహా పలువురు ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. గుంటూరుకారం చిత్రం ఇటీవలే షూటింగ్ పూర్తిచేసుకుంది.. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.

# 'తండేల్' షూటింగ్‌లో సాయిపల్లవి జాయిన్

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సక్సెస్‌ఫుల్ డైరెక్షన్ చందూ మొండేటి, ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ క్రేజీ కాంబినేషన్‌లో మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ తండేల్... ఇటీవలే సెట్స్‌పైకి వెళ్లింది.. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు.. ఈసినిమా షూటింగ్ ఉడిపిలో ప్రారంభమైంది.. షూటింగ్ ఇపుడు గోకర్ణకు షిఫ్ట్ అయ్యింది.. ఈచిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న సాయిపల్లవి టీంలో జాయిన్ అయ్యింది.. ఈచిత్రంలో రాజు అనే జాలరి పాత్రలో నాగచైతన్య నటిస్తున్నారు... ఆయన మనసుని గెలుచుకున్న అమ్మాయిగా సాయిపల్లవి



కన్పింనుంది.. ఇందులో అద్భుతమైన మ్యాజికల్ లవ్‌స్టోరీని చూడబోతున్నారు. తండేల్ వరల్డ్ నుంచి హీరోయిన్ స్నీక్ పీక్ విడుదలచేశాను.. ఈఇమేజ్‌లో సాయిపల్లవి బీచ్‌లో నిలబడి సూర్యోదయాన్ని ఆస్వాదిస్తున్నట్టు కన్పిస్తోంది... అందమైన పల్లెటూరి అమ్మాయిగా సాయిపల్లవి ఆకట్టుకుంటోంది.. యదార్ధ సంఘటలన కథ ఆధారంగా ఈచిత్రం తెరకెక్కుతోంది.. షూట్ ప్రారంభంచేముందు టీం ఇంటెన్స్ ప్రీప్రొడక్షన్ వర్క్‌చేసింది..నాగచైతన్య తనపాత్ర కోసం కంప్లీట్ మేకోవర్ అయ్యారు.. అత్యున్నత సాంకేతిక నిపుణులు ఈచిత్రానికి పనిచేస్తున్నారు. కథలో సంగీతానికి మంచి స్కోప్ ఉన్నందున ,జాతీయ అవార్డు విన్నింగ్ కంపోజర్ రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ తన సౌండ్‌ట్రాక్‌లు, బ్యాగ్రౌండ్ స్కోర్‌తో ప్రేమకథను అందంగా తీర్చిదిద్దుతున్నారు..

# సంక్రాంతికి ఫస్ట్‌లుక్, టైటిల్




మరికొద్ది రోజుల్లో రానున్న సంక్రాంతి రెబలస్టార్ ఫ్యాన్స్‌కు రెట్టింపు సంతోషానిన తీసుకురా బోతోంది.. ప్రభాస్, డైరెక్టర్ మారుతి కాంబినేషన్‌లో రూపొందుతున్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌మూవీ ఫస్ట్‌లుక్, టైటిల్‌ను సంక్రాంతి సందర్భంగా రిలీజ్ చేయబోతున్నారు.. ఈసినిమా లో ప్రభాస్ ఇప్పటి దాకారా చూడని కొత్తలుక్‌లో , క్యారెక్టర్‌లో కన్పించ బోతున్నారు.. ప్రభాస్‌తో చేస్తున్న ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్టు గురించి నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అప్‌డేట్‌ను షేర్ చేసింది.. డైనోసార్ డార్లింగ్ గా ఎలా మారాడో తెలుసుకునేందుకు రెడీగా ఉండండి.. సంక్రాంతి రోజున ఫస్ట్‌లుక్, టైటిల్ అనౌన్స్ చేస్తున్నాం.. అంటూ ఈసంస్థ ట్వీట్ చేసింది.. టాలీ వుడ్ సూపర్‌డైరెక్టర్ మారుతి, ప్రభాసనను సరికొత్తగా సిల్వర్ స్క్రీన్‌పై నరపజెంట్ చేస్తాడనే నమ్మకం ప్రతి ఒక్కరిలో ఉంది.. డార్లింగ్ ఫ్యాన్స్‌కు ఒక స్పెషల్ మూవీ ఇవ్వాలనే స్ట్రాంగ్ కన్విక్షన్‌తో ఈ ప్రాజెక్టుకోసం బ్లడ్ అండ్ స్వెట్ పెట్టి పనిచేస్తున్నారు మారుతి.. ప్రభాస్, మారుతి మూవీ రెగ్యులర్ షూటింగ్‌లో ఉన్నా ఇప్పటి దాకా ఈసినిమా నుంచి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఏదీ రాలేదు.. ఇపుడు ఈమూవీ నుంచి ఫస్ట్‌లుక్, టైటిల్ ప్రకటన రావటంతో రెబల్‌స్టార్ ఫ్యాన్స్ హ్యాపీగా ఫీలవుతున్నారు.. ఈసినిమాను టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.





# ఫ్యాన్స్ గుండెల్లో కుంపటి....

అందాల నటి రకుల్‌ప్రీత్ సింగ్... తన తాజా చిత్రాలతో ఇపుడు సోషల్‌మీడియాలో సంచలనం రేపుతోంది.. ఈ ఫొటోలు ఆమె స్టైలిష్ అందాలకు మరింత వన్నెతెస్తు న్నాయి. ఫ్యాషన్ వేర్‌తో ట్రెండీ గాగుల్స్‌తో ఆమె వేషధారణ ప్రాధాన్యతలను తెలియజేస్తున్నాయి. ఆమె పచ్చగడ్డిపై ఫోజులు ఇస్తూ,కూర్చీపై కూర్చున ఫొటోలు ఫ్యాన్స్ గుండెల్లో అలజడి రేపేలా ఉన్నాయనే కామెంట్స్ విన్పిస్తున్నాయి.

# ఓటిటి స్ట్రీమింగ్ డేట్ లాక్

నాని హీరోగా, మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా రూపొందిన తాజా చిత్రం హాయ్‌నాన్న.. శౌర్యున్ తెరకెక్కించారు.. బ్యూటిఫుల్ ఎమోషనల్ డ్రామాగా అలరించింది.. నాని కెరీర్‌లో బెంచ్ మార్క్ చిత్రమిది.. 30వ ప్రాజెక్టుగా ఆకట్టుకుంది.. ఈచిత్రంతో నాని తన కెరీర్‌లోమరో హిట్ తన ఖాతాలో వేసుకున్నారు. ఈ ఏడాదిలో తన నుంచి రెండు సినిమాలు రిలీజ్ హిట్ అందుకున్నారు..




ఇక ఈచిత్రం ఇపుడు ఓటిటి రిలీజ్‌కు డేట్‌ను ఫిక్స్‌చేసుకుది.. ఈసినిమాను దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుంది.. ఈచిత్రం జనవరి 4నుంచి స్ట్రీమింగ్‌కు రానున్నట్టు నెట్‌ఫ్లిక్స్ ఇపుడు అధికారికంగా ప్రకటించింది.. ఈసినిమా పాన్‌ఇండియా భాషల్లో రిలీజ్ చేస్తున్నట్టుగా తెలిపారు.




# స్ట్రీమింగ్‌కు వచ్చేసింది..

తమిళనాట పెద్దహిట్ అందుకున్న చిన్న సినిమాల్లో నటుడు హరీష్ కళ్యాణ్, సీనియర్ నటుడు ఎంఎస్ భాస్కర్‌లు కలిసి నటించినచిత్రం పార్కింగ్ కూడ ఉంది.. ఈచిత్రానికి రామ్‌కుమార్ బాలకృష్ణన్ దర్శకత్వం వహించారు. ఈచిత్రం రెండు తరాల మధ్య ఈగో నేపథ్యంలో ఉందనే సంగతి తెలిసిందే. తమిళనాట భారీ హిట్ అయ్యిది. ఈసినిమా ఇపుడు ఎట్టకేలకు ఓటిటిలో స్ట్రీమింగ్‌కు వచ్చేసింది.. డిస్నీప్లస్ హాట్ స్టార్ ఈచిత్రం హక్కులు సొంతం చేసుకుంది. శనివారం నుంచి తమిళ్‌తోపాటు తెలుగులో కూడ స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చేసింది.. ఈచిత్రానికి సామ్ సిఎస్ సంగీతం అందించారు. సుధన్ సుందరం నిర్మాణం వహించారు.

# 'సైంధవ్' సెన్సార్ కంప్లీట్

విక్టరీ వెంకటేష్, శైలేష్ కొలను, వెంకట్ బోయనపల్లి, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు సైంధవ్ సెన్సార్ పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. జనవరి 13న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. విక్టరీ వెంకటేష్ మైల్‌స్టోన్ 75 మూవీ సైంధవ్... యూనిక్ యాక్షన్ ప్యాక్డ్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. పాటల్లో చూసినట్టుగా, తండ్రీ కూతుళ్ల బంధం సినిమాలో ప్రధాన అంశం.. ఇందులో వెంకటేష్ , శ్రద్ధా శ్రీనాథ్ మధ్య



మెచ్యూర్ రిలేషన్‌షిప్ కూడ మనం చూడవచ్చు.. తన కూతురితో కలసి సింగిల్ పేరెంట్‌గా ఉన్న వెంకటేష్‌కు సహాయం చేయాటానికి ఆమె వస్తుంది.. నవాజుద్దీన్‌సిద్ధిఖీ, ఆర్య, రుహానీశర్మ, ఆండ్రియా జెరెమియా లాంటి ప్రముఖ నటులు ఈచిత్రంలో కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. ఈ పాన్‌ఇండియా మూవీని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి భారీస్థాయిలో నిర్మిస్తున్నారు.. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు.

# '105 మినిట్స్' పోస్టర్ రిలీజ్

హన్సిక హీరోయిన్‌గా రాజుదుస్సా దర్శకత్వంలో 105 మినిట్స్ మూవీ మోషన్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.. రుద్రాంశ్ సెల్యులాయిడ్స్, మాంక్ ఫిలిమ్స్ సంయుక్తంఆ బొమ్మక్ శివ నిర్మాత గా నిర్మిస్తున్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా సింగిల్ షాట్ సింగిల్‌క్యారెక్టర్ మూవీగా ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. మోషన్ పోస్టర్‌లో రక్తపు గాయాలతో కుర్చీలోకూర్చున్న హన్సిక ఒక ఇంటెన్సిఫైడన లుక్‌తో కన్పిస్తోంది.. శ్యాంసిఎస్ సంగీతం అందిస్తున్నారు. రిలీజ్ అయిన మోషన్ పోస్టర్ మూవీ పైన అంచనాలను పెంచేసింది.. హన్సిక ఇంతకుముందు ఎన్నడూ కన్పించని గెటప్‌లో చాలా కొత్తగా కన్పించింది. హీరోయిన్ ఓరియెంటెడ్ రోల్ అందులోనూ ఇలాంటి ఒక డిఫరెంట్ రోల్ చేయటం హన్సికకు ఇదే మొదటిసారి.. మాంక్ మరియు పనోరమ స్టూడియోస్ సంయుక్తంగా డిస్ట్రిబ్యూట్ చేస్తున్న ఈసినిమా జనవరి 26న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..



# ఇంటెన్స్ కంటెంట్‌తో ఫ్యామిలీ డ్రామా

దేవ్, ప్రియచౌహాన్, సరిత ప్రధాన పాత్రల్లో ప్రేమ పిసాసి ఫేం మురళి రామస్వామి దర్శకత్వంలో రూపొందిన చిత్రం దీనమ్మ జీవితం.. వై.మురళీకృష్ణ. వై.వెంకటలక్ష్మి, డి.దివ్య సంతోషి, బి.సోనియా నిర్మించారు. జనవరి 5న ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది. ఈనేపథ్యంలో యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌నునిర్వహించింది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను దర్శకుడు మురళి రామ



స్వామి ఆవిష్కరించి మాట్లాడారు.. ఈచిత్రం ఫ్యామిలీ డ్రామాగా ఉంటుందన్నారు. చాలా డిఫరెంట్ కంటెంట్‌తో వస్తున్న చిత్రమన్నారు.. మలయాళం, తమిళ పరిశ్రమలే కాదు తెలుగులో కంటెంట్‌తో సినిమా చెప్పగలరని, నిరూపించే చిత్రమన్నారు. ఈసినిమా కోసం నా ఫ్యామిలీ చాలా సపోర్ట్‌చేసిందన్నారు. దేవ్ అద్భుతంగా నటించాడని, నటీనటులంతా చక్కటి ప్రతిభ చూపారన్నారు. జనవరి 5న సినిమా రాబోతోందని అన్నారు.. తప్పకుండా అందరూ థియేటర్లలో చూసి ఆనందించాలని అన్నారు.దేవ్ మాట్లాడుతూ, టీం అంతా కష్టపడి పనిచేశామన్నారు. దర్శకుడు రామస్వామిగారు తనను చక్కగా తీర్చిదిద్దారన్నారు. నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా ఈచిత్రాన్ని నిర్మించినట్టు తెలిపారు. కార్యక్రమంలోప్రియా చౌహాన్, తదితరులు మాట్లాడారు.

# అంతరిక్ష పరిశోధనల్లో సత్తాచాటి ..

**2023 స్త్రీ శక్తి**

జాబిల్లి కలను నిజం చేశారు.. ఆదిత్యుడిపై అభిమానం చాటుకున్నారు. అంగారకుని అంతరంగాన్ని శోధించారు. అంతరిక్ష పరిశోధనల్లో మన సత్తాచాటి ప్రపంచదేశాల్లో భారత్ స్థానాన్ని అగ్రపథాన నిలిపిన గొప్పతనం మహిళా శాస్త్రవేత్తలదే !

**ఆదిత్యకు రథసారథి ....** ప్రతిష్ఠాత్మక ఆదిత్య-ఎల్-1 ప్రాజెక్టుకి డైరెక్టర్‌గా వ్యవహరించిన నిగర్ షాజీ.. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చారు. సొంతూరు తమిళనాడులోలని సెంగోట. మదురై కామరాజ్ విశ్వవిద్యాలయం నుంచి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్‌లో ఇంజినీరింగ్ చేశారు. ఇస్రోలో 1987లో తన ఉద్యోగ ప్రస్థానాన్ని మొదలు పెట్టారు నిగర్. బెంగళూరులోని యూఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో వివిధ హోదాల్లో పనిచేస్తూ.. ఆదిత్య-ఎల్ 1 ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్నారు. అంతకు ముందు రిమోట్ సెన్సింగ్, కమ్యూనికేషన్ అండ్ ఇంటర్ ప్లానెటరీ ఉపగ్రహాల రూపకల్పనలో వివిధ హోదాల్లో భాగస్వాములయ్యారు. 'ఈ రంగంలో అడుగడుగునా సవాళ్లుంటాయి. కానీ ఇష్టం ముందు ఇవి కష్టంగా అనిపించవు' అంటారు నిగర్ .



నిగం

**చంద్రయాన్-3లో మన కల్పన..** చంద్రయాన్-3 ప్రాజెక్టని ముందుండి నడిపించారు కల్పన. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని తడుకు ఆమె స్వస్థలం. మద్రాసు విశ్వ విద్యాలయంలో బిటెక్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌లో ఇంజినీరింగ్ చదివిన కల్పన చంద్రయాన్-2 ప్రాజెక్టు సహా పలు కీలక ప్రాజెక్టులకు తన సేవలు అందించారు. చంద్రయాన్-3 ప్రాజెక్టుకి అసోసియేట్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా వ్యవహరించారు. 'ఈ రోజున్న సవాల్ మరుసటి రోజు ఉండేది కాదు. మరో కొత్త సవాల్ మా కోసం ఎదురుచూస్తుండేది. వాటికి పరిష్కారం కావాలంటే ఎంతో అంకితభావంతో పనిచేయాల్సిందే. అందుకే గడియారాన్ని చూడకుండా పనిచేసిన రోజులు న్నాయి. అనే కల్పన చంద్రయాన్ 3 విజయంతో ఎంతోమంది ఆడపిల్లల్లో అంతరిక్ష పరిశోధనలపట్ల స్ఫూర్తిని నింపారు.



కల్పన.

**అందరూ కాదన్నా.. సాధించింది..** అంగారక గ్రహంపై మానవ నివాసయోగ్యతను అంచనా వేయ దానిక ఇనాసా ప్రయోగాలు చేస్తోంది. అందులో భాగంగా దానిపై రోవర్‌ను నడపనున్న తొలి భారతీయురాలిగా చరిత్రకెక్కింది అక్షతా కృష్ణమూర్తి. 'ప్రిజర్వెన్స్ రోవర్ ద్వారా అక్కడి శాంపిల్లను భూమి మీదకు తెప్పించడం ఇప్పుడు అక్షర బాధ్యత. తనది బెంగళూరు 13 ఏళ్ల క్రీతం నాసాలో పని చేయాలన్న చిన్ననాటి కలను వెంటపెట్టుకొని అమెరికా చేరింది. తన కలను చేరుకోవడం అంత సులువు కాదని కొన్నాళ్లకే అర్థమైంది. మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో చదివితే అవకాశముంటుందంటే దానిలో సీటు సంపాదించింది. ఏరోనాటిక్స్ అండ్ ఆస్ట్రో నాటిక్స్‌లో పిహెచ్‌డి చేసింది. అనుకున్నట్టుగానే 2020లో కొలువు సాధించింది. సైంటిస్ట్‌గా ఆమె చూపిన ప్రతిభకు నిదర్శనమే ఈ రోవర్‌ను నడిపే అవకాశం.



అక్షతా

**విక్రమ్‌ని నడిపించి...** ఓషన్‌శాట్-2, మంగళయాన్, చంద్రయాన్-2 ఉపగ్రహాలకి పనిచేసిన అనుభవమే ఎంవి రూపకి చంద్రయాన్ 3కి డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేసే అవకాశం కల్పించింది. పుట్టి, పెరిగింది మైసూరులో. జైచామ రాజేంద్ర కాలేజ్‌లో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ లో ఇంజినీరింగ్ చేసి, కంప్యూటర్ సైన్స్‌లో ఎంటెక్ చేశారు. కోకో, ఈతల్లో జాతీయ స్థాయి క్రీడాకారిణి, స్పేస్ క్రాఫ్ట్ కంట్రోలర్ డివిజన్‌లో సైంటిస్ట్‌గా బెంగళూరు ఇస్రోలో తన ప్రస్థానం మొదలు పెట్టారు. శాటిలైట్ లాంచ్ అయ్యాక అది ఎన్నేళ్లు అంతరిక్షంలో ఉంటే అన్నేళ్లు దానిని గమనిస్తూ.. అదిచ్చే డేటా ఆధారంగా నివేదికలు తయారు చేస్తారు రూపజ. విక్రమ్, ప్రజ్ఞాన్ రోవర్‌లకూ ఆపరేషన్ డైరెక్టర్‌గా చేశారీమె.



రూప

**ఫ్రాన్స్ పురస్కారం....** ఇస్రో' టాప్ ఇంజినీర్‌లలో ఒకరైన వీఆర్ లలితాంబిక ఈ ఏడాది అత్యున్నత ఫ్రెంచ్ పౌర పురస్కారం 'ది లెజియన్ డి ఆనర్ ఆఫ్ ఫ్రాన్స్'ను అందుకున్నారు. ఫ్రాన్స్, మన దేశాల మధ్య అంతరిక్ష సహకారాన్ని పెంపొందించడంలో చేసిన విశేష కృషికి ఈ అవార్డుని అందుకున్నారు. ఇస్రోలో.. డైరెక్టరేట్ ఆఫ్ హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ ప్రోగామ్‌కి డైరెక్టర్‌గా పనిచేశారామె. కేరళలోని తిరువనంతపురం లలితాంబిక స్వస్థలం. 1998లో తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌లో చేరారు. మొదట్లో చాలా వైఫల్యాలు ఎదుర్కొన్నాం.కానీ ప్రతి ఫెయిల్యూర్ కొత్త పాఠం నేర్పేది. ప్రతి విజయం కొత్త శక్తిని ఇచ్చేది' అంటారు లలిత. స్త్రీ, పురుషులను వేరు వేరుగా చూసే సంస్కృతి ఇస్రోలో కనిపించదు. అదే తన విజయానికి కారణం అంటారామె. ❑



లలితాంబిక

# 15వ పాశురం

ఎల్లే! ఇళంకిళియే! ఇన్న ముఅంగుదియో,
శిల్లెన్లళై యేన్మిన్ నంగైమీర్! పోదరుకిన్ఱేన్
వల్లై ఉన్‌కట్టు రైకళ్ పండేయున్
వాయరితుమ్
వల్లీర్‌కళ్ నీంగళే నానేదా నాయిడుగ
వల్లైనీపోదాయ్! ఉనక్కెన్న వేఱుడైయై
ఎల్లారుమ్ పోన్దారో? పోన్దార్ పోన్దెణ్ణిక్కొళ్
వల్లా నై కొన్టానై మాత్తారై మాత్తళిక్క
వల్లానై, మాయనై ప్పాడేలో రెమ్బావాయ్॥



**పదిహేనవ పాట**

లే చిలుక పలుకులా ఓ చిన్నదానా!
లేచిరాకున్నావు ఇది నీకు తగునా?

## తిరుప్పావై

ఉన్న ఉదుటున లేప కారణంబేమి?
లేచి వచ్చి నేను చేయునది ఏమి?
కువలయా పీడమును కూల్చివేసినవాని,
కంసాది రాక్షసుల కాలరాసినవాని,
పలుకు పలుకున చిలుక పలుకు చున్నట్లు
తేనె బలుకుచున్నట్లు, మధుర మధురముగ
పరమాత్మ లీలలు పాడి వినిపించు
పడుచులందరు వచ్చిరి పరిగణించు.

**భావం:** లోనిగోపికకు, వెలుపలి గోపికల మధ్య ఈవిధముగా సంవాదము జరుగు తున్నది. వె.గో: ఓ లేత చిలుక వంటి కంఠ మాధుర్యము కలదానా ఇంకను నిదురించు చున్నావా?లో.గో: సమర్థులయిన గోపికలారా, గొడవ చేయకండి, నేను వస్తున్నాను కదా!వె.గో: నీవు చాలా నేర్పు కలదానవు. మాటలలో నైపుణ్యం ఉంది. కాఠిన్యమూ ఉంది. లో.గో: మీరే మంచివారు. సరే. నేను కఠినురాలను.వె.గో: నీ ప్రత్యేకత ఏంటట? ఒకదానవే ఉంటావేంటి? తొందరగా రా!లో.గో: అందరు వచ్చారా?వె.గో: వచ్చారు లేవోయి. కావాలంటే లెక్కించుకో.లో.గో: సరే, నే వచ్చి ఏం చేయాలో చెప్పండి. వె.గో: బలిష్టమగు కువలయా పీడనమను ఏనుగును చంపినవాడు, శత్రువుల దర్పము అణిచినవాడు, మాయావి అయిన కృష్ణుని కీర్తిని గానము చేయుదము రావమ్మా!

**ఫలం:** పరిపూర్ణ జ్ఞానం కలుగుతుంది.

# న్యూ ఇయర్ షాపింగ్‌కు వెళుతున్నారా?

**కొత్త సంవత్సరం వస్తోంది.. ఏదన్నా కొందామని షాపింగ్‌కి బయలుదేరారా? అయితే ఈ విషయాలను గుర్తు పెట్టుకోవాల్సిందే..**

వంటింటి వస్తువులు, గ్యాడ్జెట్లపై న్యూ ఇయర్ డిస్కౌంట్‌లు ఊరిస్తుంటే.. కొనకుండా ఎలా ఉంటాం? కొనడం తప్పుకాదు. కానీ అది మన బడ్జెట్‌లోనే ఉండటం తప్పనిసరి. లేదంటే లోటు బడ్జెట్‌తో అప్పు చేయాల్సిన పరిస్థితి వస్తుంది. ఈ సమస్య రాకుండా ఉండాలంటే మార్కెట్‌కు వెళ్లే ముందే అత్యవసరమైనవి. రాయితీలున్నవాటికి మాత్రమే ప్రధాన్యతనివ్వాలి. దీంతోపాటు నాణ్యతకూ పెద్దపీట వేస్తే కొన్న వస్తువూ.. ఎక్కువకాలంల మన్నుతుంది. మనం పెట్టిన ఖర్చుకు అర్థం ఉంటుంది.



**ఎదుటివారిని చూసి...** స్నేహితులు, పక్కింటి వాళ్లు కొన్నారని మనం షాపింగ్ చేయా కూడదు. ఆ వస్తువులు మనకెంత అవసరమో ఆలోచించుకోవాలి. మనవద్ద ఉన్న వస్తువు బాగానే పనిచేస్తుంటే దాని స్థానంలో మరొక వసుతవును తేవాలి అనుకోకూడదు. అది డబ్బు వృథా చేయడమే అవుతుంది. అలాగే ఇతరులవద్ద ప్రదర్శించడానికి తాహతుకు మించి షాపింగ్ చేయడం అసలే మంచిది కాదు. షాపింగ్‌కు బదులు స్నేహితులు, బంధువులతో కలిసి గెట్‌టుగెదర్ ప్రణాళిక చేస్తే ఆ సంతోషం పదికాలాలపాటు గుర్తుంటుంది. డబ్బూ మిగులుతుంది.

**ప్రణాళికగా...** మన ఆర్థిక పరిస్థితి తగినట్లుగా ఓ లిస్ట్ తయారుచేసుకోండి. వాటిలో కూడా అత్యవసరం అనుకున్న వాటితో మరో జాబితా తయారుచేసుకోండి. క్రెడిట్‌కార్డు వినియోగించానుకొంటే రివార్డ్ పాయింట్స్ ఉన్నాయేమో చెక్ చేసుకోవాలి. క్యాష్‌బ్యాక్ సౌకర్యాన్ని వినియోగించుకొంటే అనుకున్న బడ్జెట్‌లో షాపింగ్ పూర్తవుతుంది. అలాగే డిస్కౌంట్‌ను లెక్కలోకి తీసుకుంటూ తక్కువ ధరకొస్తుందని చవకబారు వస్తువులు తీసుకోకూడదు. నాణ్యతనూ దృష్టిలో ఉంచుకోవాలి. షాపింగ్‌కు వెళ్లేముందు కచ్చితంగా బడ్జెట్‌నిర్ణయించుకోవడమే కాదు. దాన్ని దాటకుండా ఉండటానికి ప్రయత్నిస్తే చాలు. అప్పు లేకుండా కొత్త సంవత్సరాన్ని సంతోషంగా ఆహ్వానించొచ్చు. ❑

# న్యూఇయర్ కేక్స్

న్యూఇయర్ అనగానే కేక్సే గుర్తొస్తాయి. నోరూరించే కేక్ లేకుండా క్రిస్మస్ పూర్తి కాదు. అయితే బయట ఎన్ని రకాల కేక్స్ అందుబాటులో ఉన్నా, కొంతమందికి మాత్రం ఇంట్లో స్వయంగా కేక్ తయారు చేయకపోతే ఏదో వెలితిగా అనిపిస్తుంది. అలాంటివారి కోసమే ఈ వెరైటీ కేక్స్.

## ఎగ్‌నాగ్ కేక్

**కావాల్సినవి :** వెన్న-అరకప్పు, చక్కెర-ఒకటింపావు కప్పు, గుడ్లు-మూడు, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్- అర టీస్పూన్, మైదా-రెండు కప్పులు, ఉప్పు-టీస్పూన్, ఎగ్‌నాగ్ (మార్కెట్లో దొరుకుతుంది)- కప్పు.

**ఫ్రాస్టింగ్ కోసం :** మైదా-పావు కప్పు, ఉప్పు-చిటికెడు, ఎగ్‌నాగ్-ఒకటిన్నర కప్పులు, వెన్న-కప్పు, చక్కెర-ఒకటిన్నర కప్పులు, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్- ఒకటిన్నర టీస్పూన్, రెడ్ జెల్ ఫుడ్ కలర్ - 3-4 చుక్కలు (ఆప్షనల్).



ముందుగా ఎగ్‌నాగ్ ఎలా తయారు చేయాలో చూద్దాం..

**కావాల్సినవి :** గుడ్లు-నాలుగు (తెల్లసొన, పచ్చసొన వేరుచేసి పెట్టుకోవాలి) , చక్కెర-ముప్పావు కప్పు, పాలు-అరలీటర్, హెవీ క్రీం-కప్పు, రమ్-100 ఎంఎల్, జాజికాయ పొడి- టీస్పూన్, దాల్చిన చెక్కపొడి-కొద్దిగా

**తయారీ :** ముందుగా పచ్చసొనలను తీసుకొని బీట్ చేసుకొని, అందులో ముప్పావు కప్పు చక్కెర కొద్దికొద్దిగా వేస్తూ కరిగిపోయేవరకూ బీట్ చేసుకోవాలి. అందులో పాలు, క్రీం, రమ్, జాజికాయ పొడి, దాల్చిన చెక్క పొడి కలుపుకోవాలి. ఇప్పుడు మరో బౌల్‌లో ఎగ్ వైట్స్ తీసుకొని బీట్ చేసుకోవాలి. టేబుల్ స్పూన్ చక్కెర వేసి అది కరిగే వరకు బీట్ చేసుకోవాలి. ఇందాక తయారుచేసుకున్న మిశ్రమంలో ఈ ఎగ్‌వైట్స్‌ని కూడా కలుపుకొని ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి. అంతే.. ఎగ్‌నాగ్ రెడీ.

**ఎగ్‌నాగ్ కేక్ తయారీ :...** ముందుగా ఒక గిన్నెలో మైదా, బేకింగ్ పౌడర్, ఉప్పు వేసి కలుపుకోవాలి. ఇప్పుడు మరొక వెడల్పాటి గిన్నెలో వెన్న. చక్కెరను వేసి కలుపుకోవాలి. గుడ్లను ఒక్కొక్కటిగా వేసుకుంటూ బాగా బీట్ చేసుకొని, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్, రన్ ఎక్స్‌ట్రాక్ట్‌లను వేసి కలుపుకోవాలి. దీనిలో మైదా మిశ్రమం, వ్‌నాగ్ కొద్దికొద్దిగా వేసుకుంటూ కలుపుకోవాలి. ఈ కేక్ మిశ్రమాన్ని బేకింగ్ ప్యాన్‌లో వేసి అవెన్‌లో 350 డిగ్రీల ఫారన్‌హీట్ వద్ద 25-30 నిమిషాల పాటు బేక్ చేసుకోవాలి. కేక్‌ను టూత్‌పిక్‌తో చెక్ చేశాక బయటకు తీసి చల్లారనివ్వాలి. ఇప్పుడు ఫ్రాస్టింగ్ కోసం ఒక ప్యాన్‌లో మైదా, ఉప్పు, ఎగ్‌నాగ్ వేసి సన్నని మంట మీద కలుపుకోవాలి. ఇది కాస్త ఉడికి చిక్కబడ్డాక స్టవ్ ఆఫ్ చేసిచల్లారనివ్వాలి. ఇప్పుడు ఇంకొక గిన్నెలో వెన్న, చెక్కరను బాగా కలుపుకొని వెనీలా ఎక్స్‌ట్రాక్ట్, చల్లబడ్డ ఎగ్‌నాగ్ మిశ్రమాన్ని వేసి బాగా కలుపుకోవాలి. చివరిగా ఫుడ్ కలర్ వేసికలుపుకంటే ఫ్రాస్టింగ్ రెడీ. ఈ ఫ్రాస్టింగ్‌ను బేక్ చేసుకున్న కేక్ పైభాగం మొత్తం అప్లై చేసుకుంటే సరి. క్రిస్మస్ స్పెషల్ ఎగ్‌నాగ్ కేక్ సిద్ధం.

## ఫ్లోర్‌లెస్ చాక్లెట్ కేక్

**కావాల్సినవి :** డార్క్ చాక్లెట్-200 గ్రాములు, వెన్న-200 గ్రాములు, కాఫీపొడి-టీస్పూన్, గుడ్లు - ఆరు, చక్కెర-250 గ్రాములు, కొకోవా పౌడర్-100 గ్రాములు, ఉప్పు-చిటికెడు, స్ట్రాబెర్రీలు-5-10



**తయారీ :....** ముందుగా అవెన్‌ను 160 డిగ్రీల వద్ద ప్రిహీట్ చేసుకోవాలి. ఆ తర్వాత స్టవ్‌పై ఒక ప్యాన్‌లో డార్క చాక్లెట్, వెన్నను కలిపి కరిగించుకోవాలి. ఇప్పుడు కాఫీ పొడి వేసి బాగా కలుపుకొని చల్లారనివ్వాలి. గుడ్లని పగలగొట్టి తెల్లసొనని, పచ్చసొనని వేరువేరు గిన్నెల్లో పెట్టుకోవాలి. ముందుగా అవెన్‌ను 160 డిగ్రీల వద్ద ప్రిహీట్ చేసుకోవాలి. ఆ తర్వాత స్టవ్‌పైఊ ఒక ప్యాన్‌లో డార్క్ చాక్లెట్, వెనన్నను కలిపి కరిగించుకోవాలి. ఇప్పుడు కాఫీ పొడి వేసి బాగా కలుపుకొని చల్లారనివ్వాలి. గుడ్లని పగలగొట్టి తెల్లసొనని, పచ్చసొనని వేరువేరు గిన్నెల్లో పెట్టుకోవాలి. ఇప్పుడు గుడ్ల తెల్లసొనని బాగా బీట్ చేసుకొని పక్కన పెట్టుకోవాలి. ఆపై గుడ్ల పచ్చసొనని, చక్కెరను కలిపి 5-10 నిమిషాల పాటు బాగా గిలక్కొట్టాలి. ఇందులో ఉప్పు, ముప్పావు భాగం కొకోవా పౌడర్‌వేసి కలుపుకోవాలి. దీనిలో ముందుగా కరిగించుకొన్న చాక్లెట్, వెన్న మిశ్రమం వేసి 5 నిమిషాల పాటు కలపాలి. చివరిగా, బీట్ చేసుకున్న గుడ్ల తెల్లసొనను ఇందులో వేసి బాగా కలుపుకొని, బేకింగ్ ట్రేలోకి పోసి 50-60 నిమిషాల వరకు అవెన్‌లో బేక్ చేసుకోవాలి. ఇప్పుడు కేక్‌ను అవెన్‌లో నుంచి బయటకు తీసి చల్లార్చుకొని మిగిలిన కొకోవా పౌడర్‌ను కేక్‌పై చల్లుకొని, స్ట్రాబెర్రీలతో గార్నిష్ చేసుకుంటే సరి. యమ్మీ ఫ్లోర్‌లెస్ చాక్లెట్ కేక్ రెడీ. ఇందులో ఎలాంటి పిండీ కలపకపోవడం దీని ప్రత్యేకత.

## ఇటాలియన్ క్రీమ్ కేక్ ...

**కావాల్సినవి :** మజ్జిగ-కప్పు, బేకింగ్‌సోడా-టీస్పూన్, వెన్న-కప్పు, చక్కెర-రెండు కప్పులు, గుడ్లు- అయిదు, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్-టీస్పూన్, కోకోనట్ ఫ్లేక్స్ (సూపర్ మార్కెట్‌లో దొరుకుతాయి)-కప్పు, మైదా-రెండు కప్పులు, బేకింగ్ పౌడర్-టీస్పూన్, బేకింగ్ ప్యాన్లు-మూడు.



**ఫ్రాస్టింగ్ కోసం ...**క్రీం చీజ్ - కప్పు, వెన్న-అర కప్పు, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్-టీస్పూన్, విప్డ్ క్రీం (సూపర్ మార్కెట్‌లో దొరుకుతుంది)-రెండు టేబుల్ స్పూన్లు, చక్కెరపొడి - నాలుగు కప్పులు, తరిగిన వాల్‌నట్స్-అర కప్పు, స్వీటెన్డ్ కోకోనట్ ఫ్లేక్స్ (సూపర్ మార్కెట్‌లో దొరుకుతాయి)-కప్పు.

**తయారీ :..** ముందుగా అవెన్‌ను 350 డిగ్రీల ఫారన్‌హీట్‌కు ప్రిహీట్ చేసుకోవాలి. ఒక గిన్నెలో మజ్జిగ, బేకింగ్ సోడాని కలుపుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక పెద్ద వెడల్పాటి గిన్నెలో వెన్న, చక్కెర వేసి బాగా కలుపుకొని, గుడ్లు ఒకొక్కటిగా వేసుకొని ఆగా కలుపుకోవాలి. తరువాత వెనీలా ఎక్స్‌ట్రాక్ట్, కోకోనట్ ఫ్లేక్స్, బేకింగ్ పౌడర్, మైదా, మజ్జిగ వేసి ఉండల్లేకుండా కలుపుకోవాలి. ఇప్పుడు బేకింగ్ ప్యాన్లను కొద్దిగా వెన్నతో గ్రీజ్ చేసుకొని, ఈ కేక్ మిశ్రమాన్ని అన్నిట్లోనూ సమానంగా పోసుకొని, అవెన్‌లో 30-35 నిమిషాల పాటు బేక్ చేసుకోవాలి. టూత్‌పిక్‌తో గుచ్చితే కేక్ మిశ్రమం అంటుకోకుండా వస్తే, కేక్ తయారైనట్లే ఇప్పుడు కేక్స్‌ను అవెన్‌లో నుంచి బయటకు తీసి చల్లార్చుకోవాలి. ఈలోపు ఫ్రాస్టింగ్ తయారుచేసుకోవాలి. దీనికోసం, క్రీం, చీజ్, వెన్న, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్, విప్డ్ క్రీం, పొడిగా చేసిన చక్కెర వేసి బాగా మృదువుగా కలుపుకోవాలి. తరువాత తరిగిన వాల్‌నట్స్, స్వీటెన్డ్ కోకొనట్ ఫ్లేక్స్ వేసి కలుపుకొంటే ఫ్రాస్టింగ్ క్రీం సిద్ధం. ఇప్పుడు ఒక కేక్‌ను ప్లేట్‌లోకి తీసుకొని తయారుచేసుకున్న క్రీంను కేక్‌పై అప్లై చేసుకోవాలి. దీనిపై మరో కేక్‌ను పెట్టుకొని క్రీంను అప్లై చేసుకొని, దీనిపై మూడో కేక్‌ను పెట్టి క్రీంను కేక్ అన్నివైపులా గార్నిష్ చేసుకోవాలి. అంతే ఎంతో రుచికరమైన ఇటాలియన్ క్రీమ్ కేక్ రెడీ.

## వెనీలా బన్ట్ కేక్

**కావాల్సినవి :** వెన్న-మూడు కప్పులు, చక్కెర-రెండు కప్పులు, గుడ్లు - నాలుగు, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్-టేబుల్ స్పూన్, ఆల్మండ్ ఎక్స్‌ట్రాక్ట్-అర టీస్పూన్, మైదా - మూడు కప్పులు, కార్న్‌స్టార్చ్-ఆరు టేబుల్ స్పూన్లు, బేకింగ్ పౌడర్-రెండు టీస్పూన్లు, ఉప్పు-చిటికెడు, పాలు-కప్పు, బన్ట్ ప్యాన్ 'ఇదొక కేక్ ప్యాన్, మార్కెట్‌లో దొరుకుతుంది) కేక్‌పై గ్లేజ్ కోసం : చక్కెరపొడి-రెండున్నర కప్పులు, పాలు - 5 టేబుల్ స్పూన్లు, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్ - అర టీస్పూన్, ఉప్పు-చిటికెడు.



**తయారీ :** ముందుగా అవెన్‌ను 350 డిగ్రీల ఫారన్‌హీట్‌కు ప్రిహీట్ చేసుకోవాలి. ఒక వెడల్పాటీ గిన్నెల మైదా, కార్ న్‌స్టార్చ్, బేకింగ్ పౌడర్, ఉప్పు వేసికలుపుకోవాలి. ఇప్పుడు మరొక గిన్నెలో వెన్న, చక్కెర వేసి బాగా కలుపుకొని, గుడ్లు ఒక్కొక్కటిగా వేసికలపాలి. ఆపై, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్, ఆల్మండ్ ఎక్స్‌ట్రాక్ట్, మైదా మిశ్రమం, పాలు వేసిఉండల్లేకుండా కలుపుకోవాలి. ఈ కేక్ మిశ్రమాన్ని బన్ట్ ప్యాన్‌లో వేసుకొని గంట పాటు బేక్ చేసుకోవాలి ఈ ఓపు కేక్‌పై గ్లేజ్‌ను సిద్ధం చేసుకోవాలి. ఒక గిన్నెలో చక్కెర పొడి, పాలు, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్, ఉప్పు వేసి బాగా కలుపుకొంటే గ్లేజ్ సిద్ధం. ఇప్పుడు తయారు చేసుకున్న కేక్‌ను బయటకు తీసి దానిపై ఈ గ్లేజ్‌ను పోసుకుంటే సరి. నోరూరించే వెనీలా బన్ట్ కేక్ సిద్ధం. హ్యాపి న్యూఇయర్. ❑


# ముత్యాల ముగ్గు



2\. 12 చుక్కలు సరి చుక్క 2 వచ్చే వరకు



జె. అర్చన, హైద్రాబాద్



17 చుక్కలు 3 వరుసలు ఇటు అటు వదిలి 3 వరకు



శాంతి కుమారి హైద్రాబాద్

**ముగ్గులకు ఆహ్వానం....** మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080. మెయిల్: cheli@vaartha.com

# విరిగిన పాలతో..

- సాధారణంగా చపాతీ పిండిలో నీళ్లు కలుపుతాం. ఈ సారి విరిగిన పాల నుంచి తీసిన నీటిని కలిపితే చపాతీలు చక్కగా వస్తాయి. రుచిగానూ ఉంటాయి.
- కూరగాయలు వండేటప్పుడు సూప్ కోసం విరిగిన పాలలోని నీళ్లను వాడవచ్చు. ఈ నీళ్లతో కూడ చేస్తే కూ రుచిగా ఉంటుంది. అలానే పప్పుదినుసులు పండినప్పుడు ఈ నీళ్లు పోస్తే కూర టేస్టీగా వస్తుంది.
- విరిగిన పాలలోని నీటిలో కొద్దిగా వెచ్చని నీళ్లు కలపాలి. ఈ నీటిని అన్నం వండేందుకు ఉపయోగిస్తే అన్నంలో పోషకాలు, ప్రొటీన్లు చేరతాయి. అన్నం రుచీ పెరుగుతుంది. అంతేకాదు విరిగిన పాల నీటిని వాడితే నూడిల్స్ టేస్టీగా వస్తాయి. ❑

# రెండోటెస్ట్‌లో పరీక్షకు టీమిండియా రె'ఢీ'




**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికాతో తొలిటెస్ట్‌లో ఓటమి చవిచూసిన టీమిండియా రెండోటెస్ట్‌లో ధీటుగా జవాబిచ్చేందుకు సిద్ధం అవుతోంది. ఈ సిరీస్‌లోని చివరిమ్యాచ్‌కు సిద్ధం అయింది. మూడోతేదీ జరిగే రెండో టెస్ట్‌లో ఆతిథ్యజట్టుతో అమీతుమీ తేల్చుకోవాలనిచూస్తోంది. ఘోరపరాజయంతో ఈ ఏడాదిని ముగించిన టీమిండియా రెండోటెస్ట్‌లోభారీ విజయం సాధించి కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలనే పట్టుదలతో ఉంది. బ్యాటింగ్, బౌలింగ్‌లో విఫలం అయిన యువపేసర్లు ప్రసిద్‌కృష్ణ, శార్దూల్‌ఠాకూర్‌లపై వేటు వేసేందుకు సిద్ధం అవుతోంది.

ప్రసిద్‌కృష్ణ స్థానంలోముకేష్‌కుమార్‌ను తీసుకుంటున్నారు. ఠాకూర్‌ప్లేస్‌లో ఆవేశ్‌ఖాన్‌ను ఆడించే ఛాన్స్‌ఉంది. ఇక మహమమద్‌షమీ స్థానంలో ఆవేశ్‌ఖాన్‌నున జట్టులోకి తీసుకున్నట్లు బిసిసిఐ ప్రకటించింది. బ్యాటింగ్ డెప్త్‌కోసం ఠాకూర్‌ను ఆడిస్తే ముఖేష్, ఆవేశ్ ఎవరో ఒకరు బెంచ్‌కు పరిమితం అవుతారు. ఫిట్‌నెస్ సమస్యలతో చివరి నిమిషంలో జట్టుకు దూరం అయిన రవీంద్ర జడేజా కేప్‌టౌన్ టెస్ట్‌తో రీ ఎంట్రీ అవుతున్నాడు.

దాంతో అశ్విన్‌ను తుదిజట్టునుంచి తప్పించే అవకాశం లేకపోలేదు. ఓపెనర్లుగా రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్‌లు వస్తారు. శుభ్‌మన్‌గిల్ ఫస్ట్‌డౌన్‌లో వస్తాడు. పుజారాలోటును గిల్ తీర్చలేకపోతున్నాడు. నాలుగోస్థానంలో కోహ్లీఐదోస్థానంలో శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్‌చేస్తారు. ఇక పేసర్లపరంగా టీమిండియా నలుగురితో వస్తోంది. బుమ్రా, పసిరాజ్‌కు అండగా ముఖేష్‌కుమార్; శార్దూల్‌ఠాకూర్‌పేస్ బాద్యతలు తీసుకుంటారు. దక్షిణాఫ్రికాతో రరెండోటెస్టులో రోహిత్‌శర్మ,యశస్విజైస్వాల్,శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజా, శార్దూల్‌ఠాకూర్ ఆవేశ్‌ఖాన్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌సిరాజ్, ముకేష్‌కుమార్‌లు ఉంటారు.




## రెండో టెస్ట్‌కు గెరాల్డ్ కోయెట్జీ దూరం

**కేప్‌టౌన్:** భారత్‌తో తొలిటెస్ట్‌లో విజయం సాధించి మంచి జోష్‌మీదున్న దక్షిణాఫ్రికాజట్టుకు షాక్ తగిలింది. రెండో టెస్టుకు ఆజట్టుయువపేసర్ 213 ఏళ్ల గెరాల్డ్ కొయెట్జీ దూరం అయ్యాడు. గాయం కారణంగా గెరాల్డ్ దూరం అవుతున్నట్లుక్రికెట్‌బోర్డుప్రకటించింది. తొలిటెస్టులో రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్‌చేస్తూ కొయెట్జీ గాయపడ్డాడు. గజ్జలభాగంలో వాపురావడంతో ఆతడు రెండో ఇన్నింగ్స్‌లో కేవలం ఐదు ఓవర్లు మాత్రమేవేసాడు. మళ్లీగ్రౌండ్‌లోకి రాలేదు. మ్యాచ్ అనంతరం నిర్వహించిన పరీక్షల్లోగాయం తీవ్రత ఎక్కువ ఉందని నిర్ధారించడంతో ఆతనికి రెస్ట్ ఇవ్వాలనినిర్ణయించారు. అయితే ఆతనిస్థానంలో మరొకరిని తీసుకోలేదు. ఇప్పటికే గాయం కారణంగా రెగ్యులర్ కెప్టెన్ టెంబా బవుమా అందుబాటులోకి రాకపోవచ్చని తేలింది. కెరీర్‌లో చివరి టెస్ట్‌మ్యాచ్ ఆడుతున్న డీన్ ఎల్గార్‌కు దక్షిణాఫ్రికా క్రికెట్‌బోర్డు కెప్టెన్సీ పగ్గాలిచ్చింది. ఆతనికి గ్రాండ్‌గా వీడ్కోలు పలకాలనికూడా దక్షిణాఫ్రికా బోర్డు నిర్ణయించింది.

## కర్తవ్యపథ్‌లో అవార్డులు వదిలేసిన వినేశ్‌ఫొగట్



**న్యూఢిల్లీ:** భారత మహిళా రెజ్లర్ వినేశ్‌ఫొగట్ అన్నట్లుగానే తనకు వచ్చి, జాతీయ క్రీడా అవార్డులను వెనక్కి ఇచ్చేసారు. శనివారం వినేశ్ ఢిల్లీలోని కర్తవ్యపథ్ మార్గంలో అర్జున అవార్డు, ఖేల్‌రత్న అవార్డులను వదిలేసి వెళ్లారు. తొలుత వినేశ్ తన అవార్డులను ప్రధాని కార్యాలయం ముందు వదిలిపెట్టేందుకు ప్రయత్నించారు. అయితే కర్తవ్యపథ్‌మార్గం వద్ద ఆమెను పోలీసులు అడ్డుకున్నారు. దీనితో వినేశ్ అవార్డులను కర్తవ్యపథ్ మార్గంలో విడిచివెళ్లారు. బజరంగ్‌పూనియా కూడా తన పద్మశ్రీ అవార్డును వెనక్కి ఇచ్చేసాడు. కర్తవ్యపథ్ మార్గంలోనే తనకు వచ్చిన అవార్డును వదిలివెళ్లాడు. ఏక్రీడాకారునికి జీవితంలో ఇలాంటిరోజు రాకూడదు. దేశంలోని మహిళా రెజ్లర్లుకఠిన దశను ఎదుర్కొంటున్నారని భజరంగ్‌పూనియా వినేశ్‌కర్తవ్యపథ్‌కు వస్తున్న విడియోను ఎక్స్ మీడియాలో పోస్టుచేసారు. మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపుల ఆరోపణలపై బ్రిజ్‌భూషణ్‌సింగ్‌కు వ్యతిరేకంగా సాక్షి మాలిక్, భజరంగ్‌పూనియా, వినేశ్‌ఫొగట్ ఇతర రెజ్లర్లు తీవ్రపోరాటంచేసిన సంగతి తెలిసిందే. ఇటీవల సమాఖ్య ఎన్నికల్లోబ్రిజ్‌భూషణ్ సన్నిహితుడు సంజయ్‌సింగ్ ఎన్నికకావడాన్ని వీరంతా నిరసన వ్యక్తంచేసారు. తాను రెజ్లింగ్‌నుంచి వైదొలుగుతున్నట్లు సాక్షిమాలిక్ ప్రకటించింది. డెఫ్లింపిక్స్ పసిడి విజేత వీరేందర్‌సింగ్‌యాదవ్ కూడా పద్మశ్రీ అవార్డు వెనక్కి ఇచ్చేస్తానని ప్రకటించాడు.



**సిడ్నీ:** పాకిస్థాన్‌తోజరుగుతున్న సిరీస్‌లో రిటైర్ కాబోతున్న సీనియర్ ఆసీస్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ విశేష ప్రతిభ చూపిస్తున్నాడు. తొలిమ్యాచ్‌లో వార్నర్ 164 పరుగులు భారీ స్కోరుచేసాడు. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం డకౌట్ అయ్యాడు. రెండో టెస్ట్‌లో 36, 3రుపరుగులేచేశాడు. జనవరి 3నుంచి సిడ్నీ వేదికగాజరిగే మూడోటెస్ట్‌కు వార్నర్ రెడీ అవుతున్నాడు. ఈ మ్యాచ్‌తోనే సుదీర్ఘ ఫార్మాట్‌కు వార్నర్ గుడ్‌బై చెప్పనున్నాడు. సాధనచేస్తున్న సందర్భంగా

## ప్రాక్టీస్‌సెషన్‌లో వార్నర్ కుమార్తె ఉద్వేగం

### గ్రిల్స్‌లోనుంచి వెళ్లి హగ్‌చేసుకున్న ఇస్లారోజ్

వార్నర్‌కోసం ఆతని చిన్నకూతురు ఇస్లారోస్‌చేసినపని ఇపుడు నెట్టింట వైరల్‌గా మారింది. నాన్నను హగ్‌చేసుకునేందుకు ఈచిన్నారి ఏకంగా గ్రిల్స్‌లోపలినుంచి వెళ్లి తండ్రిని హగ్‌చేసుకుని మళ్లీ వెనక్కి అదే గ్రిల్స్‌లోపలినుంచి వచ్చింది. ఈ విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. నాన్నా నువ్వునాప్రాణం అనినా అనే సాంగ్‌తో ప్యాన్స్ ఈవిడియోను షేర్‌చేస్తున్నారు. టెస్ట్‌క్రికెట్‌లో వార్నర్ 111 మ్యాచ్‌లు ఆడి 44.58 పసగటుతో 8695 పరుగులుచేసాడు. వీటిలో 26 శతకాలు, 36 అర్ధసెంచరీలున్నాయి. ఈ ఏడాది మూడు ఫార్మాట్లలోకలిపి డేవిడ్ వార్నర్ 40 ఇన్నింగ్స్‌లో 37.45 సగటుతో 1498 పరుగులుచేసాడు. ఇందులో నాలుగుశతకాలతోపాటు ఎనిమిది అర్ధసెంచరీలున్నాయి.




## మిస్టర్‌కూల్‌కు పాక్ యాంకర్ ఆహ్వానం

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోనీ తన ఆటతీరు వ్యక్తిత్వంతో అందరినీ ఆకట్టుకున్నాడు. ధోనీకి పాకిస్థాన్‌నుంచి ఆహ్వానం వచ్చింది. ఎందుకంటే పాకిస్థాన్‌లో ఆహారం ఎంతో బాగుందని తనకు నచ్చిందంటూ కెప్టెన్‌కూల్ చెపుతున్న విడియో ఒకటి సోషల్‌మీడియాలో వైరల్ అయింది. అక్కడికి వెళ్లండంటూ విడియోలో ఒక వ్యక్తి ధోనీకి సలహాకూడా ఇచ్చాడు. ఈ విడియోపై పాకిస్థాన్ స్పోర్ట్స్ యాంకర్ ఫకర్ ఆలం స్పందించారు. పాకిస్థాన్ ఆహారాన్ని దోనీ ఇష్టపడటంపై ఆయన సంతోషం వ్యక్తంచేసారు. కేవలంక్రికెట్‌కోసమే కాకుండా ఆహారం తినేందుకు ఓసారి పాకిస్తాన్‌కు రావాలని హృదయపూర్వకంగా ధోనీని ఆహ్వానించారు. ఈమేరకు ఆయన ఎక్స్ మీడియాలో వెల్లడించారు. ధోనీ ఇటీవల తన హెయిర్‌స్టైల్‌గురించి ఆసక్తికర విషయాలుకూడా వెల్లడించాడు. గతంలో తాను యాడ్‌ఫిలంకోసం వెళ్లినపుడు మేకప్, హెయిర్‌స్టైల్‌కోసం కొన్ని నిమిషాల సమయమే తీసుకునేవాడినని అన్నాడు. కానీ ఇపుడు మాత్రం గంటకుపైగా పడుతోందన్నాడు. దీన్ని కొనసాగించడం కాస్త కష్టమే అయినా తన అభిమానులకోసంమరికొంతకాలం ఆస్టైల్‌లోనే ఉంటానన్నాడు.




## సమష్టిగా రెండోస్థానంలో హారిక

**సామర్‌ఖండ్(ఉజ్బెకిస్తాన్):** ప్రపంచ బ్లిట్జ్ చెస్ ఛాంపియన్‌షిప్ మహిళల విభాగంలో తొమ్మిదోరౌండ్ తర్వాత భారత గ్రాండ్ మాస్టర్‌ద్రోణవల్లి హారిక ఏడుపాయింట్లతోమరో నలుగురితో కలిసి ఉమ్మడిగా రెండోస్థానంలో నిలిచింది. హారిక ఆరు గేముల్లో గెలిచి, రెండుగేమ్‌లు డ్రాచేసుకుని ఒక గేమ్‌లో ఓడిపోయింది. నేడు మిగిలిన ఎనిమిది రౌండ్‌గేమ్‌లు జరుగుతాయి. భారత్‌కే చెందిన దివ్యదేశ్‌ముఖ్ ఆరుపాయింట్లతో 13వ ర్యాంక్‌లో, ఆరుపాయింట్లతో నూతక్కిప్రియాంక 24వ రానయంక్‌లోక ఒనసాగింది. రక్షిత కోనేరు హంపి 5.5 పాయింట్లతో వరుసగా 28వ 31వ ర్యాంకుల్లో ఉన్నారు. ఓపెన్ విభాగంలో 11 రౌండ్ల తర్వాత గ్రాండ్ మాస్టర్లు నిహాలత్ సరీన్, ఇరిగేశి అర్జున్ 8.5 పాయింట్లతోమరోఐదుగురితో కలిసి ఉమ్మడిగా అగ్రస్థానంలో ఉన్నారు. మిగిలిన పదిరౌండ్లు కూడా కొనసాగుతున్నాయి

## రూ.25 కోట్లు కట్టాల్సిందే అంటున్న విప్రో

**ముంబై, డిసెంబరు 30:** ఐటి కంపెనీల మధ్య పోటీ కారణంగా ఏర్పడుతున్న సమస్యలు ప్రస్తుతం తారా స్థాయికి చేరుకుంటున్నాయి. ఇందుకు కాగ్నిజెంట్ అసలు కారణంగా నిలుస్తోంది. వాస్తవానికి ఐటి దిగ్గజం విప్రో మాజీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జతిన్ దలాల్ కంపెనీని వీడి ప్రత్యర్థి కాగ్నిజెంట్‌లో చేరటంతో వివాదం మొదలైంది. విప్రో దీనిని చాలా సీరియస్‌గా తీసుకుని బెంగళూరు కోర్టులో వ్యాజ్యం దాఖలు చేసింది. జతిన్ కంపెనీలో ఉద్యోగం మానేసిన తర్వాత యేడాది గడవక ముందరే ప్రత్యర్థి సంస్థలో చేరడం నాన్-కాంపిటేట్ నిబంధనల ఉల్లంఘన అంటూ కోర్టుకు తెలిపింది. నిబంధనలు పాటించనందుకుగాను దలాల్ నుంచి నష్టపరిహారంగా రూ.25.15 కోట్లను విప్రో డిమాండ్ చేసింది. పైగా ఈ యేడాది కాలానికి 18శాతం వడ్డీని కూడా డిమాండ్ చేసింది. వాస్తవానికి సుదీర్ఘ కాలం కంపెనీలో పనిచేసిన దలాల్ విప్రోలో చివరిగా పనిచేసిన తేదీ నవంబరు 30, 2023. వాస్తవానికి కాగ్నిజెంట్‌లో తన కొత్త పాత్రలో 2024 ప్రారంభంలో పదవీ విరమణ చేయాలనుకుంటున్న జాన్ సీగ్మండ్ బాధ్యతలు స్వీకరించనున్నారు. సెప్టెంబరులో రాజీనామా చేస్తున్న





తరుణంలో దలాల్ తన ఇతర కెరీర్ అవకాశాలను కొనసాగించడానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో అప్పట్లో కంపెనీ ఆయన స్థానంలో అపర్ణ సి అయ్యర్‌ను సిఎఫ్‌ఓగా నియమించింది. కాగ్నిజెంట్‌లో తన కొత్త పాత్రలో దలాల్ ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక ప్రణాళిక అండ్ విశ్లేషణ, అకౌంటింగ్ అండ్ కంట్రోలర్‌షిప్, పన్ను, ట్రెజరీ, అంతర్గత ఆడిట్, కార్పొరేట్ అభివృద్ధి, పెట్టుబడిదారుల సంబంధాలు అండ్ ఎంటర్‌ప్రైజ్ రిస్క్ మేనేజ్‌మెంట్ వంటి వివిధ ఆర్థిక విధులను పర్యవేక్షిస్తారు. అయితే వరుస రాజీనామాలు కంపెనీని ఇటీవల ఆందోళనకు గురి చేస్తున్నాయి.

## వాణిజ్యం

## ఇన్నోవా క్యాప్టాబ్ బంఫర్ లిస్టింగ్..

**ముంబై, డిసెంబరు 30:** ఇంటిగ్రేటెడ్ ఫార్మాస్యూటికల్ కంపెనీ ఇన్నోవా క్యాప్టాబ్ షేర్లు స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ అయ్యాయి. ఈ స్టాక్ బిఎస్ఇలో రూ.456.10వద్ద లిస్ట్ కాగా ఎన్ఎస్ఇలో రూ.452 వద్ద లిస్టయింది. దీని ఇష్యూ ధర రూ.448తో పోలిస్తే ఇది 1.81శాతం ప్రీమియంలో లిస్ట్‌అయింది. ఇన్నోవా క్యాప్టాబ్ గ్రే మార్కెట్ ప్రీమియం ఎక్కువగా ఉన్నప్పటికీ స్టాక్ మార్కెట్‌లో తక్కువ ప్రీమియంలోనే లిస్ట్ అయింది. కానీ తర్వాత పెరిగింది. ఇన్నోవా క్యాప్టాబ్ ఐపిఓ కోసం డిసెంబరు 21 నుంచి డిసెంబరు 26 తెరచి ఉంది. ఈ ఐపిఓ ఎక్కువ సార్లు సబ్‌స్క్రైబ్ అయింది. 22 ప్రీమియంలో ట్రేడవుతున్నాయి. ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌లో రూ.320కోట్ల వరకువిలువైన తాజా ఈక్విటీ షేర్లు, 5,580,357 షేర్ల విక్రయానికి ఆఫర్ ఉన్నాయి. ఐపిఓ ధరలశ్రేణి ఒక్కో షేరుకు రూ.426-448గా ఉంది. ఇన్నోవా క్యాప్టాబ్ ఒక ఇంటిగ్రేటెడ్ మెడిసిన్ కంపెనీ.పరిశోధన, అభివృద్ధి, తయారీ, ఔషధపంపిణీ, ఎగుమతితో సహా ఔషధాల యొక్క వివిధ రంగాల లో ఇది ఉనికిని కలిగిఉంది. ఐపిఓ ప్రతి షేరు ముఖవిలువ రూ.10. ఇన్వెస్టర్లు కనిష్టంగా 33షేర్లను కొనుగోలుచేయాలని కంపెనీ షరతు విధించింది.




## పిఐడిఎఫ్ పథకం గడువు పొడిగించిన ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ, డిసెంబరు 30:** పేమెంట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (పిఐడిఎఫ్) పథకాన్ని రెండేళ్లపాటు ఆర్‌బిఐ పొడిగించింది. ఈ పథకం 31 డిసెంబరు 2025 వరకు అందుబాటులో ఉంటుంది. దాని లబ్ధిదారుల కవరేజీని పెంచడానికి సిఎం విశ్వకర్మ యోజన లబ్ధిదారులను పిఐడిఎఫ్ పథకం కింద వ్యాపారులుగా చేర్చారని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఒక ప్రకటనలో తెలిపింది. మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి (పిఐడిఎఫ్) పథకాన్ని రెండేళ్లపాటు డిసెంబరు 2025 వరకు పొడిగించింది. దీంతో పాటు 'సౌండ్ బాక్స్' పరికరాలు, 'ఆధార్'తో అనుసంధానించబడిన బయోమెట్రిక్ పరికరాలను చేర్చడం ద్వారా సబ్సిడీ ఇచ్చే పరిధిని విస్తరించింది. నవంబరు 30, 2023 నాటికి పిఐడిఎఫ్ కార్పస్ రూ.1,026.37 కోట్లుగా ఉంది. భారతీయ రిజర్వ్ బ్యాంకు పిఐడిఎఫ్ పథకాన్ని జనవరి 2021లో మూడేళ్లపాటు ప్రారంభించింది. టైర్-3 నగరాల నుంచి టైర్-6 నగరాలు, ఈశాన్య రాష్ట్రాలు, జమ్మూకశ్మీర్, లధఖ్‌లకు చెల్లింపుల మౌలిక సదుపాయాలను పెంచడం ఈ పథకం లక్ష్యం. పేమెంట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ పథకాన్ని రెండేళ్లపాటు ఆర్‌బిఐ పొడిగించింది. ఈ పథకం 31 డిసెంబరు 2025 వరకు అందుబాటులో ఉంటుంది. దాని లబ్ధిదారుల కవరేజీని పెంచడానికి పిఎం విశ్వకర్మ యోజన లబ్ధిదారులను పిఐడిఎఫ్ పథకం కింద వ్యాపారులుగా చేర్చారని ఆర్‌బిఐ ఒక ప్రకటనలో తెలిపింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా జనవరి 2021లో మూడేళ్ల కాలానికి పిఐడిఎఫ్‌ని ప్రారంభించింది. దిగువ శ్రేణి నగరాలు, పట్టణాలు, ఈశాన్య రాష్ట్రాలు, జమ్మూకశ్మీర్, లధఖ్ రాష్ట్రాల్లో పాయింట్ ఆఫ్ సేల్ టెర్మినల్, క్యూఆర్ కోడ్ మొదలైన చెల్లింపు అంగీకార సౌకర్యాలను స్వీకరించడాన్ని ప్రోత్సహించడం పిఐడిఎఫ్ పథకం లక్ష్యం. ఈ పథకంలో ప్రభుత్వం పెట్టుబడి పెట్టిన మొత్తం ప్రస్తుతం వెయ్యి కోట్ల రూపాయల కంటే ఎక్కువ.




## జనవరి నుంచి మారిపోతున్న రూల్స్..

**ముంబై, డిసెంబరు 30:** ప్రతి నెల ప్రారంభంలో కొత్త నిబంధన అమల్లోకి వస్తుంటాయి. అయితే ఇవి సాధారణ ప్రజలపై ఆర్థికంగా కూడా ప్రభావితం చేస్తుంటాయి. ముందుగా వీటి ప్రభావాన్ని మనం తెలుసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి 2024 కొత్త సంవత్సరంలో జనవరి 1 నుంచి అమలు చేయబోయే కొత్త నిబంధనలను పరిశీలిస్తే, సిమ్ కార్డుల విషయంలో కొత్త నిబంధనలు అమల్లోకి వస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న పేపర్ ఆధారిత కెవైసి రిజిస్ట్రేషన్ పద్ధతుల స్థానంలో పేపర్‌లెస్ కెవైసి సిస్టమ్ ప్రవేశపెట్టబడుతోంది. అయితే కొత్త మొబైల్ కనెక్షన్ల కొనుగోలు నిబంధనలలో ఎలాంటి మార్పులేదు. అలాగే బ్యాంకుల్లో కెవైసి సమర్పించేందుకు ఇకపై వాట్సాప్ లేదా ఇ-మెయిల్‌లో అవసరమైన వివరాలను పంపొచ్చు.ముఖ్యంగా యుపిఐ వినియోగదారులకు ముఖ్యమైన అప్‌డేట్ ఉంది. ఎన్‌పిసిఐ ఆదేశాల మేరకు పేమెంట్స్ సర్వీస్ ప్రొవైడర్లు యేడాది నుంచి వినియోగంలో లేని యుపిఐ ఐడిలను డీయాక్టివేట్ చేయనున్నాయి. అందువల్ల నిర్దేశించిన కాలంలో ఒక్క ట్రాన్సాక్షన్ కూడా చేయని యుపిఐ ఐడిలను డిజిటల్ చెల్లింపులకు కొత్తయేడాది నుంచి అందుబాటులో ఉండవని ఖాతాదారులు గుర్తించుకోవాలి. రాజస్థాన్ రాష్ట్రంలోప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద ప్రస్తుతం ఉన్న సిలిండర్ ధర రూ.500 నుంచి రూ.450కి ఇవ్వబడుతుంది. దీంతో వినియోగదారులకు ఒక్కో సిలిండర్‌కు రూ.50ని అదనంగా ఆదా చేసుకోనున్నారు. ఆదాయపు పన్ను విషయంలో అత్యంత ముఖ్యమైన అప్‌డేట్ ఉంది. ఆలస్యపు రిటర్న్ లేదా సవరించిన పన్ను రిటర్నులను దాఖలు చేయడానికి చివరి తేదీ డిసెంబరు 31గా ఉంది. సాధారణంగా ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయడానికి జులై 31 చివరి తేదీ అని గుర్తుంచుకోవాలి. అయితే గడువులోపు రిటర్న్ దాఖలులో విఫలమైతే రూ.5వేలు జరిమానా విధించబడుతుంది. కానీ సవరించిన రిటర్న్ ఫైలింగ్ ఉచితమే. సకాలంలో దాఖలు చేసిన పన్ను రిటర్న్‌లలో తప్పులు లేదా లోపాలు ఉన్నట్లయితే వాటిని సవరించేందుకు ఇది వెలుసుబాటు కల్పిస్తుంది. చివరిగా కొత్త యేడాదిలో బ్యాంకు లాకర్ల నిబంధనలు మారుతున్నాయి. దీని ప్రకారం బ్యాంకుల్లో లాకర్లను కలిగి ఉన్న కస్టమర్లు రివైజ్డ్ బ్యాంకు లాకర్ అగ్రిమెంట్‌పై సంతకం చేయాల్సి ఉంటుంది. అలా చేయడంలో విఫలమైతే మరుసటి రోజువారి లాకర్లు నిలిపివేయబడతాయి. డిసెంబరు 31లోగా ఈ ఒప్పందంపై సంతకం చేయాలని బ్యాంకులు ఖాతాదారులకు సూచించాయి.




## బంగారం పెట్టుబడిలో వెనకబడిన ఉత్తర భారతం..

**ముంబై, డిసెంబరు 30:** భారతీయ కుటుంబాలకు అత్యంత ఇష్టమైన లోహం బంగారం. అందంగా కనిపించడంతో పాటు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడానికి కూడా ఇది చాలా ఉపయోగపడుతుంది. భారతీయ కుటుంబాలు తమ పొదుపును బంగారంలో పెట్టుబడి పెడుతున్నా యి. గత యేడాది కాలంగా ఇదిబాగా పెరిగింది. 2022 లో 15శాతం కుటుంబాలు బంగారంలో పొదుపు చేయగా, 2023నాటికి ఈసంఖ్య 21 శాతానికి పెరిగిందని మనీ9 సర్వే వెల్లడించింది. బంగారంపై పొదుపు చేసేవారు పెరగడానికి ధరల పెరుగుదల ఒక కారణంగా గత యేడాది కాలంలో బంగారం అద్భుతమైన రాబడిని ఇచ్చింది. సావరిన్ గోల్డ్ బాండ్ వంటి ప్రయత్నాలు కూడా ప్రభుత్వం చేసింది. దీంతో బంగారం వైపు ఎక్కువ మంది మొగ్గుచూపారు. బంగారం కొనుగోళ్ల తీరు చూస్తుంటే, ఉత్తర, దక్షిణ భారతాల మధ్య తేడా స్పష్టంగా కనిపిస్తోంది. గత యేడాది ఇక్కడ వెస్ట్ ఇండియా ఆధిపత్యం కనిపించింది. 2022 సర్వేలో 51శాతం కుటుంబాలతో సూరత్ నంబర్‌వన్ నగరంగాఉంది. రెండవ, మూడవ నగరాలలో కృష్ణ, థానే పేర్లు ఉన్నాయి. అయితే ఈ యేడాది మూడు నగరాలు కొత్తవే. బెంగళూరు 2023లో 69శాతం కుటుంబాలతో ముందంజలో ఉంది. దీని తర్వాత తిరువనంతపురం వస్తుంది. ఇక్కడ 66శాతం కుటుంబాలు బంగారంలో పొదుపు చేస్తున్నాయి. ఈ సారి అత్యంతషాక్ ఇచ్చే పేరు ఒకటి బయటకు వచ్చింది. అదే డార్జిలింగ్. దీనిని బట్టి డార్జిలింగ్‌లో ప్రజల ఆదాయం ఎలా పెరిగిందో తెలుస్తోంది. బంగారంలో పెట్టుబడులు పెట్టే నగరాల గురించి చెప్పాలంటే, ఇక్కడ తూర్పు, దక్షిణ భారతదేశాల స్పష్టమైన ఆధి పత్యం కనిపిస్తుంది. 57శాతం కుటుంబాలు బంగారంపై పెట్టుబడి పెట్టడంతో జల్‌పైగురి నాలుగో నగరంగా అవతరించింది. దీని తర్వాత శివమొగ్గ, పశ్చిమ మేదినీపూర్ వస్తాయి. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో కూడా బంగారంలో పెట్టుబడులు పెట్టే టాప్ 10 నగరాల్లో చేరింది. రాజ్‌కోట్, కోయంబత్తూర్, ఫరీదాబాద్ వంటి ఇతర నగరాలు టాప్ 10 రాష్ట్రాల్లో ఉన్నాయి. ప్రఖ్యాత గ్లోబల్ ఏజెన్సీ ఆర్‌టిఐ ఇంటర్నేషనల్ ఈ సర్వే చేసింది.




## యేడాది చివరిలో బ్యాంకులకు గట్టి షాక్..

**న్యూఢిల్లీ, డిసెంబరు 30:** దేశీయ పన్నుల వసూళ్ల వేగం పుంజుకున్నాయి. ఆదాయపు పన్ను శాఖ ఏఐ వినియోగం కాసులు కురిపిస్తుండగా, అటు జిఎస్‌టి అధికారులు సైతం ఏమాత్రం వెనకకు తగ్గకుండా రావాల్సిన బకాయిలను ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. రెండు ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజాలకు జిఎస్‌టి విభాగం గట్టి షాక్ ఇచ్చింది. భారీ మొత్తంలో ట్యాక్స్ చెల్లించాలంటూ నోటీసులు పంపించింది. ఐసిఐసిఐ బ్యాంకును 26.8 కోట్లు, కోటాక్ మహీంద్రా బ్యాంకును 62.3 లక్షలు కట్టాలని ఆదేశించింది. ఈ మేరకు ఇరువురు రుణదాతలూ డిమాండ్ నోటీసులు అందుకున్నారు. 24.37 కోట్ల పన్నులనుగానూ 2.43 కోట్ల జరిమానా కలిపి మొత్తం 26.8 కోట్లు పే చేయాలని తమిళనాడు జిఎస్‌టి డిపార్ట్‌మెంట్ నోటీసులు అందించినట్లు ఐసిఐసిఐ బ్యాంకు తన స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో పేర్కొంది. ఇక ఒడిశాకు చెందిన జిఎస్‌టి మరియు ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ నుంచి తమకు షోకాజ్ కమ్ డిమాండ్ ఆర్డర్స్ వచ్చినట్లు కోటక్ మహీంద్రా బ్యాంకు స్పష్టం చేసింది. 5.1 లక్షల జరిమానాతో పాటు 57.20 లక్షల టాక్స్ చెల్లించాలని అందులో పేర్కొన్నట్లు వెల్లడించింది. కాగా ఇరు బ్యాంకులూ ఈ వ్యవహారంపై అప్పీల్ దాఖలు చేయనున్నట్లు ప్రకటించాయి. తమ వాదనలకు మద్దతుగా తగిన ఆధారాలు ఉన్నట్లు తెలిపాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.